
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
16
కడప
మంగళవారం 22 ఆగస్టు 2017

మట్టి గణపతి.. మన గణపతి

మట్టి గణపయ్యా..
కాలుష్యాన్ని కడతేర్చవయ్యా...
ప్లాస్టర్ ఆఫ్ పారీస్ విగ్రహాలతో పర్యావరణ హాని
చవితి సంబరాలకు మట్టి ప్రతిమలు సిద్ధం



మట్టి గణపయ్య బొమ్మల తయారీలో కళాకారుడు

వివరాలు మధ్య పేజీలలో

చాయ్‌వాలా.. అయ్యాడిలా!

- వందల కోట్లకు పడగ
- సకల సౌకర్యాల భవంతులు
- కడప పోలీసుల బిగ్ ఆపరేషన్‌లో దొరికిపోయిన చెన్నై స్మగ్లర్



ఈయనో చాయ్‌వాలా... చెన్నై స్వస్థలం.. టీ అంగడిలో పనిచేస్తూ యజమాని సూచనల మేరకు అందరికీ టీ అందజేసే ఈ వ్యక్తి ఇప్పుడో కోటీశ్వరుడు.. ఎర్రడాన్‌గా ఎదిగి కోట్లకు పడగలెత్తాడు. ఇప్పుడు ఈ వ్యక్తికి వంద ఎకరాల విస్తీర్ణంలో అయిదంతస్థుల భవనం ఉంది. ఈ భవనంలోని ఓ ఫ్లోర్‌లో హెలిప్యాడ్ కూడా ఉంది. మరో అంతస్థులో స్విమ్మింగ్ పూల్ ఉంది. ఎర్రచందనం స్మగ్లింగ్ వృత్తిగా మలుచుకుని ఇలా... అక్రమ వ్యాపారంతో వందల కోట్లకు అధిపతి అయ్యాడు. ఓ ట్రాన్స్‌పోర్టు కంపెనీ సొంతంగా నిర్వహిస్తూ, ఎర్రచందనం దుంగలను దేశంలోని వివిధ ప్రాంతాలకు, విదేశాలకు ఎగుమతి చేస్తూ కోట్లు కూడబెట్టుకున్నారు. ఎర్రచందనం స్మగ్లర్లు ఇతణ్ని ముద్దుగా ఏటీఎం అని పిలుచుకుంటారు. జిల్లా ఎస్పీ బాబూజీ అట్టాడ ఆదేశాల మేరకు పోలీసు వర్గాలు చెన్నైలో ఇతణ్ని అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. ఈ ఎర్రడాన్‌కు జిల్లాకు చెందిన ఎందరో ప్రముఖ ఎర్ర స్మగ్లర్లతో బంధం ఉందని తెలుస్తోంది.

కడప నుంచి ఆంధ్రజ్యోతి ప్రతినిధి కథనం 6లో

‘చీట’ర్ల మాయాజాలం

వివరాలు 6లో

- జిల్లాలో జోరుగా చిట్‌ల కొనసాగింపు
- అనుమతులు లేకుండా నిర్వహణ
- ప్రతినెలా కోట్లాది రూపాయల వ్యాపారం
- కష్టమర్లకు కుచ్చుటోపీ
- చోద్యం చూస్తున్న అధికారులు

జిల్లాలో చీటీల మాయాజాలం జోరుగా సాగుతోంది. అబ్రకదబ్ర అంటూ ప్రజలను మభ్యపెడుతూ లక్షలాది రూపాయల చీటీల వ్యాపార దందాను సాగిస్తున్నారు. ఈ దందా చాపకింద నీరులా సాగుతూ పల్లెనుంచి నగరం వరకూ హద్దులు లేకుండా మూడు పువ్వులు ఆరుకాయలుగా విరాజిల్లుతోంది. పైసా... పెట్టుబడి లేని వ్యాపారం కావడం, పైగా లక్షలాది రూపాయలు టర్నోవర్ అవుతుండడంతో ఈ చీటీల వ్యాపార నిర్వాహకుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతూ ప్రైవేట్ చిట్‌లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. మంత్లీ, వీక్లీ చీటీల పేరుతో కోట్లరూపాయల వ్యాపార లావాదేవీలను గుట్టుచప్పుడు కాకుండా సాగిస్తున్నారు. చీటీదారుల వద్ద నుంచి ప్రతి నెల నిర్ణీత మొత్తాన్ని రాబడుతూ ఈ సొమ్ముతో ఇతరత్రా వ్యాపకాలను సాగిస్తున్నారు. ఇలా పెద్దమొత్తంలో (లక్షల్లో) డబ్బులు జమకాగానే టక్కుటమారం విద్యలను ప్రదర్శించి, పెట్టే బేడా రాత్రికి రాత్రే సర్దుకుంటూ జెండా ఎత్తేస్తున్నారు. జిల్లాలో ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడంతో వీటి నిర్వహణ అడ్డూ అదుపు లేకుండా సాగుతోంది.



కడప రూరల్

అందని యూనిఫాం

6లో

- కుంటుపడుతున్న ప్రభుత్వ లక్ష్యం
- సాధారణ దుస్తుల్లో పాఠశాలలకు విద్యార్థులు
- కొని తెచ్చుకోవాలంటున్న ఉపాధ్యాయులు
- అసంతృప్తి వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు

ఈ ఏడాదికి యూనిఫాం ఇప్పటి వరకు అందనే లేదు... పాఠశాలలు తెరచి రెండు నెలలుదాటిపోతున్నా నేటికి యూనిఫాం సరఫరా చేయలేదు. గతంలో అందజేసిన యూనిఫాం కన్నా భిన్నంగా నాణ్యమైన దుస్తులు పంపిణీ చేస్తామని ప్రకటించినా ఆవైపుగా చర్యలు తీసుకోవడంలో తీవ్రజాప్యం జరుగుతోంది.



చిన్నమండెం ఉర్దూ ఉన్నత పాఠశాలలో సాధారణ దుస్తులతో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినులు

వంక ఆక్రమణలను తొలగించండి

● ఎందుకు జాప్యం చేస్తున్నారంటూ నిలదీత : కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డితో స్థానికులు

కడప, కోటిరెడ్డిసర్కిల్: కడప నగరం చిన్నచౌకు రెవెన్యూ సర్వే నెంబర్ 151లోని వంక కాలువను ఆక్రమించి బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నారని దీనివల్ల సమస్యలు ఎదురవుతున్నాయని కె.సుబ్బరాయుడు నేతృత్వంలో 6వ డివిజన్ కార్పొరేటర్ ఆదినారాయణ, వైసీపీ నాయకుడు యల్లారెడ్డితో పాటు పలువురు మహిళలతో పాటు స్థానికులు అధిక సంఖ్యలో సోమవారం కమిషనర్ చంద్రమౌళీశ్వరరెడ్డికి ఫిర్యాదు చేశారు. కొండాయపల్లె బాలసదనం నుంచి మాచుపల్లె రోడ్డు వరకు ఉన్న వంక కాలువను కొందరు ఆక్రమించి బహుళ అంతస్తుల నిర్మాణాలు సాగిస్తున్నారనే అంశంపై 'వంకను కప్పేశారు'... అనే శీర్షికన గత ఏడాది డిసెంబరు 11వ తేదీ 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమైంది. వంక ఆక్రమణల కారణంగా ఎదురయ్యే ఇబ్బందులను కథనం ద్వారా తెలియజేసినా సంబంధింత అధికారులు ఏమాత్రం పట్టించుకోలేదు. పత్రికలో వచ్చిన కథనంపై అధికారుల్లో ఎటువంటి చలనం లేదు. దీంతో చేసేది లేక మరోసారి కార్పొరేషన్ కార్యాలయానికి చేరుకుని సమస్యను కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. వర్షాకాలంలో నీరు కాలువలోకి వెళ్లేందుకు ఎలాంటి మార్గం లేదని ఫలితంగా నెహ్రూనగర్, ఎన్జీవో కాలనీకి వరద ముప్పు ఉందంటూ వాపోయారు. ఇప్పటికే పలుమార్లు ఈ విషయమై మున్సిపల్ అధికారులకు, పురసేవకు, కలెక్టర్‌కు విన్నివించినా ఎలాంటి స్పందన లేదన్నారు. ప్రధానంగా కాలువపై నాలుగు అడుగుల ఎత్తు పెంచి రోడ్డుపైకి మట్టితో లెవల్ చేశారన్నారు. వర్షపు నీరు వంకలోకి వెళ్లేందుకు వీలు లేకుండా ఎదురుగా ఉన్న నివాస గృహాల్లోకి వెళ్లేవిధంగా భవనాలు కట్టేశారన్నారు. దీంతో చిన్నపాటి వర్షానికే వర్షపు నీరు గృహాల్లోకి చేరుతోందని వాపోయారు. ఇదేమని ప్రశ్నించిన తమపై ఆక్రమణదారుడు దౌర్జన్యం చేస్తున్నాడని, తనకు పైస్థాయిలో అండదండలు ఉన్నాయంటూ బెదిరిస్తున్నాడని తెలిపారు. వెంటనే విచారణ చేపట్టి ఆక్రమిత కట్టడాలు, భవనాలను తొలగించాలని కోరారు. అదేవిధంగా అడ్డుగోడల్లా ఉన్న విద్యుత్ స్థంబాలు, ట్రాన్స్‌ఫారాలు కూడా ఆక్రమణదారులకు కలిసి వచ్చే విధంగా ఉన్నాయన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికార యంత్రాంగం దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన కమిషనర్ వెంటనే ఆక్రమణలను తొలగించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వినతిపత్రం సమర్పించిన వారిలో దస్తగిరి, రఘురామయ్య, వెంకటసుబ్బయ్య, హుస్సేనయ్య, ఆదెమ్మ, సుగుణ, క్రిష్టయ్యనాయుడు, బాలిరెడ్డి, ఎం.వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, లక్ష్మయ్య ఉన్నారు.



ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనాన్ని కమిషనర్‌కు చూపుతున్న స్థానికులు

అంతర్జాతీయ సదస్సుకు లక్ష్మీరెడ్డికి ఆహ్వానం



కడప, అర్బన్ : స్థానిక శ్రీవేంకటేశ్వర డిగ్రీ కళాశాలలో భౌతికశాస్త్రం విభాగాధిపతిగా పని చేస్తున్న ప్రొఫెసర్ లక్ష్మీరెడ్డిని జపాన్ దేశానికి చెందిన పరిశోధన సంస్థలు విడివిడిగా నిర్వహిస్తున్న 2017 అంతర్జాతీయ సదస్సులలో పాల్గొనేందుకు ఆహ్వానించాయి. సదస్సులలో ఆయన కీలకోపన్యాసం చేయనున్నారు. కార్యక్రమంలో జపాన్ దేశానికి చెందిన నోబెల్ బహుమతి గ్రహీతలు హాజరు కానుండడం విశేషం. ఈనెల 27వ తేదీ నుంచి సెప్టెంబరు 8వ తేదీ వరకు జపాన్‌లోని క్యూటో, పుకోక విశ్వవిద్యాలయంలో జరగనున్న సదస్సులలో లక్ష్మీరెడ్డి ప్రసంగించనున్నారు.

తాగునీటి సమస్యపై కొవ్వూరు దీక్ష

ప్రొద్దుటూరు అర్బన్: ప్రొద్దుటూరు ప్రజల తాగునీటి సమస్యను తీర్చాలని బీజేపీ సీనియర్ నేత కొవ్వూరు బాలచంద్రారెడ్డి దీక్ష చేపట్టారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట 'ప్రొద్దుటూరు ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటికి మోక్షమెప్పుడని' నిరవదిక దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బాలచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు తాగునీటికి శాశ్వత పరిష్కారంగా చెన్నమరాజుపల్లె వద్ద నుంచి పైపులైను ద్వారా రామేశ్వరం పెన్నానది వరకు నీళ్లు తీసుకొచ్చేందుకు రూ.99.5 కోట్లతో అమృత్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. ఇందులోనే సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మాణం కూడా ఉందన్నారు. ఎస్ఎస్ ట్యాంకు మినహాయించి పైపులైను ద్వారా పంపింగ్‌తో నీళ్లు తెస్తే కేవలం రూ.52 కోట్లతో పూర్తవుతుందన్నారు. కానీ ఈ పథకాన్ని ఇక్కడి టీడీపీ నేతల ఒత్తిళ్లకు తలొగ్గి చీఫ్ ఇంజినీరింగ్ పబ్లిక్ హెల్త్ పాండురంగారావు ఆ పథకాన్ని మైలవరం నుంచి పైపులైను తీసుకొచ్చే విధంగా మార్చారన్నారు. కేవలం 10.7 కి.మీ. నుంచి 31 కి.మీ. పెంచి రూ.155 కోట్లకు పథకాన్ని పెంచారన్నారు. ఈ పథకానికి టెండర్లు పిలిచినా మైలవరం నుంచి రెండు టీఎంసీలు ప్రొద్దుటూరుకు నీళ్ల కేటాయింపులు లేనందున టెండర్లు బుట్టదాఖలయ్యాయన్నారు. ప్రభుత్వం ప్రజల తాగునీటి సమస్యను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వ నిధులతో అమృత్‌కింద చేపట్టే పథకం దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దీక్షలకు ప్రజాచైతన్య సమాఖ్య నేతలు బొర్రా రామాంజనేయులు, సందు శివనారాయణ, ఉట్టి వీరయ్య, మేకల సుబ్బరామయ్య, వి.వి.కృష్ణయ్య యాదవ్ మద్దతు తెలిపారు. వీరితో పాటు పగిడాల దస్తగిరి, మాలమహానాడు నేత ప్రసాద్‌బాబు పాల్గొన్నారు.



నిరవదిక దీక్ష చేస్తున్న కొవ్వూరు బాలచంద్రారెడ్డి

ఆడపిల్లను రక్షించండి..

వారిని చదివించండి

బి.శివప్రసాదరెడ్డి, జిల్లా సమగ్ర బాలల పరిరక్షణాధికారి



Interview ఇంటర్వ్యూ

కడప, కోటిరెడ్డిసర్కిల్

ఆడపిల్లను రక్షించండి.. ఆడపిల్లను చదివించండి (బేటీ బచావో బేటీ పడావో) అనే నినాదాన్ని అందరూ పాటించడంతో పాటు వారిని చదివించాలని జిల్లా సమగ్ర బాలల పరిరక్షణ పథకం అధికారి బి.శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. మహిళా శిశు అభివృద్ధి శాఖ భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథక ఉద్దేశ్యం, కార్యక్రమాల అమలు వంటి పలు అంశాలపై ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో ఆయన తెలిపారు.

ప్రశ్న: బేటీ బచావో బేటీ పఢావో లక్ష్యం ఏమిటి..?

జవాబు: ప్రస్తుతం తగ్గిపోతున్న బాలల లింగ నిష్పత్తిని పెంచి ఆడ శిశువుల జననాల సంఖ్యను పెంచడమే బేటీ బచావో బేటీ పఢావో కార్యక్రమ లక్ష్యం.

ప్రశ్న: ఈ కార్యక్రమంలో మహిళల పాత్ర ఏ మేరకు?

జవాబు: మహిళలకు సాధికారత కల్పించి, వారికి గౌరవాన్ని ఇచ్చి అవకాశాలను పెంచడం కూడా ఈ కార్యక్రమంలో భాగమే.

ప్రశ్న: ఎక్కడెక్కడ కార్యక్రమాలు చేపడతారు..?

జవాబు: జాతీయ స్థాయిలో అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో, ఎంపిక చేసిన 100 జిల్లాల్లో మహిళ శిశు అభివృద్ధి సంక్షేమ శాఖ, మానవ వనరుల, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖలు సంయుక్తంగా కార్యక్రమాన్ని అమలు చేస్తాయి.

ప్రశ్న: ప్రజలకు అవగాహన ఎలా చేస్తారు..?

జవాబు: బహిరంగ ప్రదేశాల్లో బోర్డులు ఏర్పాటు చేసి వాటిపై జనన సమయంలో బాలురు, బాలికల సంఖ్యల నిష్పత్తిని చూపుతారు.

ప్రశ్న: ఆడ, మగ పిల్ల మధ్య వ్యత్యాసానికి కారణం..?

జవాబు: కొడుకులతో వంశాభివృద్ధి జరుగుతుందనే నమ్మకం, కర్మకాండలు, వారసత్వపు హక్కు కొడుకులకు ఉండటంతో ఆడపిల్లలు వివక్షకు గురవుతున్నారు. లింగ నిర్ధారణ వైద్య పరీక్షల అందుబాటులోకి రావడంతో ఆడ, మగ పిల్లల సంఖ్య మధ్యనున్న వ్యత్యాసం మరింత పెరిగింది.



ప్రజా సమస్యలు పరిష్కరించాలి

గ్రీవెన్‌సెల్‌లో కలెక్టర్ బాబూరావునాయుడు

కడప, కోటిరెడ్డిసర్కిల్ : ఎన్నో వ్యయ ప్రాయాసలకోర్చి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజా సమస్యలను వెంటనే అధికారులు పరిష్కరించాలని కలెక్టర్ బాబూరావునాయుడు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో మీకోసం హాలులో కలెక్టర్ ప్రజా వినతులను స్వీకరించారు. వినతుల్లో కొన్ని ఇలా... తనపై వేధింపులకు పాల్పడుతున్న భరత్‌పై కేసు నమోదుకు ఎస్పీని కలవాలనే నాకు అడ్డుపడుతున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలని సీకే దిన్నె మండలం మూలవంకకు చెందిన నసీబ్ అనే మహిళా కలెక్టర్‌ను వేడుకుంది. జిల్లా గ్రంథాలయంలో ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీలో జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని అనిమెల గ్రామానికి చెందిన వెంకటసుబ్బయ్య కోరారు. ఎన్ఎఫ్‌బీఎస్ కింద తనకు ఆర్థికసాయం మంజూ రు చేయించాలని ఎర్రగుంట్లకు చెందిన చందు వినతిపత్రం సమర్పించారు. వేంపల్లి మండలం పియాతోటకు చెందిన పార్వతి తనకు అంత్యోదయ కార్డు మంజూరు చేయాలని కోరారు. తనకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయించాలని కోరుతూ లక్కిరెడ్డిపల్లె కొత్తకొట్టాలకు చెందిన వెంకటేష్ కోరారు. డీఆర్‌డీఏ హెచ్‌పీ కార్యక్రమం ద్వారా పాడి పశువులను మంజూరు చేయాలని చెన్నూరు మండలం గుర్రంపాడుకు చెందిన జాదీయా కోరారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్వేతతెవతియా స్పెషల్ కలెక్టర్ నాగేశ్వరరావు, జిల్లా రెవెన్యూ అధికారి నరసింహారావు, డీఆర్‌డీఏ పీడీ రామచంద్రారెడ్డితో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ప్రజల నుంచి ఫిర్యాదులు తీసుకుంటున్న కలెక్టర్, జేసీ

జనపదం... జానపదం

జానపదానికి ప్రాణం ఆరవేటి, మునెయ్యలు ● నేడు ప్రపంచ జానపద కళల దినోత్సవం

ఈ పాటల్లో చెవులు చిల్లులు పడే వాయిద్యాలు వుండవు.. జనంవాడే పదాల అల్లికలు వుంటాయి. పల్లె గొంతు ఆవేదన, ఆనందం కలబోసిన గళం. అదే జానపదం. ఎవరో రాస్తే, ఎవరో ఆలపిస్తే వినిపించే పాట కాదు జానపదం. గ్రామీణ జన హృదయ స్పందనే జానపదగీతం. జనరంజకమై..వీనులవిందుగా సాగే జానపద పాట ఇప్పటికీ, ఎప్పటికీ సజీవం.



కడప, సెవెన్‌రోడ్స్: జానపదానికి గ్రామీణ సమాజంలో ఎంతో ఆదరణ వుంది. తరతరాల సంప్రదాయం, ఆచారాలను వివరించడం జానపదగేయం గొప్పదనం. సంప్రదాయాలు, నమ్మకాలు, ఆచారాల నుంచి వివిధ కళల రూపంలో వ్యక్తీకరిస్తూ సమాజానికి ఇప్పటికీ నిర్దేశం చేయగల శక్తి జానపద గేయానికి వుంది. బుర్రకథ, తోలుబొమ్మలాటలు, చెక్కభజనలు, వీధినాట్యం, బోనాలు తదితర రూపాలలో జానపద గేయాలు మార్మోగుతుంటాయి. కష్టమొచ్చినా.. ఆనందమొచ్చినా గ్రామీణ ప్రజలు జానపద గేయ రూపంలో తమ భావాలను వ్యక్తపరుస్తారు. ఇలాంటి జానపద గేయాలకు కడప జిల్లా పెట్టింది పేరు. చక్రాయపేట మండలంలోని సురభి వాసులు చేసే తోలుబొమ్మలాటకు ఎంతటి ప్రాధాన్యత వుందో అందరికీ తెలిసిందే. బుర్రకథ వినిపించడంలో ప్రొద్దుటూరు, బి.కోడూరుకు చెందిన పలువురు ప్రముఖుల నుంచి ప్రశంసలు అందుకున్నారు. ఓ ఆరవేటి శ్రీనివాసులైనా.. కె.మునెయ్య అయినా.. కొండపల్లి వీరభద్రయ్య అయినా జానపద గేయాల ద్వారా గ్రామీణ ప్రాంతాలలో సమాజ విలువలను జాగృతం చేయగలిగారు.

కోడిపాయే లచ్చమ్మదీ.. సజీవం

ఆకాశవాణి కడప స్టేషన్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ జానపద గేయాలపై మక్కువతో ఎన్నో పాటలు ఆకాశవాణి ద్వారా పాడి గ్రామీణ శ్రోతలను ఉర్రూతలూగించిన దిట్ట ఆరవేటి శ్రీనివాసులు. భౌతికంగా ఆయన లేకపోయినా ఆయన పాడిన 'కోడిపాయె లచ్చమ్మదీ'..'పొద్దున్నే లేచినాడు ఖాదరయ్యా' అనే పాటలు ఇప్పటికీ వినిపిస్తూనే వుంటాయి. ఆయన లేకున్నా ఆయన పాట మాత్రం సజీవం. జానపదాలతో జానపద నాటికలు ప్రసారం చేసి అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు, అప్పటి ఇప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా అవార్డులు అందుకున్న దిట్ట.

గ్రామీణ జనపదం 'మునెయ్య' జానపదం

ప్రొద్దుటూరుకు చెందిన కె.మునెయ్య వృత్తి రీత్యా ఉపాధ్యాయుడైనా దాదాపు 3వేల జానపద గేయాలు సేకరించి వీనులవిందుగా ఆలపించారు. 'నాకు జర్రమొచ్చింది' అనే జానపద గేయం గ్రామీణ ప్రాంతాలలోని వైద్యాన్ని తేటతెల్లం చేస్తుంది. 'కోలో కోలోయన్న కోలో' అనే జానపద గేయం



ఆరవేటి శ్రీనివాసులు

ఇప్పటికీ పెళ్లిళ్లు, ఇతర సంబరాలు సమయాల్లో యువతను ఉత్తేజ పరచేలా వుంటుంది. ఆయనకు జానపద బ్రహ్మ అని బిరుదుతో కొన్ని సంఘాలు సత్కరించి సన్మానించాయి. ఆయన రోడ్డు ప్రమాదంలో అకాల మృతి చెందినా ఆయన పాటలు మాత్రం గ్రామీణ గుండెల్లో కొలువై వుంటూనే వుంది.

ఎందరో జానపద బ్రహ్మలు

ఆరవేటి, మునెయ్యలు సహా హనుమంతు, ఏసన్న, గురవయ్య, సుబ్బమ్మ, పుల్లయ్య లాంటి జానపద గేయ బ్రహ్మలు కడప జిల్లా వాసులని చెప్పుకోవడం గర్వపడాల్సిన విషయం.

రోడ్డు ప్రమాదంలో ఉపాధి కూలీ మృతి

సిద్దవటం: మండల పరిధిలోని భాకరాపేట సమీపాన సోమవారం ఉదయం లారీ ఢీకొని ఉపాధి కూలీ చిట్టిబోయిన సుబ్బరాయుడు (37) అక్కడికక్కడే మృతి చెందాడు. మండలంలో శివునిపల్లె నివాసి అయిన ఇతను గత కొద్ది రోజులుగా ఉపాధి పనులకు వెళుతున్నాడు. సోమవారం కూడా భాకరాపేటలోని పాఠశాల ఆటస్థలంలో ఉపాధి పనికి ఇంటి నుంచి బయలుదేరి వెళ్లాడు. మార్గమధ్యంలోనే కడప-చెన్నై జాతీయ రహదారిపై వడ్ల మిషన్ సమీపంలో లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. ఏఎస్ఐ జయరాం సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. పంచనామా కోసం కడప రిమ్స్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సుబ్బరాయుడు

627.82 ఎకరాల

వైవీయూ భూముల సర్వే పూర్తి



వైవీయూ పరిధిలోని భూములు పరిశీలిస్తున్న రిజిస్ట్రార్, సర్వేయర్ తదితరులు

కడప, వైవీయూ: యోగివేమన విశ్వవిద్యాలయం పరిధిలోని భూములు 627.82 ఎకరాలు వరకు సర్వే పూర్తయ్యాయి. సర్వే నెంబర్ 393, 995 పరిధిలో 47.82 ఎకరాలు వరకు తిప్పిరెడ్డిపల్లె గ్రామ పంచాయతీ పరిధిలో వున్నాయి. వీటిని కూడా వీఆర్వో శివ, సర్వేయర్ చంద్రశేఖర్, వర్శిటీ ఇంజనీరింగ్ అధికారులు రామచంద్రారెడ్డి, శ్రీనివాసాచారి, రామిరెడ్డి, నవజ్ తదితరులతో కలిసి సర్వే సోమవారం చేశారు. మంగళవారం మరో 27 ఎకరాల భూమిని సర్వే చేయాల్సి వుంది. ఈ సర్వే పూర్తయితే వైవీయూ పరిధిలోని అధికారికంగా వున్న భూములకు సర్వే పూర్తవుతుంది. పెండ్లిమర్రి రెవెన్యూ అధికారులు వర్శిటీ భూములు 653.94 ఎకరాలకు సంబంధించి ఎలక్ట్రానిక్స్ టోటల్ స్టేషన్ మిషన్ ద్వారా భూములను సర్వే చేసి కంచె వేసుకునేందుకు గుర్తులు వేయించి వర్శిటీ అధికారులకు త్వరగా కంచెను వేసుకోవాలని కోరారు. మరో 385.93 ఎకరాలు భూమికి సంబంధించి వర్శిటీ అధికారులు రెవెన్యూ అధికారులకు లేఖ రాయనున్నారు. ఈ భూములు వైవీయూకు అధికారికంగా ఇంకా అందజేయలేదు. ఈ భూములపై త్వరగా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుకుంటున్నారు. ఇప్పటికే భూముల సర్వేపై ఆలస్యం చేశారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మంగళవారం వైవీయూ వీసీ ప్రొఫెసర్ రామచంద్రారెడ్డి వర్శిటీ ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది మాట్లాడి రెవెన్యూ అధికారులకు 385.93 ఎకరాలకు సంబంధించిన భూములపై లేఖ రాయనున్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ చంద్రయ్య, సెక్యూరిటీ అధికారి క్రిష్ణకుమార్‌లు పరిశీలించారు.

రైతులకు పరిహారం వెంటనే చెల్లించాలి

● మానవ హక్కుల వేదిక కన్వీనర్ జయశ్రీ



ద్వారకనాథరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న జయశ్రీ

లింగాల: జిల్లాలో పంటల సాగుకోసం అప్పులు చేసి, ఆ అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకున్న రైతులకు ప్రభుత్వం వెంటనే పరిహారం చెల్లించాలని మానవ హక్కుల వేదిక కన్వీనర్ జయశ్రీ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని అంబకపల్లె గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న రైతు ద్వారకనాథరెడ్డి కుటుంబీలను ఆమె పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో మొత్తం ఈ ఏడాది 39 మంది రైతులు అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్నారు. ప్రభుత్వం వీరికి పరిహారం చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. తమ పొలంలో బోర్లు వేసి నీరు పడక సర్వం కోల్పోయిన రైతులకు సకాలంలో పరిహారం పంపిణీ చేస్తే వారి కుటుంబాలన్నా బాగుపడుతాయన్నారు. 39 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటే ఇప్పటి వరకు కేవలం ఐదు మందికి మాత్రమే పరిహారం చెల్లించారన్నారు. మిగతా రైతుల కుటుంబాలకు ఎప్పుడు పంపిణీ చేస్తారో కూడా తెలియడం లేదన్నారు. అనంతరం పులివెందుల పరిధిలోని వెంకటాపురంలో ఆత్మహత్య చేసుకున్న రైతు శ్రీనివాసనాయుడు కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.

జింక పిల్ల పోలీసులకు అప్పగింత

పులివెందుల టౌన్: పట్టణంలోని జేఎన్టీయూ కళాశాల సిబ్బంది శ్రీనివాసరెడ్డి ఓ జింకపిల్లను పోలీసులకు అప్పగించారు. సోమవారం కళాశాల ప్రాంగణంలో జింక పిల్లను కుక్కలు వెంబడించి తీవ్రంగా గాయపరిచాయి. దీన్ని గమనించిన శ్రీనివాసరెడ్డి జింక పిల్లను రక్షించి దానికి పశువుల ఆసుపత్రిలో చికిత్స చేయించారు. అనంతరం పోలీసులకు అప్పగించారు.

ఈ జింక పిల్లను ఎస్ఐ రవికి అప్పగించగా ఆయన ఫారెస్ట్ ఆఫీసర్ నరసింహులుకు అప్పగించి జ్యూలో వదలాలని ఆదేశించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డిని ఎస్ఐ రవి అభినందించారు.

జిల్లా సరిహద్దుల్లో తల్లీకూతురు

అనుమానాస్పద మృతి



మహిళ, బాలిక మృతదేహాలు

కొండాపురం: మండలంలోని జిల్లా సరిహద్దులోని దొబ్బుడుపల్లె, అనంతపురం జిల్లా తలారిచెరువుకు మధ్యలో అనుమానాస్పద స్థితిలో రెండు మృతదేహాలు లభ్యమైనట్లు తాడిపత్రి పోలీసులు తాళ్లప్రొద్దుటూరు పోలీసులకు సమాచారం అందించారు. సుమారు 34 సంవత్సరాలున్న మహిళ మృతదేహం కొండలో రాళ్లపై పడి ఉండడాన్ని గమనించి వీఆర్వో ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కాగా అదే ప్రాంతంలో వెతుకుతుండగా సుమారు 5 సంవత్సరాల ఓ పాప మృతదేహాన్ని కూడా సోమవారం పోలీసులు కొనుగొన్నారు. వీరిద్దరు తల్లీకూతుళ్లుగా పోలీసులు భావిస్తున్నారు. మహిళ పింక్ కలర్ చీర, నల్లని జాకెట్ ధరించి ఉంది. పాప తెల్లని డ్రస్సులో ఉంది. ఎవరైనా ఆచూకీ తెలిస్తే తమకు ఫిర్యాదు చేయాలని తాళ్లప్రొద్దుటూరు ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు. లేదా తాడిపత్రి తాలూకా పోలీస్‌స్టేషన్‌లోనైనా సమాచారం ఇవ్వవచ్చని ఆయన తెలిపారు.

బినామీ పట్టాలు రద్దు చేయాల్సిందే

కాశినాయన : మండలంలోని అక్కెంగుండ్ల భూముల్లో బినామీ పేర్లతో కబ్జాదారుల చేతుల్లో ఉన్న భూమి పట్టాలన్నింటినీ రద్దు చేయాల్సిందేనని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు పేర్కొన్నారు. సోమవారం కాశినాయన మండలంలోని వివాదాస్పద అక్కెంగుండ్ల భూములను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో స్థానికులైన దళితులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు మొక్కుబడిగా విచారణచేసి చేతులు దులుపుకుంటే సహించేది లేదన్నారు. కబ్జాదారుల చేతుల్లో ఉన్న భూములను రద్దు చేసేంత వరకు సీపీఎం పోరాటం కొనసాగిస్తుందని, ఈ విషయంపై త్వరలో కలెక్టర్‌ను కలుస్తామన్నారు. కబ్జాదారుల భూములను పేదలకు పంచకపోతే రాష్ట్ర వ్యాప్త ఆందోళనలకు వెనుకాడేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారాయణ, సీపీఎం జిల్లా కార్యదర్శి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



స్థానికులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న నాయకులు

ఉత్తీర్ణత శాతం పెంపొందించాలి

సిద్దవటం : 10వ తరగతిలో ఉత్తీర్ణత శాతం పెంపొందించేందుకు ఉపాధ్యాయులు తగిన రేటులో బోదించాలని డిప్యూటీ డీఈవో జిలాన్‌బాషా తెలిపారు. మండల పరిధిలోని మాధవరం-1 చైతన్య హ్యాపీకిడ్స్ పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ సీసీఈ మోడల్ విధానంలో పరీక్షలు రాసి ఉత్తీర్ణత చెందాలన్నారు. పరీక్షల కోసం కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. ప్రతి ప్రశ్నకు సమాధానాలు ఒకే రీతిలో కాకుండా వేరువేరుగా సామాధానాలు రాయాలన్నారు. అందుకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంటు అనిల్‌కుమార్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కోరారు.

క్షణికావేశంతో జీవితాలు నాశనం

● రాజంపేట ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు





న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న జడ్జి శ్రీనివాసరావు, జడ్జికి సమస్యలు తెలుపుకుంటున్న ఖైదీలు

రాజంపేట టౌన్ : నైతిక విలువలను పెంపొందించుకోవాలని, క్షణికావేశానికి లోనై నేరకాలకు పాల్పడి జీవితాన్ని నాశనం చేసుకోకూడదని, రాజంపేట ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె.శ్రీనివాసరావు అన్నారు. సోమవారం రాజంపేట సబ్‌జైల్‌లో న్యాయవిజ్ఞాన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ఖైదీలు మానసిక పరి వర్తన చెంది విడుదలైన తరువాత మంచి జీవితాన్ని గడపాలన్నారు. ఖైదీలు తమ సమస్యలను అర్జీల ద్వారా కోర్టుకు తెలపవచ్చునన్నారు. అనంతరం ఖైదీలకు పలు సూచనలు, సలహాలను ఇచ్చారు. ఖైదీలకు గల హక్కులన్నీ కల్పిస్తున్నామని, తాగుడుకు, చెడు వ్యసనాలకు బానిసై నేరాలకు పాల్పడి జైల్లో జీవితాన్ని నాశనం చేసుకోకూడదన్నారు. జైలులో నేరాలు చేసి వస్తే వారి తల్లిదండ్రులు, పిల్లల పరిస్థితి ఏంటని ఒక్క సారి ఆలోచించుకోవాలని వారు సూచించారు. మంచి ప్రవర్తన కలిగి మంచి వారిగా ఉండాలన్నారు.

● సబ్‌జైల్‌ను తనిఖీ చేసిన జడ్జి : రాజంపేట సబ్‌జైల్‌ను రాజంపేట ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె.శ్రీనివాసరావు తనిఖీ చేశారు. అనంతరం ఖైదీలతో వారికి సరిగ్గా అన్నం పెడుతున్నారా.. లేదా... వసతులు ఎలా ఉన్నాయి.. ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. సబ్‌జైల్‌లో ఖైదీలందరికీ వసతులు బాగున్నాయన్నారు.

ఈ కార్యక్రమంలో ఏజీపీ లక్ష్మీనారాయణ, న్యాయవాదులు పి.ఎన్.శ్రీనివాసులు, వి.వి.రమణ, సబ్‌జైల్ సూపరింటెండెంట్ బి.రవిశంకర్‌రెడ్డి, కోర్టు సిబ్బంది ఎస్.హరిప్రియ, కె.శశిధర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

బస్సు చైతన్యయాత్ర పోస్టర్ల విడుదల

రాజంపేట టౌన్ : అగ్రిగోల్డ్ బాధితులకు త్వరగా న్యాయం చేయాలని సెప్టెంబర్ 8వ తేదీన బస్సు చైతన్యయాత్ర రాజంపేటకు వస్తున్న సందర్భంగా సోమవారం సాయంత్రం అగ్రిగోల్డ్ కస్టమర్లు, ఏజెంట్లు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో బస్సు చైతన్యయాత్ర పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీఐ ఏరియా కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితుల ఆత్మహత్యలు నివారించాలని, మరణించిన వారికి ఎక్స్‌గ్రేసియా చెల్లించాలని, చిన్నమొత్తాల పొదుపుదారులకు 1180 కోట్ల రూపాయలు అడ్వాన్స్‌గా ఇచ్చి ఆదుకోవాలని విజయవాడ కేంద్రంగా తీవ్రమైన పోరాటాలు చేసినప్పటికీ అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి 120 రోజులలో డిపాజిట్లు చెల్లిస్తామని చెప్పిన మాట నెరవేరలేదన్నారు. అగ్రిగోల్డ్ సంస్థ మాటలు నమ్మి లక్షలాది మంది పేదలు ఇందులో పొదుపు చేసి మోసపోయారని, వారికి న్యాయం చేయాలన్నారు. సెప్టెంబర్ 8వ తేదీన చైతన్యయాత్ర రాజంపేటకు వస్తున్నదని, అందరూ కలిసి జయప్రదం చేయాలని కోరారు.

ఈ కార్యక్ర మంలో అగ్రిగోల్డ్ అసోసియేషన్ సభ్యులు పెంచలరావు, రాము, సుబ్బారావు, కృష్ణయ్య, నారాయణ, సుబ్బరాజు, కిషోర్, ప్రసాద్, పెంచలరావు, రెడ్డమ్మ, సీపీఐ నాయకులు, ఏఐ ఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.



పోస్టర్లను విడుదల చేస్తున్న అగ్రిగోల్డ్ బాధితులు

మట్కాను నిర్మూలిద్దాం..



మానవహారంలో విద్యార్థులు

రాజంపేట టౌన్ : జిల్లా ఎస్పీ అట్టాడ బాబూజీ ఆదేశాల మేరకు మట్కాను జిల్లాలో నిర్మూలించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మన్నూరు సీఐ మురళీనాయక్, ఒంటిమిట్ట సీఐ రవికుమార్‌లు అన్నారు. సోమవారం రాజంపేట డీఎస్పీ కార్యాలయం నుంచి పట్టణ ఎస్ఐలు సత్యనారాయణ, రాజగోపాల్‌లు విద్యార్థులతో కలిసి ర్యాలీని నిర్వహించారు. అనంతరం పాతబస్టాండులో మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా సీఐలు మురళీనాయక్, రవికుమార్‌లు మాట్లాడుతూ మట్కా ఆడి జీవితాలు నాశనం చేసుకోవద్దని, మట్కాకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది పాల్గొ న్నారు.

సుండుపల్లెల్లో..

సుండుపల్లె: మట్కా వద్దని అభివృద్ధి ముద్దు అని సుండుపల్లె ఎస్ఐ నరసింహారెడ్డి, ఎంకేఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్రారెడ్డిలు తెలిపారు. సోమవారం జిల్లా ఎస్పీ అట్టాడ బాబూజీ ఆదేశాల మేరకు పరివర్తన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంకేఆర్ జూనియర్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు, సుండుపల్లె ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక ఉన్నత పాఠశాల నుండి ప్రధాన వీధుల్లో ర్యాలీ చేపట్టారు. అనంతరం కూడలి వద్ద మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ జోసఫ్, ఆంజినేయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రన్న బీమాతో పేదలకు ప్రయోజనం

నందలూరు : చంద్రన్న బీమా వల్ల పేదలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఎంపీడీవో మల్లీశ్వరి, ఏపీఎం సంజీవరాజులు పేర్కొన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఇటీవలే మరణించిన బందరు శ్రీనివాసులు, భార్య సుభాషిణి 30వేల రూపాయలు బాండ్‌ను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో, ఏపీఎంలు మాట్లాడుతూ చంద్రన్న బీమా వల్ల ప్రమాదంలో మరణించిన వారికి 5లక్షలు, సాధారణ మరణం సంభవించిన వారికి 30వేలు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఇటీవల మరణించిన రామశెట్టి సుబ్బలక్షుమ్మ నామినిగా ఉన్న గుర్రప్పకు 30వేలు బాండ్‌ను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు నాగేంద్ర, శ్రీరాములు నాగరాజు, బీమా మిత్ర మాధురి, సీసీ సుబ్బన్నలు పాల్గొన్నారు.



బాండ్‌ను అందుకుంటున్న దృశ్యం

తండ్రిపై తనయుడు దాడి - కేసు నమోదు

రాజంపేట టౌన్ : రాజంపేట మండల పరిధిలోని ఆకేపాడు కట్టకిందపల్లెలో తండ్రి పిచ్చిరెడ్డిపై తనయుడు రెడ్డయ్యరెడ్డి దాడి చేసి గాయపరిచాడని దీనిపై మన్నూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మూడు ఎకరాల పొలం విషయంలో ఆదివారం రాత్రి తండ్రి తనయుడు మధ్య గొడవ జరిగిందని, రోకలి బండతో తండ్రిని తనయుడు కొట్టాడని, దీంతో కుడిచేయికి రక్తగాయమైందని, ఎదురొమ్ములపై వాపులు, తదితర గాయాలు అయ్యాయని, దీనిపై రాజంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారని తండ్రికి చికిత్స అందిస్తున్నారన్నారు. ఆస్తి తగాదాల విషయం వలనే తండ్రిపై తనయుడు దాడికి పాల్పడ్డాడని దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

అన్నమాచార్యలో గెస్ట్‌లెక్చరర్

రాజంపేట : స్థానిక అన్నమాచార్య పీజీ కాలేజ్‌ఆఫ్ కంప్యూటర్ స్టడీస్ ఎంబీఏ విద్యార్థులకు గెస్ట్‌లెక్చరర్‌గా రాజశేఖర్‌రాజు సోమవారం హాజరైయ్యారు.

ఈ సందర్భంగా ఆయన ఎంబీఏ కోర్సుకు సంబంధించి బేసిక్స్‌తో పాటు హెచ్ఎం మార్కెటింగ్, ఫైనాన్స్ రంగంలో విద్యార్థులు రాణించడానికి కావాల్సిన నైపుణ్యాలను వివరించారు. ఇంటర్వ్యూ, టెక్నిక్స్, రిటన్‌టెస్ట్‌లోని మెలుకువులను నేర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంబీఏ విద్యార్థులు, వైస్ చైర్మన్ చొప్పాయల్లారెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అభిషేక్‌రెడ్డి, ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



కార్యక్రమంలో విద్యార్థినీకి మెలుకువలు తెలుపుతున్న గెస్ట్‌లెక్చరర్

ఆర్టీసీ డ్రైవర్లను ఇబ్బందులకు గురి చేయడం తగదు

రాజంపేట : రాజంపేట ఆర్టీసీ డిపోలో అనేక సంవత్సరాలుగా డ్రైవర్లుగా విధులు నిర్వహిస్తున్నామని నరసింహులు, చంద్ర, సి.వి.రమణ, శ్రీనివాసులు, పి.ఆర్.ఎం.రెడ్డిలు అన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డ్రైవర్లు మాట్లాడుతూ అప్పట్లో అనేక మందికి డ్రైవర్ల ఉద్యోగాలు కల్పించారని, ఆర్టీసీ నిబంధనల ప్రకారం డ్రైవర్లు వృత్తిని నిర్వర్తించాల్సి ఉందని, ఇటీవల డ్రైవర్లతోనే కండక్టర్ ఉద్యోగాలు చేయిస్తూ అధిక భారం మోపుతున్నారని, అంతేకాకుండా డ్రైవర్ ఒప్పందంతో పనిలేకుండా డ్యూటీ చాట్ వేస్తూ ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు. ప్రయాణికుల క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని టిఐఎం వ్యవహారాన్ని పక్కన పెట్టి సింనల్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ కోర్టు ఆదేశాల ప్రకారంగా అమలు చేయాలని కోరుతున్నామన్నారు.

అనాథ వృద్ధులకు అన్నదానం

సిద్దవటం : మండల పరిధిలోని నేకనాపురం సమీపంలోనున్న పరమాత్మసేవా తపోవన వృద్ధ ఆశ్రమంలో సోమవారం అనాథలకు అన్నదానం పండ్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. పీఆర్‌సి సేవా సంస్థ కువైట్ ప్రతినిధి హరి, తెలుగుయువత అధ్యక్షుడు పుత్తా సుధీర్‌కుమార్‌రాయల్ అధ్వర్యంలో అన్నదానంతో పాటు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు గురు, మౌలా, బాలచంద్ర, నందా పాల్గొన్నారు.

సినిమా గైడ్

రాజంపేట

సమద్ :లై
సుదర్శన్ :నేనే రాజు నేనే మంత్రి
పీవై : ఫిదా
బీఎస్: ఆనందోబ్రహ్మ
ఎన్ఎస్ఆర్: జయజానకి నాయక

చాయ్‌వాలా.. అయ్యాడిలా!

కడప, ఆంధ్రజ్యోతి

టీ దుకాణంలో జీవనం సాగించిన ఓ సామాన్యుడు వందల కోట్లకు పడగలెత్తాడు. అమ్మ బాబోయ్ టీబాయ్... వందల కోట్లకు పడగలెత్తడమేంటన్నది ఆశ్చర్యమే. అలాంటి ఆశ్చర్యాలనెన్నింటినో నిజం చేసే అక్రమ వ్యాపారం ఎర్రచందనం స్మగ్లింగ్. అవును, ఈ టీ కొట్టులో జీవనం ప్రారంభించిన చెన్నైకు చెందిన వ్యక్తి ఎర్రవాసన పట్టాడు. స్మగ్లర్‌గా అవతారమెత్తి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో యథేచ్ఛగా ఎర్రసామ్రాజ్యాన్ని కొనసాగించాడు. ఎట్టకేలకు కడప పోలీసులకు స్మగ్లర్ దొరికిపోయినట్లు విశ్వసనీయ సమాచారం. చెన్నైకి చెందిన స్మగ్లర్ ఎర్రచందనం అక్రమ వ్యాపారంలో ఆరితేరి పోలీసులకు దొరకకుండా ఏళ్లతరబడి స్మగ్లింగ్ కొనసాగిస్తున్నాడు. ఎర్రచందనం డాన్‌లుగా మారిన బడాస్మగ్లర్ల టాప్‌టెన్ లో ఈ స్మగ్లర్ కూడా ఒకరని సమాచారం. చెన్నైలో ఒక ట్రాన్స్‌పోర్టు కార్యాలయం నిర్వహిస్తూ ఈ అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నట్లు సమాచారం. బడాస్మగ్లర్లు సాహుల్ బాయి, ఫయాజ్, కొల్లం గంగిరెడ్డి లాంటి వారితో కూడా ఈయనకు సంబంధాలు వున్నట్లు తెలుస్తోంది. బడాస్మగ్లర్లతో సంబంధాలు పెట్టుకోవడంతో పాటు 200 మంది అనుచరులను తమ వ్యాపార కార్యకలాపాలకు ఉపయోగించుకున్నట్లు సమాచారం. అనుచరులు వున్నా కొనుగోలులో మాత్రం దాదాపు డైరెక్టు ఇన్‌వాల్వ్‌మెంట్ వుంటుందని తెలుస్తోంది. దుబాయ్, మలేషియా, హాంకాంగ్, చైనా దేశాల కు విమానాలలో తిరుగుతూ పోలీసులకు దొరక్కుండా వున్న ఈ స్మగ్లర్ ఎర్రచందనం అక్రమ రవాణాలో సుమారు రూ.1500 కోట్ల మేరకు ఎర్రచందనం వ్యాపారం సాగించి వందల కోట్ల ఆస్తులను కూడగట్టుకున్నట్లు తెలుస్తోంది. ఆయనకు చెన్నైలో సుమారు వంద ఎకరాల్లో సకల సౌకర్యాల, విలాసవంతమైన భవనం కూడా వున్నట్లు, ఆ భవనంలో 5వ అంతస్తులో హెలికాప్టర్ దిగే సౌకర్యం, 4వ అంతస్తులో స్విమ్మింగ్‌పూల్‌తో పాటు భవనంలో సకల విలాసవంతమైన వసతులు వున్నట్లు సమాచారం. ఈ భవనాన్ని పోలీసులు గుర్తించడంతో పాటు ఆయన తిరిగే అతి విలువైన వాహనాలను కూడా గుర్తించి స్వాధీనం చేసుకునే ప్రయత్నాల్లో వున్నట్లు తెలుస్తోంది.

నిఘా పెట్టి..

ఎస్పీ బాబూజీ ఆదేశాల మేరకు పోలీసులు ఎర్రస్మగ్లర్లపై సాగిస్తున్న వేటలో భాగంగా బడాస్మగ్లరైన, భారీ రివార్డు కలిగివున్న ఈ చెన్నై స్మగ్లర్ కోసం నిఘా వుంచారు. బిగ్ ఆపరేషన్‌ను నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న స్పెషల్ టీమ్‌లు ఆయనపై తమిళనాడు, కర్నాటక, గోవా, మహారాష్ట్రలో కూడా ఆరా తీసి చివరకు తమిళనాడులో అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈయనతో పాటు మరో ముగ్గురు అనుమానితులను కూడా అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఒకటి, రెండు రోజుల్లో వీరి అరెస్టు చూపించే అవకాశాలు వున్నాయి.



బాధితులకు న్యాయం చేయండి - ఎస్పీ

కడప, క్రైం

న్యాయం కోసం పోలీసుస్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం చేయాలని ఎస్పీ అట్టాడబాబూజీ సిబ్బందిని ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి సంబంధత పోలీసుస్టేషన్‌లకు బదిలీచేశారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ స్టేషన్‌కు వచ్చే వారి సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించే చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధితులకు న్యాయం జరిగినప్పుడే పోలీసులపై ప్రజల్లో గౌరవం పెరుగుతుందన్నారు.



'చీట'ర్ల మాయాజాలం

కడప రూరల్

కడప నగరంలో చీటీల నిర్వహణ మంచి రాబడిగా మారడంతో వీదివీధినా జోరుగా సాగుతోంది. మా వద్ద చీటీలు వేయండి... మీ సొమ్ముకు భద్రతతో పాటు మంచి వడ్డీ వస్తుంది... అంటూ నమ్మబలుకుతూ ప్రజలను బురిడీ కొటిస్తూ అనుకున్న పనిని చక్కబెట్టుకుంటున్నారు. ఈ చీటీల వ్యాపారంలో ఉద్యోగులు సైతం పోటీపడుతున్నారు. వీటిని అరికట్టాల్సిన పోలీసులే కొన్ని ప్రాంతాలలో వారి కుటుంబ సభ్యులచే చీటీల వ్యాపారాన్ని జోరుగా సాగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. కడప నగరంలో మొత్తంగా 500 మందికి పైగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా చీటీలను సాగిస్తున్నట్లు సమాచారం. వీరిలో 25 శాతం మంది రూ. 20 లక్షల నుంచి కోటి రూపాయల వరకు చీటీలను నడుపుతున్నారు. మరో 30 శాతం మంది రూ. లక్షరూపాయల నుంచి రూ. 20 లక్షల రూపాయల చీటీలను ప్రతి నెలా నడుపుతున్నారు. ఇలా ప్రతి నెలా కోట్లాది రూపాయల అక్రమ వ్యాపారం సాగుతోంది. అంగడివీది, ప్రొఫెసర్స్‌కాలనీ, బాబానగర్, విశ్వనాధపురం, ఐటిఐ సర్కిల్, ఎర్రముక్కపల్లె, నిరంజన్‌కాలనీ, రామాంజనేయపురం, నాగరాజుపేట... ఇలా ప్రతి ప్రాంతంలో ఎక్కడ చూసినా చీటీల గోలే కనబడుతోంది. అంగడి వీధి, ప్రొఫెసర్స్‌కాలనీలలో, సిఎంఆర్ పల్లె ప్రాంతాలలో చీటీల పేరుతో లక్షలాది రూపాయలను దండుకుని ఉడాయించిన వారి సంఖ్య పదుల సంఖ్యలో ఉంది. పోలీస్ స్టేషన్లలో బాధితుల ఫిర్యాదులు మూలుగుతున్నాయి. అయినప్పటికి ఇక్కడ చీటిల వ్యాపార దందా బహిరంగంగానే సాగుతున్నా పోలీసులు పట్టించుకున్న పాపాన పోలేదు.

చీటీ వ్యాపారం ఇలా...

చీటీల వ్యాపారం పైసా పెట్టుబడిలేనిది. టక్కుమార విద్యలు తెలిసిన వారు ముందుగా ఒక ప్రణాళికను సిద్ధం చేసుకుంటారు. ప్రతి నెలా రూ.20 లక్షల వ్యాపారం సాగించాలని భావిస్తారు. ఇందుకు పదిమంది నుంచి 20 మంది వరకు సభ్యులను గుర్తిస్తారు. వారిని ఒక గ్రూపుగా తయారుచేసి చీటి వ్యాపారం కిందకు తెస్తారు. ఇలా సభ్యులు 20 మంది పోగవగానే (ఉదాహరణకు రూ. 20 లక్షల చీటి అనుకుంటే) 20 నెలల పాటు చీటీని కొనసాగిస్తారు. ఇలా ప్రతి నెలా ఒక తేదీని ఎంచుకుని నిర్వహించే చీటి వేలం పాటలో ఆందులోని సభ్యులు పాల్గొని వారివారి అవసరాలను బట్టి పోటీ పడి వేలాన్ని దక్కించుకుంటారు. ఈ వేలం పోటీలో ముందుగానే సర్కారు సవాల్‌గా రూ. 2 వడ్డీని నిర్ణయించడంతో ఆపైన పోటీదారుల మధ్య ఉన్న పోటీని బట్టి వడ్డీ పలుకుతుంది. ఇలా రూ.2 నుంచి రూ.20 వరకు కూడా వడ్డీ పడుతుంది. ఇలా చీటీ వ్యాపారంలో ఎలాంటి వడిదుడుకులు లేకుంటే 20 నెలల పాటు సాగుతుంది. ఇందులో రెండవ నెల చీటి మొత్తం డబ్బులను చీటి నడిపే ఓనర్‌కు ఎలాంటి వేలం పాటలేకుండానే (వడ్డీలేకుండా) మొత్తం డబ్బును అప్పగించే సంప్రదాయం చీటి నిర్వహణలో పెట్టుకున్నారు. అలాగే ప్రతి నెలా చీటీ వేలంలో నిర్వహించే సర్కార్ సవాల్ తాలూకు డబ్బులు చీటీ ఓనరే చెందించుకుంటాడు. ఇలా చీటీ ఓనరు పైసా పెట్టుబడి పెట్టకుండా ఒక నెలలో వడ్డీలేకుండా చీటి మొత్తం డబ్బులు దక్కించుకోవడంతో పాటు, సర్కారు పాట డబ్బులు అదనపు రాబడిగా ఉంటున్నాయి. ఇలా చీటీదారుల కష్టాన్ని అక్రమ మార్గాలలో సొమ్ముచేసుకుంటూ లక్షలాది రూపాయలను పోగేసుకుంటున్నారు. ఇప్పటికీ నిర్వహకులు ఆంతటితో ఆగకుండా అత్యాశకు పాల్పడుతూ పెద్ద మొత్తంలో చీటి డబ్బులు పోగవగానే ఉడాయిస్తూ చీటిదారులకు ఎగనామం పెడుతున్నారు. చివరకు బాధితులు నష్టపోయి లబోదిబోమంటూ వీధిన పడుతున్నారు. ఇలాంటి సంఘటనలు తరచూ జరుగుతున్నా పోలీసులు తగు చర్యలు తీసుకోకపోవడం వలన చీటిల నిర్వహకులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తూనే ఉన్నారు.

అందని యూనిఫాం

యూనిఫాం ఊసేలేదు
- అఫీపా, 8వ తరగతి
ఉర్దూ ఉన్నత పాఠశాల, చిన్నమండెం



ప్రభుత్వం సరఫరా చేసే యూనిఫాం ఊసేలేదు. ఇచ్చినా సరిపోయేవి రావడం లేదు.దుస్తులు కుట్టి ఇవ్వడం కన్నా బట్ట ఇచ్చి కుట్టు కూలి ఇస్తే మాకు సరిపోయే విధంగా యూనిఫాం కుట్టించుకుంటాం. వారు ఇస్తున్నవి కొలతలు సరిపోవడం లేదు ఇబ్బందిగా ఉంటుంది. వెంటనే స్పందించి యూనిఫాం అందజేయాలి.

అందరికి యూనిఫాం సరఫరా చేయాలి
- షబీర్ అల్లీ, 8వ తరగతి,
ఉర్దూ ఉన్నత పాఠశాల,
చిన్నమండెం



స్కూళ్లు తెరచి రెండు నెలలు కావస్తోంది. ఇప్పటి వరకు యూనిఫాం ఇవ్వలేదు. సాధారణ దుస్తులలోనే పాఠశాలకు వస్తున్నాం. అధికారులు ప్రభుత్వం స్పందించాలి. అందరకి యూనిఫాం అందజేయాలి.


చిన్నమండెం ఉర్దూ ఆదర్శ పాఠశాలలో యూనిఫాం లేక సాధారణ దుస్తులతో పాఠశాలకు వచ్చిన విద్యార్థినీ విద్యార్థులు

చిన్నమండెం:

కడప జిల్లాలో 4,26,802 మంది విద్యార్థులు యూనిఫాం కోసం ఎదురు చూసున్నారు. జిల్లాలో 22 ప్రభుత్వ పాఠశాలలు, 3101 మండల పరిషత్, జిల్లాపరిషత్ పాఠశాలలు, రెండు రెసిడెన్షియల్ పాఠశాలలు, 10 ఆదర్శ పాఠశాలలు, 29 కెజీబీవీ పాఠశాలలు, 89 మున్సిపల్ పాఠశాలలు ఉన్నాయి. మండల ప్రాథమిక పాఠశాలల్లో 2,17, 470 మంది విద్యార్థులు, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 1, 24,189 మంది విద్యార్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 75,543 మంది విద్యార్థులు విద్యను చదువుకుంటున్నారు. వీరందరికి ఏడాదికి ఒక్కొక్కరికి రెండు జతల చొప్పున ప్రభుత్వం యూనిఫాం అందించాల్సి ఉంది. పాఠశాలల ప్రారంభం నాటికే విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు అందిస్తాం అన్న పాలకుల మాటలు కోటలు దాటుతున్నాయే తప్ప చేతల్లో గడప దాటడం లేదు. పాఠశాలలు తెరచి రెండు నెలలు దాటుతున్నా ఇప్పటి వరకు యూనిఫాం పంపిణీపై స్పష్టత లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో అధిక శాతం నిరుపేద, మధ్యతరగతి, అనాథపిల్లలే విద్యను అభ్యసిస్తుంటారు. కొందరు ధనికులు ఉండవచ్చు. విద్యార్థుల మధ్య పేద ధనిక తారతమ్యం లేకుండా చూడాలన్న ప్రభుత్వం ఉద్దేశం యూనిఫాం సరఫరాలో జాప్యంతో నీరుగారిపోతోంది.

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్నది ఎక్కువ శాతం పేద విద్యార్థులే... అలాంటి విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పిస్తున్నాం అంటోంది ప్రభుత్వం... విద్యార్థులకు అవరసమైన పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, మౌలిక వసతులు, మధ్యాహ్న భోజనం వంటివి సమకూరుస్తున్నామని చెబుతోంది... అయితే పాలకుల మాటలు క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు... ఇప్పటి వరకు పాఠ్యపుస్తకాలు పూర్తిస్థాయిలో సమకూరకపోగా... ఈ ఏడాదికి యూని ఫాం ఇప్పటివరకు అందనే లేదు... పాఠశాలలు తెరచి రెండు నెలలుదాటిపోతున్నా నేటికి విద్యార్థులకు యూనిఫారం సరఫారా చేయలేదు. గతంలో అందజేసిన యూనిఫాం కన్నా భిన్నంగా మార్పులు చేసి మంచి నాణ్యమైన దుస్తులు పంపిణీ చేస్తామని ప్రకటించినా ఆవైపుగా చర్యలు తీసుకోవడంలో తీవ్రజాప్యం జరుగుతోంది. విద్యాశాఖ నిర్లక్ష్యం పంపిణీలో జాప్యం ఇందుకు బలం చేకూరుస్తోంది.... తమ పిల్లలకి ఈ ఏడాది యూనిఫాం అందేటట్లు లేదని విద్యార్థుల తల్లిదండ్రులు సందేహం వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా యూనిఫాం రాలేదు
- శైలజ, డీఈఓ ,కడప

విద్యార్థులకు యూనిఫాం రానిమాట వాస్తవమే. ఇది మన ఒక్క జిల్లా సమస్య కాదు. రాష్ట్ర వ్యాప్తంగా ఏ జిల్లా విద్యార్థులకు రాలేదు. మన వైపు నుంచి పంపాల్సిన ప్రతిపాదనలు అన్నీ పంపాం. బడ్జెట్ రిలీజ్ కావాల్సి ఉంది. ప్రభుత్వం రిలీజ్ చేస్తే యూనిఫాం వస్తుంది. విద్యార్థులకు పంపిణీ చేస్తాం.

దీంతో విద్యార్థులకు యూనిఫాం ఎప్పుడు అందుతుంతో తెలియని పరిస్థితి నెలకొని ఉంది.

ఈ బాలిక పేరు రాజేశ్వరి. ఆ బాలిక చిన్నమండెం బాలికల ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది.. ఈ బాలికకు యూనిఫాం లేదు. నిరుపేద కుటుంబం కావడంతో విద్యార్థి తల్లిదండ్రులు ప్రభుత్వం ఇచ్చే యూనిఫాం కోసం ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం సాధారణ దుస్తులతోనే పాఠశాలకు వస్తోంది...!! ఇలా రాజేశ్వరి ఒక్కటే కాదు.. ఇలాంటి వారు జిల్లాలో ఎంతో మంది ఉన్నారు...!! చిన్నమండెం మండలంలో 6 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, 8 ప్రాథమికోన్నత పాఠశాలలు, 5 ఆదర్శ ప్రాథమిక పాఠశాలలు, 43 ప్రాథమిక పాఠశాలలు, ఒక కేజీబీవీ, ఒక ఆదర్శ పాఠశాల ఉన్నాయి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 871 మంది, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 265 మంది, ఆదర్శ ప్రాథమిక పాఠశాలల్లో 438 మంది, ప్రాథమిక పాఠశాలల్లో 1500 మంది ఆదర్శపాఠశాలలో 400 మంది, కస్తూరిభాలో 197 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరంతా యూనిఫాం కోసం ఎదురు చూస్తున్నారు. యూనిఫాం లేక సాధారణ దుస్తుల్లో పాఠశాలలకు వస్తున్నారు.

పరంధాముడి పవిత్రోత్సవాలకు అంకురార్పణ





పవిత్రోత్సవాల అంకురార్పణకు పుట్టమట్టిని సేకరిస్తున్న అర్చకులు, యాగశాలలో హోమం నిర్వహిస్తున్న అర్చకులు, ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న రాములవారు

ఒంటిమిట్ట : ఏకశిలా నగరి ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామి కోవెలలో సోమవారం రాత్రి పరంధాముడి పవిత్రోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. కోవెలలో ఏడాది పాటు రామయ్య కైంకర్యాలలో దోష నివారణకు భక్తులు, ఆలయ ఉద్యోగులు, అర్చకులు తెలిసీ తెలియక చేసే తప్పుల పరిహారానికి తిరుమల తిరుపతి దేవస్థానం అధ్వర్యంలో నాలుగు రోజుల పాటు పవిత్రోత్సవాల కార్యక్రమానికి శ్రీకారం జరిగింది. తొలి రోజు సోమవారం రాత్రి సీతారామలక్ష్మణ సమేత ఉత్సవవరులకు పంచామృతాలతో అభిషేకించి అలంకరణలు చేసి విశ్వక్సేన ఆరాధన పూజ నిర్వహించారు.

అనంతరం ప్రధాన అర్చకులు వీణా రాఘవాచార్యుల అధ్వర్యంలో శ్రావణ్‌కుమార్, మనోజ్, పవన్‌ల అర్చక బృందం టీటీడీ డిప్యూటీ ఈవో సుబ్రమణ్యం, ఆలయ పర్యవేక్షకుడు నాగరాజు కలిసి బాజా భజంత్రీల మధ్య పుట్టమట్టిని సేకరించారు.

అనంతరం కోవెలలో ఏర్పాటు చేసిన యాగశాలకు పుట్టమట్టిని తీసుకెళ్ళారు. అక్కడ 9 పాలికల్లో పుట్టబంగారం, నవధాన్యాలు నింపి పవిత్రోత్సవాలకు అంకురార్పణ చేశారు. అలాగే సభ అనుగ్న, విశ్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యాహవచనం, రుత్విక్‌వరణం, రక్షాబంధనం, మృత్‌సంగ్రహణం, అంకురార్పణ, అంకురార్పణ హోమం, వాస్తుహోమం నిర్వహించి ఉత్సవవరులకు మహా మంగళహారతి ఇచ్చి వేదోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

విశాఖ, తూర్పుగోదావరి విజయం





చిత్తూరు-క్రిష్ణ జిల్లాల మధ్య జరుగుతున్న మ్యాచ్, ధరణికుమార్ (100-చిత్తూరు), అచ్యుత్‌వర్మ (6 వికెట్లు, తూర్పు గోదావరి)

కడప, స్పోర్ట్స్ : నగరంలోని వైఎస్‌ఆర్ఆర్, ఏసీఏ, కేఎస్‌ఆర్ఎం, కేవోఆర్ఎం క్రీడా మైదానంలో జరుగుతున్న అండర్-16 అంతర్ జిల్లా మూడురోజుల మ్యాచ్‌లో విశాఖపట్నం, తూర్పుగోదావరిలు విజయం సాధించాయి. మరో మ్యాచ్ డ్రాగా ముగిసింది.

వైఎస్‌ఆర్ఆర్, ఏసీఏలో మ్యాచ్ డ్రా: చిత్తూరు, క్రిష్ణ జిల్లాల మధ్య జరుగుతున్న మ్యాచ్‌లో ఓవర్ నైట్ స్కోర్ రెండో ఇన్నింగ్స్ 6/2తో బ్యాటింగ్ ప్రారంభించిన చిత్తూరు 63.1 ఓవర్లలో 187 పరుగులు చేసి 6 వికెట్లు కోల్పోయి డిక్లేర్ చేసింది. ఇందులో ధరణికుమార్ 100 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన క్రిష్ణ 39 ఓవర్లలో 105 పరుగులు చేసి వికెట్లు ఏమీ నష్టపోలేదు. ఇందులో పవన్ 50 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. దీంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది.

కేఎస్‌ఆర్ఎంలో తూర్పుగోదావరి విజయం: తూర్పు, పశ్చిమ గోదావరి మ్యాచ్‌లో పశ్చిమ గోదావరి రెండో ఇన్నింగ్స్ 57/0 పరుగుల ఓవర్‌నైట్ స్కోర్‌తో బ్యాటింగ్ ప్రారంభించి 66.2 ఓవర్లలో 132 పరుగులకు ఆలౌట్ అయింది. ఇందులో కేఎస్ఎన్ రాజు 42, జాన్ రెచర్డ్ 29 పరుగులు చేశారు. తూర్పుగోదావరి బౌలింగ్‌లో అచ్యుత్‌వర్మ 6 వికెట్లు తీశారు. దీంతో తూర్పుగోదావరి ఇన్నింగ్స్ 86 పరుగుల తేడాతో విజయం సాధించింది.

కేవోఆర్ఎంలో విశాఖ విజయం : విశాఖ, నెల్లూరు మధ్య మ్యాచ్‌లో నెల్లూరు రెండో ఇన్నింగ్స్ ఓవర్ నైట్ స్కోరు 80/3తో బ్యాటింగ్ ప్రారంభించిన నెల్లూరు 87.5 ఓవర్లలో 203 పరుగులకు ఆలౌట్ అయింది. ఇందులో రోహన్ పవన్‌కుమార్ 44, యాదవ్ 33 పరుగులు చేశారు. విశాఖ బౌలింగ్‌లో నిఖిలేశ్వర్ 8 వికెట్లు తీశారు. రెండో ఇన్నింగ్ ప్రారంభించిన విశాఖ 25.5 ఓవర్లలో 73 పరుగులు చేసి 5 వికెట్లు కోల్పోయింది. ఇందులో సుశీల్ శ్రియన్ 20, నితీష్‌కుమార్‌రెడ్డి 17 పరుగులు చేశారు. నెల్లూరు బౌలింగ్‌లో మాధవ్, ప్రసాద్ చెరో రెండు వికెట్లు తీశారు. దీంతో విశాఖ విజయం సాధించింది.

స్వచ్ఛంద సంస్థలు మరింత బాధ్యతగా పనిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి యు.యు.ప్రసాద్

కడప లీగల్ : వినియోగ రంగంలో పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు మరింత బాధ్యతగా పనిచేసి తద్వారా సమాజాభివృద్ధికి తమ వంతు తోడ్పాటును అందించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి యు.యు. ప్రసాద్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని డీఆర్‌డీఏ మీటింగ్ హాలులో రైడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని స్వచ్ఛంద సంస్థలతో సమావేశం నిర్వహించారు. సమావేశానికి జడ్జి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బాల్యవివాహాలు, బాలికల అక్రమ రవాణా నిరుద్యోగ సమస్య, పేదరికం వంటి కారణాలు అభివృద్ధికి అవరోధంగా మారుతున్నాయన్నారు. పూర్తి స్థాయిలో అరికట్టేందుకు ప్రభుత్వాలు పలు కార్యక్రమాలను చేపడుతున్నాయని తెలిపారు. ఇందుకు స్వచ్ఛంద సంస్థలు తమ వంతు సహాయ సహకారాలను అందించి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలన్నారు. మహిళలు వందశాతం అక్షరాస్యత సాధించినప్పుడు సమాజం అభివృద్ధి వైపు పయనించడానికి వీలుపడుతుందన్నారు. ఈ దిశగా లోక్‌అదాలత్ పనిచేస్తోందన్నారు. లోక్ అదాలత్ ద్వారా వెనుక బడిన ప్రాంతాల్లో విరివిగా అవగాహన సదస్సులను నిర్వహిస్తూ ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. స్వచ్ఛంద సంస్థలు కూడా సమాజంలో ఉన్న పలురకాల సమస్యలపై బాధ్యతాయుతంగా పనిచేయడం సంతోషమన్నారు. డీఆర్‌డీఏ ఏపీడీ నాగరాజు మాట్లాడుతూ డీఆర్‌డీఏ ద్వారా బాల్యవివాహాలు, బాలికల అక్రమ రవాణా, మాధ్యమిక విద్య తదితర అంశాలకు సంబంధించి ఇప్పటికే అన్ని మండలాల సమాఖ్యలు నెలవారీగా తమ అజెండాలో చేర్చుకుని మండల స్థాయిలో చర్చించడం జరుగుతోందన్నారు. డీఎస్‌వో బి.శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఆరు సంవత్సరాలుగా బాలల సంరక్షణ కొరకు పనిచేస్తున్నామన్నారు.

స్వచ్ఛంద సంస్థల కమిటీ ఏర్పాటు: ఈ సమావేశంవలో కడప జిల్లా స్వచ్ఛంద సంస్థల కమిటీని నూతనంగా ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా ఆర్. రంగనాథరెడ్డి, ఉపాధ్యక్షుడిగా బౌన్స్, కార్యదర్శిగా యాగప్ప, ఉప కార్యదర్శిగా సి.హెచ్.విజయబాబు, కోశాధికారిగా ఎం.రాజశేఖర్ రెడ్డి, కన్వీనర్‌గా బి.సుభాష్, సలహాదారుడిగా ఒ.వెంకటేశ్వర్‌రెడ్డిలతో పాటు పలువురిని కమిటీ సభ్యులుగా ఎన్నుకొన్నారు.

అందని వైద్యం ఆయుర్వేదం

మందులున్నా వైద్యులు లేరు.. హోమియోపతి, ఆయుర్వేద మందులు నేలపాలు

ఇదీ లక్కిరెడ్డిపల్లె, దేవళంపేట ఆరోగ్య కేంద్రాల దుస్థితి



లక్కిరెడ్డిపల్లె

మారుమూల ప్రాంతాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్న ఉద్దేశంతో లక్కిరెడ్డిపల్లె, దేవళంపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో హోమియోపతి, ఆయుర్వేద వైద్యశాలలను ఏర్పాటు చేశారు. దీంతో మారుమూల ప్రాంత ప్రజలకు ఆయుర్వేద మందులు ఎంతో తోడ్పడుతూ మెరుగైన సేవలు అందిస్తున్నారు. అయితే క్రమక్రమంగా ఆయుష్ వైద్యం కనుమరుగవుతూ వచ్చింది. ప్రజలకు అందుబాటులో ఉండే ఇంగ్లీష్ మందులకన్నా ఆయుర్వేదం, హోమియోపతి మందులు బాగా ఉపయోగపడేవి. 2010 వరకు ఆయుర్వేదం, ఆయుష్, హోమియోపతి ఆసుపత్రుల్లో ప్రజలకు అందిన వైద్య సేవలు, మందులు ప్రస్తుతం అందని ద్రాక్షలాగా మిగులుతున్నాయి. లక్కిరెడ్డిపల్లె, దేవళంపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ముగ్గురు వైద్యులు, ముగ్గురు కాంపౌండర్లను నియమించారు. ఇది మూన్నాళ్ల ముచ్చటగా మారింది. లక్షలు వెచ్చించి ఆయుర్వేదం, హోమియోపతి మందులు అందిస్తున్నా వైద్యులు లేక ఉన్న మందులు బూజుపట్టి నేలపాలు చేస్తున్నారు. లక్కిరెడ్డిపల్లెలో ఆయుర్వేదం, హోమియోపతి వైద్యులు, ముగ్గురు కాంపౌండర్లు, అలాగే దేవళంపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయుర్వేద వైద్యుడు, ఒక కాంపౌండర్ ఉండేవారు. 2013లో దేవళంపల్లె ఆయుష్ వైద్యుడు బదిలీపై వెళ్లారు. అప్పటి నుంచి నేటివరకు ఆ గది తెరిచిన



మూతపడ్డ ఆయుర్వేదం, హోమియోపతి వైద్యశాల

పాపాపాపోలేదు. లక్కిరెడ్డిపల్లె హోమియోపతి, ఆయుర్వేద ఆసుపత్రిలో మందులున్నా వైద్యులు లేక మందులన్నీ బూజుపట్టి నేలపాలయ్యాయి. కొన్ని మందులను కాల్చివేశారు. ఏదిఏమైనా హోమియోపతి, ఆయుర్వేదం మందులు గదుల్లో బూజుపట్టిపోయి ప్రభుత్వ నిధులు దుర్వినియోగమవుతున్నాయి. ఈ విషయం జిల్లా అధికారులకు తెలిసినా ఆయుర్వేద వైద్యులను నియమించిన పాపానపోలేదు. మందులున్నా వైద్యులు లేక ఉన్న మందులకు కాలం చెల్లి నేలపాలవుతున్నాయి. ఇప్పటికైనా దేవళంపల్లె, లక్కిరెడ్డిపల్లెల్లో హోమియోపతి, ఆయుర్వేదం వైద్యులను నియమించి రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.



బయటపారబోసిన హోమియోపతి మందులు, పక్కనే కాల్చివేసిన సెలైన్ బాటిళ్లు



బూజుపట్టిన హోమియోపతి, ఆయుర్వేదం మందులు



ఆసుపత్రిలోనే రాసిపోసిన సెలైన్ ఖాళీ బాటిళ్లు

మట్టి గణపతి.. మన గణపతి

మట్టి గణపయ్యను పూజిద్దాం.. పర్యావరణాన్ని రక్షిద్దాం

కడప, కోటిరెడ్డిసర్కిల్

జిల్లాలో వినాయక చవితిని వైభవంగా జరిపేందుకు నిర్వాహక సంఘాలు ఏర్పాటవుతున్నాయి. వినాయక చవితిని పురస్కరించుకుని ఇప్పటికే పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో కదలిక వచ్చింది. విగ్రహాలను సమకూర్చుకోవడానికి పలుచోట్ల చందాలు వసూళ్లు చేస్తున్నారు. మరికొన్ని చోట్ల దాతలు ముందుకొస్తున్నారు. వారంతా కొనుగోలు చేస్తున్న వినాయక విగ్రహాలు మనకు మేలు చేసే రీతిలో ఎందుకు మార్చుకోకూడదనే వాదన వినిపిస్తోంది. పూర్వం విగ్రహాల తయారీలో మట్టి, తక్కువ మోతాదులో రంగులు వినియోగించేవారు. వాటిని సమీప నీటివనరుల్లో నిమజ్జనం చేసినా ఎలాంటి ఇబ్బంది ఉండేది కాదు. ఇపుడు ఆ పరిస్థితి మారింది. ప్లాస్టర్ ఆఫ్ పారీస్, రసాయన రంగుల మిశ్రమాలు అధి కమై పర్యావరణానికి చేటు కలుగుతోంది. కడప నగరానికి సమీపంలోని కేసీ కాలువ, పెన్నా నదుల్లో జలచరాలు సంచరించలేని రీతిలో కాలుష్యం ఏర్పడుతోంది.

వ్యాధుల సంక్రమణ...

కృత్రిమ విగ్రహాల తయారీకి వాడే కాడ్మియం నీటిలో కరిగితే కాలేయ సంబంధ వ్యాధులు సంక్రమిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇక సీసం వల్ల నాడీ వ్యవస్థ దెబ్బతింటుంది. రసాయన రంగులు భూగర్భ జలవృద్ధిని నివారిస్తాయి. ఇలాంటివి వాడకుండా చూడాల్సిన బాధ్యత నగరపాలక సంస్థ అధికారులపై ఉంది. మట్టి విగ్రహాల వాడకంపై అవగాహన కల్పించి ప్రకృతి పర్యావరణాన్ని కాపాడాలని మేధావివర్గాలు పేర్కొంటున్నాయి.

రంగుల హంగులు..

సహజమైన రంగులతో విగ్రహాలను తయారు చేయటం సులభమని, పర్యావరణానికి ఎటువంటి హాని ఉండదని కడప వినాయక బొమ్మల తయారీదారులు అంటున్నారు. స్థానికంగా లభించే బంతిపువ్వును పచ్చరంగు తయారీకి, మోదుగుపువ్వును పసుపు, బంగారు రంగు తయారీకి వాడుకోవచ్చు. దానిమ్మ తొక్కుతో ఆకుపచ్చ లేత ఆకుపచ్చ రంగులు తయారు చేసుకోవడం సులభం అంటున్నారు. వేప బెరడుతో గోధుమ రంగు, మందారంతో వంకాయ రంగు సిద్ధమవుతుంది. వీటి రంగులతో తయారు చేసిన వినాయక బొమ్మలు పవిత్రంగా చెబుతున్నారు





మట్టి గణపతి ప్రతిమల తయారీలో కళాకారుడు

ప్రకృతిమాత పార్వతీదేవి తనయుడిని ఇంత వికారంగా తయారుచేసి, ప్రకృతి వినాశ కారిగా మార్చడంపై పర్యావరణ వాదులు ఎన్నాళ్ల నుంచో ఆందోళన చెందుతున్నారు. ఆ పరిస్థితి మార్చడానికి సంప్రదాయ వినాయక విగ్రహ తయారీ దారులు మట్టి విగ్రహాలనే తయారు చేసి ప్రజలకు అందించాలని విద్యావేత్తలు, ఉన్నతాధికారులు, పర్యావరణ వాదులు చెబుతున్నారు. గణనాథుడి వేడుకలు దగ్గర పడుతుండడంతో బొజ్జ గణపయ్యలను సిద్ధం చేయడంలో కళాకారులు నిమగ్నమయ్యారు. పెద్ద పెద్ద వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్లాస్టర్ ఆఫ్ పారీస్, ఇనుప చువ్వలు, రసాయన రంగులతో తయారయ్యే వినాయకుడు ఎంత ప్రమాదకారో అందరికి తెలిసిన విషయమే.

ప్రకృతి నాశనం..

ప్లాస్టర్ ఆఫ్ పారీస్‌తో తయారయ్యే విగ్రహాలు అత్యంత ప్రమాదకరమని నిపుణులు సూచిస్తున్నారు. రసాయనాల ప్రభావంతో ప్రకృతి నాశనం తప్ప మోక్షమేమి సిద్ధించదు. ప్లాస్టర్ పారీస్, రంగులు, ప్లాస్టిక్ ధాతువులు ఇనుము వాడితే పర్యావరణానికి తీరని హాని అనే వాదన ఎప్పటి నుంచో ఉంది. కాగా కడప నగరంలో పలు ప్రాంతాల్లో ప్రతి ఏటా దాతలు ఇంటిలో పూజలందుకునే చిట్టి గణనాథులను మట్టితో తయారు చేసినవి అందిస్తూ వస్తున్నారు. మట్టి విగ్రహాలనే అందరూ వినియోగించాలనే అవగాహన కల్పించే విధంగా ఇలాంటి కార్యక్రమాలను చేపట్టడం శుభ పరిణామాంగా చెప్పవచ్చు.

మట్టి గణపయ్యా.. కాలుష్యాన్ని కడతేర్చవయ్యా..

మార్గ దర్శకాలు పాటించాలి..

విగ్రహాల తయారీకి ప్రభుత్వం కొన్ని మార్గదర్శకాలను రూపొందించింది. సహజమైన మట్టి, రంగులను వాడాలి. ఒకేచోట వాటిని నిమజ్జనం చేయాలి. అలంకరణ చేసిన సామగ్రి, పూలమాలలను ముందుగానే తీసి వేయాలనే నిబంధన పాటిస్తే మంచిది. ఉత్సవ ప్రాంతాల్లో పారిశుధ్య పరిరక్షణ కూడా కీలకం. అత్యధిక పూజా సామగ్రి, వ్యర్థాలతో ఆ ప్రాంతాలు కాలుష్యం బారిన పడకుండా చూడాలి. వర్షాకాలలో ఆ పరిసరాలను ఉత్సవాలు ముగిసిన వెంటనే శుభ్రం చేయించడంలో నిర్వాహకులు శ్రద్ధవహించాలి.







బుజ్జి గణపతి బొమ్మల తయారీలో మహిళ



వినాయక విగ్రహానికి వర్ణాలద్దుతూ..

భూగర్భ జలాలు తగ్గిపోయాయి

- మహబూబ్‌పీరా, వి.రాజుపాలెం

పెన్నానదిలో భూగర్భజలాలు పూర్తిగా తగ్గిపోవడంతో ఏడాదిలో ఒక్కసారి మాత్రమే వేరుశనగ పైరు సాగు చేస్తున్నాం. కుందూ-పెన్నా కాలువ త్వరగా నిర్మించాలి. ఆ నీటికోసం ఎదురుచూస్తున్నాము. బంగారం లాంటి భూముల్లో ఒక్క పంట సాగు చేస్తున్నాం. ఈ నీళ్లలో కూడా ఫ్లోరైడ్ ఉంది.





కుందూ - పెన్నా కాలువ త్వరగా నిర్మించాలి


శివప్రసాద్, వి.రాజుపాలెం

ప్రొద్దుటూరు వద్ద నిర్మిస్తున్న కుందూ-పెన్నా కాలువను ప్రభుత్వం త్వరగా నిర్మించాలి. సాగునీరు లభించక ఒక పైరు సాగు చేస్తున్నాం. వ్యవసాయ ఫిల్టర్లకు అరకొరగా నీరు వస్తున్నాయి. పెన్నా మళ్లీ జీవనదిలా ప్రవహించాలి.

ప్రకృతి పగ.. రైతన్నకు సెగ

వర్షాభావంతో ఎడారిలా పెన్నానది

కుందూ-పెన్నా కాలువ కోసం రైతన్నల ఎదురుచూపు



చాపాడు

వర్షాలు కురవక నీరులేక బోసిపోయిన పెన్నా నది

పక్షుల కిలకిలరావాలు, గలగలా పారే నదీ జలాల సవ్వడులు కనుమరుగయ్యాయి. ఒకప్పుడు పెన్నాతీరంలో పుష్కలంగా నీరు లభ్యం కావడంతో రకరకాల పశుపక్ష్యాదులు కనువిందు చేసేవి. ప్రస్తుతం నది పూర్తిస్థాయిలో ఎండిపోవడంతో తాగేందుకు గుక్కెడు నీరు లేక పక్షులు సైతం ఈ ప్రాంతం నుంచి వలస వెళ్లాయి. సాగునీరు భారీగా లభ్యమవుతుండడంతో నిత్యం పంటలతో కళకళలాడిన పొలాలు నేడు బీళ్లుగా దర్శనమిస్తున్నాయి. ఇక పశువుల పరిస్థితి చెప్పనవసరం లేదు. గతంలో పెన్నానది జీవనదిలా ప్రవహిస్తూ నది తీరం ఆహ్లాదకరమైన వాతావరణం కనిపించేది. నదిలో పుష్కలంగా చేపలు చిందులు వేస్తుండేవి. నదీ తీరం వెంట చెట్లు పచ్చగా కనిపించేవి. చాపాడు, కమలాపురం, ప్రొద్దుటూరు మండలంలోని గ్రామాలు ఈ నది తీరం వెంబడి ఉన్నాయి. కానీ నేడు వర్షాభావంతో పెన్నానదిలో నీరు లేకపోవడం, కొంతమంది స్వార్థంకోసం పచ్చని చెట్లను నరికి వేయడంతో పెన్నానది క్రమేణా ఎడారిగా మారింది. వర్షాభావంతో నదిలోకి నీరు రావడం లేదు. ఈ గ్రామాల ప్రజలకు పెన్నానది ప్రధాన జలవనరు. వర్షాకాలంలో పైతట్టు రేగడిప్రాంతంలోనూ, స్థానికం గా కురిసిన వర్షపునీరు వంకల ద్వారా నదిలోకి ప్రవహిస్తాయి. ఆ నీరే రైతులను ఆదుకుంటున్నాయి. ఈ మధ్య కాలంలోపైతట్టు ప్రాంతాల నుంచి పుష్కలంగా నీరు వచ్చిన దాఖలాలు లేవు. నదిలో భూగర్భజలాలు తగ్గిపోయి నేడు 60 అడుగుల లోతులో నీరు లభిస్తున్నాయి. దీంతో రైతులు పంటలు సాగు చేసేందుకు సాగునీరు, తాగునీటికి కటకటమనే పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. భూగర్భజలాలు లోతుకు పోవడంతో ఫ్లోరైడ్ నీరు వస్తున్నాయని గ్రామ ప్రజలు తెలిపారు. నదిలోని ఇసుకను ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా తరలించడంతో నది గర్భంలో పెద్ద గుంతలు ఏర్పడి ప్రస్తుతం పెన్నానది చూసేందుకు ఎడారిలా కనిపిస్తుంది. ఏ ఒక్క అధికారి పెన్నానది పరిరక్షణకు చర్యలు తీసుకోవడం లేదు.

ప్రొద్దుటూరు పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వం చేపడుతున్న కుందూ పెన్నా కాలువ నిర్మాణం పూర్తికావాలని ఇక్కడి రైతులు ఎదురుచూస్తున్నారు. కాలువ నిర్మాణం పనులు ఆలస్యంగా జరుగుతుండడంతో రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



గోపవరంలో నిర్మించిన స్వాగత ఆర్చ్

మొల్ల విగ్రహం

హరితా రెస్టారెంట్‌ను వాడుకలోకి తేవాలి

-గోపవరం ప్రభాకర్‌రెడ్డి, టీడీపీ నాయకుడు

మొల్లపేరుతో ఈ ప్రాంతంలో ఏర్పాటుచేసిన హరిత రెస్టారెంట్‌ను వాడుకలోకి తేవాలి. జిల్లా నుంచి రాష్ట్ర రాజధాని అమరావతికి ఈ ప్రాంతం గుండానే వెళుతున్న కారణంగా ఎంతో మంది ప్రయాణికులు ఇందులో సేదతీరే అవకాశం ఉంది.



రామాయణ తొలి తెలుగు రచనా భారతి

మొల్లకు దక్కని గౌరవ హారతి

పర్యాటకానికి మంగళహారతి

గోపవరం

రామాయణ తొలి తెలుగు కవయిత్రి మొల్ల పేరుతో గోపవరం మండలంలో ఐదేళ్ల క్రితం పర్యాటక కేంద్రం ప్రారంభమైంది. ఇందుకోసం ప్రభుత్వం రూ.1.17 కోట్లు నిధులు మంజూరు చేసింది. మొల్ల ఆరాధించిన శ్రీకంఠమల్లేశ్వర ఆలయ నిర్మాణం, పర్యాటక కేంద్రం, శ్రీనివాసపురం వద్ద ఆర్చి, మొల్ల విగ్రహం, మొల్ల ధ్యానమందిరం నిర్మించాలని అప్పట్లో అధికారుల ప్రతిపాదన. అయితే తదనంతరం ఇవేమీ లేకుండా మొల్ల పర్యాటక కేంద్రం పేరుతో హరిత రెస్టారెంట్ హోటల్‌ను నిర్మించి, శ్రీనివాసపురం వద్ద ఒక్క ఆర్చిని ఏర్పాటుచేసి, గోపవరంలో శ్రీకంఠమల్లేశ్వర ఆలయ ప్రాంగణానికి ప్రహరీ నిర్మించి వదిలేశారు. కొంతకాలం హరితా రెస్టారెంట్ జరిగినప్పటికీ సంవత్సరకాలం నుంచి దీనిని కూడా మూసివేశారు. దీంతో పర్యాటకానికి మంగళం పాడినట్లయింది. మొల్ల ఈ ప్రాంతవాసి అని, ఆనవాళ్లతో సహా నిరూపించేందుకు విద్వాన్ గానుగపెంట హనుమంతరావు చేసిన కృషి అంతా ఇంతా కాదు. మొల్ల పర్యాటక కేంద్రం వస్తుందన్న ఈ ప్రాంతవాసుల సంతోషం మూడునాళ్ల ముచ్చటే అయింది. మొల్ల పర్యాటక కేంద్రం పేరుతో నిర్మించిన హరిత రెస్టారెంట్‌ను సర్వాంగసుందరంగా తీర్చిదిద్ది మూడు హట్‌లు పెద్ద హోటల్ నిర్మించినప్పటికీ ఇది ఎంతోకాలం నిల్వలేదు. దీనికి ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న భాస్కర్ అనే వ్యక్తి వేసవిలో చెట్లను కాపాడుకుంటూ ఈ ప్రాంతంలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా నెట్టుకొస్తున్నాడు. ఇన్ని నిధులు ఖర్చుపెట్టి చేసిన ప్రయత్నం వృథాగానే పోతుందని చెప్పాలి. అమరావతికి ఈ ప్రాంతం ద్వారానే వెళ్లాల్సి వస్తుంది కాబట్టి దీనిని మరలా వాడుకలోకి తెస్తే బాగుంటుందని ఈ ప్రాంతవాసులు కోరుతున్నారు. రామాయణ తొలి తెలుగుకవయిత్రి మొల్ల ఈ ప్రాంతంవాసి అని చెప్పుకునేందుకు గర్వంగా ఉన్నప్పటికీ, ఆమె పేరుతో ఏర్పాటుచేసిన పర్యాటక కేంద్రాన్ని అటు ప్రభుత్వంకానీ, ఇటు ప్రైవేటు వ్యక్తుల ద్వారానైనా కొనసాగించేలా చర్యలు చేపట్టాలని ఈ ప్రాంతవాసులు, నేతలు, అధికారులు కోరుతున్నారు.

మొల్ల గోపవరంగా ఏర్పాటు చేయాలి

శ్రీనివాసులు, గోపవరం.

తొలి తెలుగు రామాయణ కవయిత్రి మొల్ల గోపవరం గ్రామంలో నివసించినట్లు ఆధారాలున్నాయి. గోపవరాన్ని మొల్ల గోపవరంగా మార్చాలని అప్పటి కలెక్టర్ క్రిష్ణబాబు దృష్టికి తీసుకువెళ్లడం, తదనంతరం అది మరుగున పడింది. ఇప్పటికైనా గోపవరాన్ని మొల్ల గోపవరంగా మార్చేందుకు అధికారులు చర్యలు చేపట్టాలి.



ఆర్చీతో సరిపెట్టారు

రవీంద్రనాయుడు, శ్రీనివాసపురం

మొల్ల పర్యాటక కేంద్రాన్ని ఎంతో సుందరంగా తీర్చిదిద్దుతారనుకుంటే శ్రీనివాసపురం వద్ద ఒక ఆర్చీని ఏర్పాటుచేసి చేతులు దులుపుకున్నారు. మొల్ల ఈ ప్రాంతవాసి కావడం గర్వకారణం. మొల్ల పర్యాటక కేంద్రాన్ని మరింత అభివృద్ధి చేసి వాడుకలోకి తీసుకురావాలి.





గోపవరంలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హరితా రెస్టారెంట్ మూసివేసిన చిత్రం

India's largest trade partner?

Current Affairs & GK

1. Justice Deepak Mishra, 45th Chief Justice of India, will assume office on…..
1) 27 August 2017 2) 28 August 2017
3) 29 August 2017 4) 30 August 2017
5) 31 August 2017

2. Who is the President of Kenya re-elected for second term in the August 2017 general elections?
1) Uhuru Kenyatta
2) Muhammadu Buhari 3) Jacob Zuma
4) Robert Mugabe 5) None of these

3. Ruth Pfau, popularly known as Pakistan's Mother Teresa has passed away. She hailed from which country?
1) Switzerland 2) South Sudan
3) South Africa 4) Saudi Arabia
5) Germany

4. Name the countries for first time are going to conduct Indra tri-services exercise, involving their armies, navies and the air forces in October 2017 to further ramp up military ties?
1) India and USA 2) India and UK
3) India and Russia 4) India and China
5) India and Japan

5. Usain Bolt announced retirement to athletics recently. He is widely considered to be the greatest sprinter of all time. He belongs to ……
1) Jamaica 2) Kenya 3) Zimbabwe
4) Brazil 5) None of these

6. Who was served as the Returning Officer for the 15th Presidential election held on 17 July 2017?
1) Anoop Mishra 2) Shumsher K. Sheriff
3) Hamid Ansari 4) Sumitra Mahajan
5) None of the above

7. Which of the following lines forms border between North Korea and South Korea?
1) 18th Parallel north
2) 28th Parallel north
3) 38th Parallel north
4) 48th Parallel north
5) None of the above

8. Which of the following statements correct regarding Asian Infrastructure Investment Bank (AIIB)?
1) AIIB started operation after the agreement entered into force on 25 December 2015 and opened for business on 16 January 2016.
2) The Headquarters of AIIB is in Beijing, China.
3) Jin Liqun (China) is currently President of AIIB.
4) AIIB is an multilateral development bank that aims to support the building of infrastructure in the Asia-Pacific region.
5) All of the above

9. Which of the following bank has introduced biometric attendance in the place of the existing system of signing attendance in the attendance register?
1) State Bank of India
2) Punjab National Bank
3) Corporation Bank
4) Bank of India 5) None of these

10. The Senior IAS officer from Gujarat S. Aparna is appointed as Executive Director of the …….
1) World Bank
2) International Monetary Fund
3) World Trade Organisation
4) SAARC 5) None of these

11. Who defeated China's Zulpikar Maimaitiali in the unified WBO Asia Pacific and Oriental Super Middle weight title?
1) Vijender Singh 2) Manoj Kumar
3) Jitender Kumar 4) Gurcharan Singh



A. Ravi Prakash Reddy
Senior Faculty

5) None of these

12. Match the following?

Author	Book
A. Y.V.Reddy	(i) A Life in Science
B. C.N.R.Rao	(ii) Advice and Descent : My Life in Public Service
C. Arundhati Roy	(iii) Matoshree
D. Sumitra Mahajan	(iv) The Ministry of Utmost Happiness

	A	B	C	D
1)	(i)	(ii)	(iii)	(iv)
2)	(iv)	(iii)	(ii)	(i)
3)	(i)	(iii)	(ii)	(iv)
4)	(ii)	(i)	(iv)	(iii)
5)	(iv)	(i)	(iii)	(ii)

13. The 75th anniversary of the Quit India Movement was observed across the country on ……
1) 7th August 2017 2) 8th August 2017

FOR ALL COMPETITIVE EXAMS

3) 9th August 2017 4) 10th August 2017
5) None of these

14. The Eighth Mekong-Ganga Cooperation Ministerial Meeting (8th MGCMM) was held on 7 August 2017 in..
1) Manila, Philippines
2) Bangkok, Thailand 3) Hanoi, Vietnam
4) Phnom Penh, Cambodia
5) None of these

15. Find the Arundhati Roy's first novel?
1) The God of Small Things
2) The End of Imagination
3) The Cost of Living
4) The Greater Common Good
5) The Algebra of Infinite Justice

16. Usain Bolt, greatest sprinter, belongs to …..
1) South Africa 2) South Sudan
3) South Korea 4) Sierra Leone
5) None of these

17. World's largest Crude Oil importer?
1) China 2) USA 3) India 4) Japan
5) None of these

18. World's largest Crude Oil exporter?
1) Saudi Arabia 2) Russia 3) Iraq
4) Canada 5) None of these

19. India's largest trade partner?
1) China 2) USA 3) UAE
4) Saudi Arabia 5) None of these

20. NABARD has conferred the 'best performance award' for 2016-17 to which regional rural bank?
1) Andhra Pragathi Grameena Bank
2) Karnataka Vikas Grameena Bank
3) Telangana Grameena Bank
4) Kaveri Grameena Bank
5) None of these

21. Who is the author of book "The Adivasi Will Not Dance"?
1) Arundhati Roy
2) Hansda Sowvendra Shekhar
3) Chetan Bhagat 4) Amitav Ghosh
5) None of these

22. Which state has the highest number of elephants, as per the Elephant census report 2017, released by the Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) Karnataka 2) Assam 3) Kerala
4) Tamil Nadu 5) None of these

23. Who is the Union Minister for Environment, Forests and Climate Change?
1) Suresh Prabhu 2) Prakash Javadekar
3) Harsh Vardhan
4) Thawar Chand Gehlot
5) Radha Mohan Singh

24. India's Elephant population as per Elephant Census 2017 released by Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) 27,312 2) 37,312 3) 47,312
4) 57,312 5) None of these

25. What is the nation wide campaign to protect elephants, launched by Union Ministry of Environment and Forests on the occasion of World Elephant Day observed on 12th August 2017?
1) Project Elephant
2) Project Heritage Animal
3) Project Gaja Raja 4) Gaj Yatra
5) None of these

26. Which of the following is the India's largest Regional Rural Bank (RRB)?
1) Andhra Pragathi Grameena Bank
2) Prathama Bank
3) Allahabad UP Gramin Bank
4) Maharashtra Gramin Bank
5) Kerala Gramin Bank

27. Mercosur is a sub-regional bloc between countries of which of the following continents?
1) North America
2) South America
3) Africa 4) Asia 5) None of these

28. McMohan Line represents boundary between which following two countries?
1) India and Afghanistan
2) India and Pakistan 3) India and China
4) India and Bangladesh 5) None of these

29. Which company occupies No.1 position in Fortune Global 500 list 2017, which ranks companies by their revenues in 2016?
1) Walmart 2) State Grid
3) Sinopec Group
4) China National Petroleum
5) Toyota Motors

30. How many Indian companies listed in Fortune Global 500 companies list?
1) 6 2) 7 3) 8 4) 9 5) None of these

31. SBI's rank in the Fortune Global 500 companies list?
1) 117 2) 217 3) 317 4) 417
5) None of these

32. Match the following?

Company	Country
A. Toyota Motors	(i) USA
B. Berkshire Hathaway	(ii) Germany
C. Volkswagen	(iii) South Korea
D. Samsung Electronics	(iv) France
E. AXA	(v) Japan

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(iii)	(iv)	(ii)	(i)	(v)
3)	(iv)	(iii)	(i)	(ii)	(v)
4)	(i)	(ii)	(iii)	(iv)	(v)
5)	(v)	(i)	(ii)	(iii)	(iv)

33. First bank to introduce ATM in India was HSBC in…
1) 1957 2) 1967 3) 1977 4) 1987
5) None of these

Answers

Answers					
			16) 5	22) 1	28) 3
			17) 1	23) 3	29) 1
1) 2	6) 1	11) 1	18) 1	24) 1	30) 2
2) 1	7) 3	12) 4	19) 1	25) 4	31) 2
3) 5	8) 5	13) 3	20) 2	26) 5	32) 5
4) 3	9) 2	14) 1	21) 2	27) 2	33) 4
5) 1	10) 1	15) 1			

Jobs ఉద్యోగాలు

బిఇసిఐఎల్

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ (బిఇసిఐఎల్) - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 42
- **కంటెంట్ ఆడిటర్**

ఖాళీలు: 1
అర్హత: పీజీ డిప్లొమా(జర్నలిజం/ మాస్ కమ్యూనికేషన్) + విజువల్ మీడియా లేదా న్యూస్ ఏజెన్సీ(ఎఎన్ఐ/ పిటిఐ/ యుఎన్ఐ)ల్లో మూడేళ్ల అనుభవం ఉండాలి. లేదా న్యూస్ ఎడిటర్/ డిప్యూటీ డైరెక్టర్ (న్యూస్) గా పనిచేసి రిటైర్ అయి ఉండాలి.
- **సీనియర్ మానిటర్**

ఖాళీలు: 3
అర్హత: పీజీ డిప్లొమా ఇన్ జర్నలిజం ఉత్తీర్ణత + మీడియా / న్యూస్ ఏజెన్సీల్లో రెండేళ్ల అనుభవం ఉండాలి. లేదా న్యూస్ ఎడిటర్/ అసిస్టెంట్ డైరెక్టర్(న్యూస్) గా పనిచేసి రిటైర్ అయి ఉండాలి.
- **మానిటర్**

ఖాళీలు: 38
అర్హత: గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి. పీజీ డిప్లొమా(జర్నలిజం)/డిగ్రీ(జర్నలిజం / మాస్ కమ్యూనికేషన్) పూర్తిచేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
దరఖాస్తు ఫీజు: రూ.300
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.becil.com

సిఎస్ఐఆర్ నెట్

కౌన్సెల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్(సిఎస్ఐఆర్)- నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్(నెట్)కు ప్రకటన విడుదల చేసింది.
విభాగాలు: కెమికల్ సైన్సెస్/ ఎర్త్, అట్మాస్ఫియరిక్/ ఓషన్/ ప్లానెటరీ సైన్సెస్/ లైఫ్ సైన్సెస్/ మేథమెటికల్ సైన్సెస్/ ఫిజికల్ సైన్సెస్
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఎమ్మెస్సీ / తత్సమాన పరీక్ష/ ఇంటిగ్రేటెడ్ బిఎస్- ఎంఎస్/ నాలుగేళ్ల బిఇ/ బిటెక్/ బిఫార్మసీ/ ఎంబిబిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: జెఆర్ఎఫ్‌లకు జూలై 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. లెక్చరర్‌షిప్‌నకు వయోపరిమితి నిబంధన లేదు.
సిఎస్ఐఆర్ - యుజిసి టెస్ట్ జరిగే తేదీ: డిసెంబరు 17
పరీక్ష కేంద్రాలు: గుంటూరు, హైదరాబాద్
పరీక్ష ఫీజు: రూ.1000(ఒబిసిలకు రూ.500, ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది.)
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి
ఫీజు డిపాజిట్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
ఆన్‌లైన్ దరఖాస్తునకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 16
ఆన్‌లైన్ దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 23
వెబ్‌సైట్: www.csirhrdg.res.in

పీజెటిఎస్ఎయు

హైదరాబాద్, రాజేంద్ర నగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ (పీజెటిఎస్ఎయు)- **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 224
విభాగాలు: అగ్రికల్చర్ 186(6 పోస్టులను లైబ్రరీ సైన్స్‌కు కేటాయించారు), అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ 22, హోం సైన్స్ 16
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 29
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?

విద్యుత్

1. విద్యుత్ ప్రవాహం ------
ఎ) సదిశ రాశి బి) అదిశ రాశి
సి) ఎ, బి డి) ఎ, బి లు కావు

2. ఓం, వెబ్ ఓంల మధ్య సంబంధం?
ఎ) $1\ \Omega = 10^{10}\ ab\Omega$ బి) $1\ \Omega = 10^{8}\ ab\Omega$
సి) $1\ \Omega = 10^{9}\ ab\Omega$ డి) $1\ \Omega = 10^{7}\ ab\Omega$

3. మూడు నిరోధాలను శ్రేణిలో కలిపితే ఫలిత నిరోధం R_1, సమాంతరంగా కలిపితే ఫలిత నిరోధం R_2 అయితే R_1 / R_2 విలువ?
ఎ) 3 బి) 9 సి) 1/9 డి) 1/3

4. ఒక ఆదర్శ అమ్మీటర్ నిరోధం?
ఎ) సున్నా బి) అనంతం సి) 1000 Ω డి) 10 Ω

5. ఓం నియమం అనువర్తించకూడనిది?
ఎ) ఎసి వలయం
బి) అధిక ఉష్ణోగ్రత ఉన్న వాహకాలు
సి) వాహకాలు డి) అర్ధ వాహకాలు

6. ఒక నిరోధం పొడవును రెట్టింపు చేస్తే నిరోధం?
ఎ) సగమవుతుంది బి) రెట్టింపవుతుంది
సి) నాలుగోవంతవుతుంది డి) మారదు

7. ప్రామాణిక నిరోధాలు తయారుచేయడానికి వాడే పదార్థం?
ఎ) రాగి బి) కాన్‌స్టంటన్ సి) వెండి డి) టంగ్‌స్టన్

8. 1 KWH విలువ =
ఎ) 36×10^{5} J బి) 36×10^{5} ev
సి) 36×10^{6} J డి) 36×10^{3} J

9. వివిధ సంయోగాలతో రెండు ఫలిత నిరోధాలు 18 Ω, 4 Ω . అయితే ఆ నిరోధాలు Ω లలో
ఎ) 9, 9 బి) 11, 7 సి) 6, 12 డి) 10, 8

10. ఒక వాహకం ద్వారా 0.5 ఆంపియర్ విద్యుత్ ప్రవహిస్తుంది. అయితే ఒక నిముషంలో దాని ద్వారా ప్రవహించిన ఆవేశం?
ఎ) 3C బి) 0.3C సి) 33C డి) 30C

11. విద్యుత్ ప్రవాహం వల్ల అయస్కాంత ఫలితం కలుగుతుందని కనుగొన్నది?
ఎ) మాక్స్‌వెల్ బి) ఆయిర్‌స్టెడ్ సి) ఫెర్మి డి) ఫ్లెమింగ్

12. ప్రేరిత విద్యుచ్ఛాలక బలం దిశను తెలుసుకోవడానికి ఉపయోగించే నియమం?
ఎ) ఆంపియర్ ఎడమచేతి నిబంధన
బి) మాక్స్‌వెల్ నిబంధన
సి) ఫ్లెమింగ్ ఎడమచేతి నిబంధన
డి) ఫ్లెమింగ్ కుడి చేతి నిబంధన

13. స్వయం ప్రేరణ గుణకానికి, అన్యోన్య ప్రేరణ గుణకానికి ఎస్ఐ ప్రమాణాలు వరసగా?
ఎ) హెన్రీ, ఫారడ్ బి) ఫారడ్, ఫారడ్
సి) హెన్రీ, హెన్రీ డి) ఫారడ్ హెన్రీ

14. ఒక తీగచుట్ట నుంచి నిలువుగా వదలిన దండయస్కాంతం తీగచుట్టలో నుంచి కిందికి పడుతోంది. దాని త్వరణం?
ఎ) g కంటే ఎక్కువ బి) g కంటే తక్కువ
సి) g కి సమానం డి) పైవేవీ కావు

15. పాస్ఫర్ - బ్రాంజ్ ధర్మం?
ఎ) యంగ్ గుణకం ఎక్కువ, ధృఢతా గుణకం తక్కువ
బి) యంగ్ గుణకం తక్కువ, ధృఢతా గుణకం ఎక్కువ
సి) యంగ్ గుణకం ఎక్కువ, ధృఢతా గుణకం ఎక్కువ
డి) యంగ్ గుణకం తక్కువ, ధృఢతా గుణకం తక్కువ

16. ఫ్యూజ్ వైర్ ముఖ్య ధర్మాలు
ఎ) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
బి) ఎక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
సి) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
డి) ఎక్కువ నిరోధం, ఎక్కువ ద్రవీభవన స్థానం

17. 'గాస్' కు సమానమైన విలువ?
ఎ) 10^{4} T బి) 10^{3} T సి) 10^{2} T డి) 10T

18. రెండు ఎలక్ట్రానిక్ పుంజాలు సమాంతరంగా ఒకే దిశలో ఉన్నాయి. అవి
ఎ) వికర్షించుకొంటాయి బి) ఆకర్షించుకొంటాయి
సి) వాటి వేగాలు తగ్గుతాయి
డి) ఎటువంటి అన్యోన్య ప్రభావం ఉండదు

19. అయస్కాంత అభివాహంలో మార్పు ఆగిపోయినపుడు ప్రేరిత విద్యుచ్ఛాలక బలం?
ఎ) తగ్గుతుంది బి) స్థిరం
సి) శూన్యం డి) పెరుగుతుంది

20. సమాంతరంగా షంట్ నిరోధాన్ని కలిపిన గాల్వనోమీటర్‌ను వలయంలో శ్రేణిలో కలిపితే ఆ అమరిక పేరు?
ఎ) వోల్టుమీటరు బి) అమ్మీటరు
సి) మల్టిమీటరు డి) ఓం మీటరు

21. B, H, I ల సంబంధం?
ఎ) $B = u_0 H$
బి) $B = u_0 (H + I)$
సి) $B = u_0 I + H$ డి) $B = uH$

22. కండెన్సర్ పలకల మధ్య నిరోధకాన్ని ఉంచితే స్థితి శక్తి?
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) మారుతుంది.


23. ఒక కండెన్సర్‌లో నిలువ ఉండే శక్తి?
ఎ) QV బి) QC / 2 సి) QV/2 డి) 1/2 CV/2

24. సబ్బు బుడగను ఆవేశ పరిస్తే?
ఎ) వ్యాకోచిస్తుంది బి) సంకోచిస్తుంది
సి) పేలిపోతుంది
డి) ఎటువంటి మార్పునకు లోను కాదు



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్



25. ఎలక్ట్రాన్ల శక్తిని పెంచాలి అంటే వాటిని -------
ఎ) బాగా ఎత్తునుంచి కిందికి పడవేయాలి
బి) సీసం దిమ్మె ద్వారా పంపాలి
సి) విద్యుత్ పొటెన్షియల్ ద్వారా ప్రయాణం చేయించాలి
డి) అధికంగా వేడిచేయాలి.

26. ఒక వస్తువు ఆవేశానికి, పొటెన్షియల్‌కు గల నిష్పత్తి?
ఎ) వాహకత్వం బి) కెపాసిటెన్స్
సి) ప్రేరకత్వం డి) నిరోధం

27. ఒక సర్పిలాకారపు స్ప్రింగ్ ద్వారా ఏకముఖ విద్యుత్ ప్రవాహాన్ని పంపారు. ఆ స్ప్రింగ్ -----
ఎ) సాగుతుంది బి) గుండ్రంగా తిరుగుతుంది
సి) సంకోచిస్తుంది డి) ఏదీకాదు

28. 100 w, 200V బల్బు నిరోధం ------
ఎ) 200 Ω బి) 100Ω సి) 150Ω డి) 400Ω

29. మానవుని నిరోధం సుమారు -------
ఎ) $10^{2}\ \Omega$ బి) $10^{4}\ \Omega$ సి) $10^{5}\ \Omega$ డి) $10^{6}\ \Omega$

30. ఒక అర్థ వాహకం ఉష్ణోగ్రతను పెంచినపుడు దాని నిరోధం
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) పైవేవీ కాదు

31. 3Ω నిరోధం గల తీగను మూడు సమాన భాగాలుగా కత్తిరించారు. ఆ తరవాత ఈ మూడు భాగాలను వాటి చివరలు కలిసేటట్లు ముడిపెట్టారు. ఈ అనుసంధాన నిరోధం?
ఎ) 3 Ω బి) 1/3 Ω సి) 2/3 Ω డి) 1Ω

32. శక్మాంతరాన్ని ------తో కొలుస్తారు?
ఎ) అమ్మీటర్ బి) గాల్వనా మీటర్
సి) ఓల్టు మీటర్ డి) కెపాసిటర్

33. మేఘాలలోకి గాలి పటాలను ఎగురవేసి అవి విద్యుదావేశంతో ఉంటాయని నిరూపించిన శాస్త్రవేత్త--------
ఎ) ఆంపియర్ బి) ఆయిర్‌స్టెడ్
సి) ఫ్లెమింగ్ డి) ఫ్రాంక్లిన్

34. రేడియో, టార్చిలైట్, టేపు రికార్డర్లలో ఉపయోగించే ప్రాథమిక ఘటం?
ఎ) వోల్టా ఘటం బి) అనార్ద్ర ఘటం
సి) లెక్లాంచి ఘటం డి) బైక్రోమేట్ ఘటం

35. టెలిగ్రాఫ్‌ల్లో ఉపయోగించే కోడ్?
ఎ) పిన్ బి) BCD సి) మోర్స్ డి) టెలి

36. ఎలక్ట్రిక్ బల్బుల్లో నింపే వాయువు?
ఎ) హైడ్రోజన్ బి) ఆర్గాన్
సి) ఆక్సిజన్ డి) నైట్రోజన్

37. కరెంట్ ప్రయాణించడానికి అది ఏ మార్గాన్ని ఎంచుకొంటుంది?
ఎ) గరిష్ఠ నిరోధం బి) మధ్యస్థ
సి) కనిష్ఠ నిరోధం డి) పైవేవీ కాదు

38. షార్ట్ సర్క్యూట్ అయినపుడు వలయంలో కరెంట్?
ఎ) పెరుగుతుంది బి) స్థిరంగా ఉంటుంది
సి) తగ్గుతుంది డి) చెప్పలేం

39. విశిష్ట నిరోధానికి ప్రమాణం?
ఎ) ఓం/ మీటర్ బి) మో/ మీటర్
సి) ఓం మీటర్ డి) మీటర్ / మో

40. బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?
ఎ) నిక్రోం బి) టంగ్‌స్టన్
సి) మాంగనీస్ డి) క్రోమియం

41. విద్యుత్ప్రవాహం వల్ల ఉష్ణ ఫలిత అనువర్తనం?
ఎ) విద్యుత్ - ఇస్త్రీ పెట్టె బి) ఇమ్మర్షన్ హీటర్
సి) ఎలక్ట్రిక్ స్టౌ డి) పైవన్నీ

42. విద్యుత్ పని w, కరెంట్ i, నిరోధం R, కాలం t ల మధ్య సంబంధం?
ఎ) $w = iRt$ బి) $w = i^2 R/t$
సి) $w = i^2 Rt$ డి) $w = i^2 t/R$

43. ఒక విద్యుత్ సాధనం వాటేజ్(P)ను తెలిపే సమీకరణం?
ఎ) $p = vi$ బి) $p = v^2/R$
సి) $p = i^2 R$ డి) పైవన్నీ

44. ఇళ్లలోకి సరఫరా చేసే విద్యుత్ పొటెన్షియల్ భేదం?
ఎ) 220v బి) 130v సి) 240v డి) 180v

45. నిత్య జీవితంలో విద్యుత్ శక్తిని కొలిచేందుకు ఉపయోగించే పెద్ద ప్రమాణం
ఎ) వాట్ - గంట బి) కిలోవాట్ - గంట
సి) వాట్ - సెకను డి) జౌల్ / సెకను

46. విద్యుత్ ప్రవాహం వల్ల ఉత్పత్తి అయ్యే ఉష్ణరాశిని కొలిచే సూత్రం?
ఎ) Q = mst బి) Q = ms/t
సి) Q = m/st డి) Q = ms

47. విద్యుత్ రసాయన తుల్యాంకానికి ప్రమాణాలు?
ఎ) గ్రామ్/ కూలూమ్ బి) గ్రామ్ కూలూమ్
సి) కూలూమ్/ గ్రాం డి) గ్రామ్ / ఆంపియర్

48. విద్యుద్విశ్లేషణం వల్ల కాపర్ సల్ఫేట్ ద్రావణం గాఢత-----
ఎ) పెరుగుతుంది బి) మారదు సి) తగ్గుతుంది
డి) పెరిగి తగ్గుతుంది

49. విద్యుత్ప్రవాహం వల్ల ఏదైనా బిందువు వద్ద ఏర్పడిన అయస్కాంత క్షేత్ర (B) దిశ ఆ బిందువు వద్ద గీసిన ------- దిశలో ఉంటుంది.
ఎ) అభిలంబ రేఖ బి) సరళరేఖ
సి) స్పర్శ రేఖ డి) ఏదీకాదు

50. ప్రాంతీయ ట్రాన్స్‌ఫార్మర్లు------
ఎ) స్టెప్ అప్ ట్రాన్స్‌ఫార్మర్
బి) స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
సి) స్టెప్ అప్, స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
డి) ఏదీ కాదు

సమాధానాలు

1) బి	9) సి	17) ఎ	25) సి	34) బి	43) డి
2) సి	10) డి	18) బి	26) బి	35) సి	44) సి
3) బి	11) బి	19) సి	27) సి	36) బి	45) బి
4) ఎ	12) డి	20) బి	28) డి	37) సి	46) ఎ
5) డి	13) సి	21) బి	29) సి	38) ఎ	47) ఎ
6) బి	14) బి	22) బి	30) బి	39) సి	48) బి
7) బి	15) ఎ	23) ఎ	31) బి	40) బి	49) సి
8) ఎ	16) బి	24) ఎ	32) సి	41) డి	50) బి
			33) డి	42) సి	

ఉద్యోగాలు

డిఎంఇ

ఆంధ్రప్రదేశ్‌లోని డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ) - **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 198
విభాగాలు: అనాటమీ/ ఫిజియాలజీ/ ఫార్మకాలజీ/ మైక్రోబయాలజీ/ ఎమర్జెన్సీ మెడిసిన్/ ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్
అర్హత: (ఎమ్మెస్/ ఎండి)(అనాటమి)/ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (మెడికల్ అనాటమీ) + పిహెచ్‌డి(మెడికల్ అనాటమీ)/ (ఎమ్మెస్సీ + డిఎస్సీ)(మెడికల్ అనాటమీ)/ ఎండి(ఫిజియాలజీ)/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (ఫిజియాలజీ)/ (ఎమ్మెస్సీ+ పిహెచ్‌డి)(మెడికల్ ఫిజియాలజీ)/ ఎండి(బయోటెక్నాలజీ/ మైక్రో బయాలజీ/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ(బ్యాక్టీరియాలజీ/ మెడికల్ బ్యాక్టీరియాలజీ) + పిహెచ్‌డి(మెడికల్ బ్యాక్టీరియాలజీ) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: జూలై 1 నాటికి 40 ఏళ్లు మించరాదు
ఎంపిక: అకడమిక్ మెరిట్ లిస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1000
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా కానీ పర్సనల్‌గా గానీ కింది చిరునామాకు పంపుకోవాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
చిరునామా: Director of Medical Education, AP, Vijayawada
వెబ్‌సైట్: www.dme.ap.nic.in

అడ్మిషన్స్

టాటా మెమోరియల్ హాస్పిటల్

టాటా మెమోరియల్ హాస్పిటల్ - కేన్సర్ పేషెంట్లకు క్లినికల్ కేర్ & సైకో సోషల్ కేర్ అందించేందుకు ఉద్దేశించిన **'పేషెంట్ నేవిగేటర్ సర్టిఫికెట్ కోర్స్**'కు దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు కాల వ్యవధి: ఆరునెలలు
కోర్సు ఫీజు: రూ.18,000
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: https://tmc.gov.in

యూనివర్సిటీ ఆఫ్ లక్నో

యూనివర్సిటీ ఆఫ్ లక్నో - **ఎంబిఏ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
కోర్సు విభాగాలు: ఫైనాన్స్ & కంట్రోల్/ హెచ్ఆర్& ఐఆర్/ ఇంటర్నేషనల్ బిజినెస్/ మార్కెటింగ్
అర్హత: 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణ.
ఎంపిక: క్యాట్ 2017 స్కోరు ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా క్యాట్ 2017కు దరఖాస్తు చేసుకొని ఆ తరవాత లక్నో యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవాలి.
క్యాట్ రిజిస్ట్రేషన్: సెప్టెంబరు 20 వరకు
క్యాట్ 2017 ఎగ్జామ్: నవంబరు 26
యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరు తేదీ: 2018 జనవరి 31
వెబ్‌సైట్: www.lkouniv.ac.in

ఐఐటిబి - మోనాష్

ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటిబి), ఆస్ట్రేలియా మెల్‌బోర్న్‌లోని మోనాష్ యూనివర్సిటీ ఉమ్మడిగా నిర్వహిస్తున్న 'ఐఐటిబి - మోనాష్ రీసెర్చ్ అకాడమీ - **పిహెచ్‌డి ప్రోగ్రామ్**'నకు దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: సైన్స్/ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్/ ఐటి/ ఇంజనీరింగ్/ హ్యూమానిటీస్/ సోషల్ సైన్సెస్/ డిజైన్ / మేథమెటిక్స్
అర్హత: ఫస్టు క్లాస్ మార్కులతో పీజీ/ బిఎస్సీ/ బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి. గేట్/ జిఆర్ఇ/ సిఎస్ఐఆర్- నెట్ / జామ్ ఎగ్జామ్స్‌లో అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.iitbmonash.org

ఫిజికల్ సైన్స్ టీచర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

పెనగలూరు : మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో తాత్కాలిక ప్రాతిపదికన విద్యార్థులకు ఫిజికల్ సైన్స్ బోధించేందుకు బీఈడీ పూర్తి చేసిన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కేజీబీవీ ఎస్‌వో ఎం. సుచరిత, ఎంఈవో శ్రీనివాసులు తెలిపారు. నెలకు 7500 రూపాయల గౌరవ వేతనంతో పనిచేయాల్సి ఉందన్నారు. అ భ్యర్థులు ఈ నెల 22వ తేదీ సాయంత్రం 5గంటల లోపల ఎంఈవో కార్యాలయంలో కానీ కస్తూర్బా గాంధీ పాఠశాలలో కానీ తమ దరఖాస్తులను అందజేయాలని కోరారు.

గుర్రప్పపాళెం ఎస్టీకాలనీకి వెళ్లాలంటే నరకయాతన

రైల్వేకోడూరు : ప్రజాప్రతినిదులు మారినా, ప్రభుత్వాలు మారినా గుర్రప్పపాళెం ఎస్టీకాలనీకి వెళ్లాంటే గిరిజనులు నరకయాతన పడుతున్నారు. ఎన్నోఏళ్లుగా దారికోసం గిరిజనులు స్థానిక ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నపాలుచేసినా ఫలితాలులేవని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. గుర్రప్ప కాలనీవాసులు నిత్యం రైల్వేకోడూరుకు వస్తుంటారు. గిరిజనులు నానాతంటాలుపడుతున్నా ఎవరు పట్టించుకోవడంలేదని గిరిజనులు ఆందోళనవ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే... రైల్వేకోడూరు నుంచి, రెడ్డివారిపల్లె నుంచి గిరిజనకాలనీకి వెళ్లవచ్చు. రైల్వేకోడూరు గుంజననది ఒడ్డున వెలసిఉన్న వెంకయ్యస్వామి ఆలయం సమీపంలో నుంచి గిరిజనకాలనికి వెళ్లాల్సి ఉంది. కొంతదూరం వరకు సిమెంట్ రోడ్డునిర్మాణాలు వేసిఉన్నారు. అక్కడినుంచి గుంజననదిదాటుకుని వెళ్లాల్సిఉంది. గుర్రప్పపాళెంఎస్టీకాలని వాసులు వర్షాకాలంలో రెడ్డివారిపల్లె మీదుగా రావాల్సిఉంటుంది. నదిలో నీరు వచ్చినప్పుడు గిరిజనులు అష్టకష్టాలు పడుతున్నారు. ఎన్నికల సమయంలో మాత్రం నాయకులు ఓట్లకోసం వచ్చి హామీలు ఇస్తున్నారు. ఎన్నికలు అయినతర్వాత గిరిజనులను పట్టించుకోవడంలేదని గిరిజనులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గుర్రప్పపాళెం ఎస్టీకాలనికి వెళ్లేదారిలో నదివద్ద లోలెవల్‌బ్రిడ్జి ఏర్పాటు చేయాలని గిరిజనులు కోరినా ఇంతవరకు సమస్యను పరిష్కరించలేదు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు లోలెవల్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని గిరిజనులు కోరుతున్నారు.


గుర్రప్పపాళెం ఎస్టీకాలనికి నదిలోంచి వెళ్లేదారి దుస్థితి

అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కుపాదం


గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్న ఎస్సైలు వెంకటేశ్వర్లు, భక్తవత్సలంలు

రైల్వేకోడూరు : అంసాఘిక కార్యక్రమాలపై ఉక్కుపాదం కోడూరు పోలీసులు మోపుతున్నారు. గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. కోడూరు ప్రాంతంలో ఎర్రచందనం అక్రమరవాణా, పేకాట, మట్కా, బెట్టింగులు, దొంగతనాలు, ఏటీఎం దొంగతనాలు, వైట్‌కాలర్‌నేరాలు తదితరవాటిపై పోలీసులు ప్రత్యేకంగా దృష్టిసారించారు. ప్రధానంగా ఎర్రచందనం అక్రమరవాణాను అరికట్టడమే లక్ష్యంగా పోలీసులు పనిచేస్తున్నారు. ప్రభుత్వం ఎర్రచందనం దుంగలు అక్రమంగా వెళ్లకుండా ఉండాలని గట్టిగా చర్యలు తీసుకుంటున్నారు. పోలీసులు రాత్రివేళల్లో ఎర్రచందనం దుంగలపై దాడులు చేస్తున్నారు. గ్రామాల్లో ప్రజలు ఎర్రచందనం దుంగలు వ్యాపారం చేసేవ్యక్తుల గురించి సమాచారాలు ఇవ్వాలని ప్రజలను పోలీసులు కోరుతున్నారు. ఎలాంటి అంసాఘిక కార్యక్రమాలపై ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేస్తున్నారు. పట్టణంలో కూడా రాత్రి గస్తీలు చేస్తున్నారు. ప్రతి గ్రామంలో ప్రజలకు అవగాహనకల్పిస్తున్నారు. మట్కాఆడితే చర్యలుతప్పవని హెచ్చరించారు.

గ్రామీణ తపాల ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

ఆరోరోజుకు చేరుకున్న నిరవధిక సమ్మె

రైల్వేకోడూరు : గ్రామీణతపాల సేవకులను రెగ్యులర్ చేయాలని, జీతాలు పెంచాలని, 7వపే కమిషన్ వెంటనే అమలు చేయాలని కోడూరు జీడీఎస్ గ్రామీణ తపాల సేవకులు కురవవిశ్వనాధం, అంతటి ప్రభాకర్, పిచ్చిరాజు, పీ.ఇందిరలు డిమాండు చేశారు. సోమవారం ఆలిఇండియా గ్రామీణ డాక్‌సేవక్స్ యూనియన్ ఆధ్వర్యంలో పెద్దరాచపల్లె తపాల కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, నినాదాలు చేశారు. చేపట్టిన నిరవధికసమ్మె ఆరోవవరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమలేష్ చంద్ర కమిటీ ఏఐజీడీఎస్‌వీ సవరణలతో కూడిన సిఫార్సులను వెంటనే అమలు చేయాలని తపాలా ఉద్యోగులు డిమాండు చేశారు. జీడీఎస్ ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో జీడీఎస్ తపాలా ఉద్యోగులుగా 160 సంవత్సరాలుగా పనిచేస్తున్నా తక్కువవేతనాలు ఇచ్చి పనులు చేయించుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐజీడీఎస్‌వీ సూచించిన సవరణలతో సహా కమిటీ రిపోర్టు వెంటనే అమలు చేయాలని, జీడీఎస్‌లకు 8 గంటలపని కల్పించి రెగ్యులైజ్ చేయాలని, క్యాట్, డిల్లీ, మద్రాస్‌లకు తీ ర్పును అనుసరించి పెన్షన్ సౌకర్యం కల్పించాలని, టార్గెట్ పేరుతో జడీడీఎస్‌లను బలవంతంగా చేయడం మానసికంగా వేధించడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. డిమాండ్లు అమలు చేయకపోతే మాత్రం ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



రైల్వేకోడూరులో ర్యాలీనిర్వహిస్తున్న గ్రామీణతపాలసేవకులు

రాష్ట్ర ఏఎంవో ద్వారా టెలీకాన్ఫరెన్స్


టెలీకాన్ఫరెన్స్ ద్వారా సూచనలు, సలహాలు ఇస్తున్న రాష్ట్ర మానటరింగ్ అధికారి రాజ్యలక్ష్మీ

పెనగలూరు : సర్వశిక్షా అభియాన్ రాష్ట్ర అకడమిక్ మానటరింగ్ అధికారి ఎం.వి. రాజ్యలక్ష్మీ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులతో సోమవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎంఈవో శ్రీనివాసులు అధ్యక్షతన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు ఈ కార్యక్రమాన్ని తిలకించారు. ఈ సమావేశానికి హాజరైన ఉపాధ్యాయులకు తెలుగు, గణితం, ఈడీఎస్ పాఠ్యాంశాలలో విద్యార్థులకు బోదించే విధానాన్ని సులభతరంగా బోదించే విధానాలను ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీలు సి. బాదుషా, జి.సుజాత, శశికళ, నరసింహులు, శంకరయ్య, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మామిడిమొక్కలు తొలగించారంటూ ధర్నా


తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాచేస్తున్న గ్రామస్తులు

రైల్వేకోడూరు : మండలంలోని శెట్టిగుంట గ్రామపంచాయతీలోని రామాపురం కాలనికి చెందిన రుద్రసుబ్బమ్మ చెందిన పది సంవత్సరాలు వయస్సు ఉన్న 42 మామిడి చెట్లు పీకేయించి ట్రాక్టర్‌తో దున్నించారని సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడు కథనంమేరకు... 50 సంవత్సరాల క్రితం రామాపురం కాలనీ ఏర్పాటు చేసుకున్నారు. ఈకాలనీ ఏర్పాటు చేయడానికి శెట్టిగుంట గ్రామానికిచెందిన పసుపులేటి సినిమారామయ్య అనే కుటుంబం ఉచితంగా 80 శెంట్లభూమిని కాలనీకి ఇచ్చింది. అక్కడ కొందరు ప్రజలు గ్రామాన్ని ఏర్పాటు చేసుకున్నారు. తర్వాత 25 ఏళ్లకిందట గ్రామం ఎత్తిపోయింది. అక్కడ సదరుభూమిలో రుద్రసుబ్బమ్మ అనే మహిళ మామిడిచెట్లు నాటుకుంది. ఆమె స్వాధీన అనుభవంలోనే భూమి ఉందని గ్రామస్తులు పోలీసులకు తెలిపారు. తనకుచెందిన భూమిని శెట్టిగుంటకు చెందిన నీలకంఠయ్య రాత్రికిరాత్రే చదునుచేయించాడని ఆయనపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, బాధితులు పోలీసులను కోరారు. ఈమేరకు ఎస్సై భక్తవత్సలం మాట్లాడుతూ భూమి ఎవరిదని చట్టప్రకారం తెలుసుకుంటామని న్యాయం ఎవరివైపు ఉందనేది తేలుతుందని తెలిపారు. ఇచ్చిన ఫిర్యాదును సమగ్రంగా పరిశీలిస్తామని తెలిపారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. అధికారులకు వినతిపత్రం సమర్పించారు. శెట్టిగుంటలో భూములకు రక్షణకల్పించాలని, కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు.

నేటి నుంచి వెంకయ్యస్వామి ఆరాధనోత్సవాలు

పెనగలూరు : మండల కేంద్రంలోని నాగిరెడ్డిపల్లె సమీపాన గల భగవాన్ వెంకయ్యస్వామి సిదాశ్రమంలో ధర్మకర్త పెడమళ్ళ బుజ్జిరెడ్డిస్వామి అధ్యక్షతన నాలుగు రోజుల పాటు వెంకయ్యస్వామి ఆరాధనోత్సవాలు జరగనున్నాయని ఆయన తెలిపారు. ప్రతి రోజూ రెండు పూటలా రోజుకు 5వేల మంది భక్తుల చొప్పున అన్నదాన కార్యక్రమానికి ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. 22న మంగళవారం దేవాలయ ప్రాంగణంలో మందరం వెంకటసుబ్బారెడ్డి భక్తబృందం, ఇండ్లూరు భజన భక్తబృందం సభ్యులచే అన్నమయ్య కీర్తనలు ఆలపింపబడతాయని తెలిపారు. మధ్యాహ్నం నుంచి అన్నదాన కార్యక్రమం ప్రారంభమ వుతుం దన్నారు. 23న ఉదయం 10 గంటలకు భజన కార్యక్రమం, రాత్రి చెక్క భజన కార్యక్రమం జరుగుతుందన్నారు. అలాగే 24న చక్రంపేటకు చెందిన ఎ.బ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర భజన భక్తబృందంచే బ్రహ్మంగారి గీతాలతో పాటు అన్నమయ్య సంకీర్తనలు కూడా ఆలకింపబడతాయన్నారు. మండల ప్రజలు కార్యక్రమాల్లో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.


వెంకయ్యస్వామి మూలవిరాట్

ఎర్రకూలీలు న్యాయస్థానానికి తరలింపు

రైల్వేకోడూరు : ఎర్రకూలీలను సోమవారం కోడూరు న్యాయస్థానానికి కడపజైలు నుంచి తరలించారు. ఎర్రకూలీలపై పెట్టిన కేసులపై విచారణకు వచ్చారు. సుమారుగా 40 మంది పైగా ఎర్రకూలీలను దివ్యదర్శనం ఆర్టీసీబస్సులో తరలించారు. కడపజైలుకు చెందిన వ్యాన్లను నంద్యాల ఎన్నికలకు పంపించారని, దివ్యదర్శనం ఆర్టీసీబస్సులో తరలించారు. న్యాయస్థానంలో హాజరుపెట్టి తిరిగి బస్సులో కడప జైలుకు తరలించారు.


కూలీలను న్యాయస్థానానికి తరలిస్తున్న దృశ్యం

ఎంఆర్‌పీఎస్ మండల ఉపాధ్యక్షుడిగా కృష్ణయ్య



రాజంపేట : రాజంపేట మండల ఎంఆర్‌పీఎస్ ఉపాధ్యక్షుడు తుమ్మలూరు కృష్ణయ్యను ఎన్నుకున్నట్లు ఎంఆర్‌పీఎస్ జాతీయ నాయకులు మరియు కడప జిల్లా ఇన్‌చార్జి వెలగచెర్ల శివయ్యమాదిగ తెలిపారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె పెంచలయ్య, చేమూరి వెంకటేష్, తాడిపత్రి తిరుపాలు బాలిపోగు సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌రోడ్డులో మందుబాబుల గోల

● ప్రజల నివాసాల ఆవరణలోకి వచ్చి నిద్రిస్తున్న వైనం ● భయాందోళనలో మహిళలు

రైల్వేకోడూరు : స్థానిక రైల్వేస్టేషన్ రూటులో మద్యం దుకాణాలను ఏర్పాటు చేశారు. ఇక్కడ మద్యం దుకాణాలు ఏర్పాటు చేయరాదని మహిళలు, విద్యార్థులు ఆందోళనలు చేశారు. మద్యం దుకాణాలు ఏర్పాటు చేశారు. మద్యం సేవించిన మందుబాబులు పలువురు ప్రజల నివాసాల ఆవరణలో నిద్రిస్తున్నారు. ఆవైపు రాత్రివేళలో ఒంటరిగా మహిళలు వెళ్లాలంటే భయపడుతున్నారు. పట్టపగలే కొందరు మందుబాబులు మద్యం తాగి తూలుతున్నారు. మత్తు ఎక్కువైనవారు మాత్రం ఇంటి ఆవరణాల్లోకి వచ్చేస్తున్నారు. మహిళలు వెళ్లాలంటే చాలా ఇబ్బందికరంగా మారింది. మందుబాబుల గోలచూసి పిల్లలు జడుస్తున్నారు. దీంతో ప్రజలకు చాలా అసౌకర్యంగా మారింది. చాలామంది మందుబాబులను కట్టెలు తీసుకుని తరుముకుంటున్నారు. రాత్రివేళల్లో తీవ్రంగా సమస్యగా మారింది. మద్యందుకాణాలు మూసేంతవరకు మందుబాబులు ప్రజలను నానా ఇబ్బందులు పెడుతున్నారు. ఎక్కడ ఖాళీగా చోటుదొరికితే అక్కడ నిద్రిస్తున్నారు. వాహనాల రాకపోకలకు తీవ్రంగా అంతరాయం ఏర్పడుతోంది. రెండుఏళ్లపాటు ఇంకా ఎన్ని ఘోరాలు చూడాలని ప్రజలు తలలు బాదుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు తగుచర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



ఇంటి ఆవరణలో మందుబాబులు నిద్రిస్తున్న దృశ్యం

మంగంపేటలో ఇరువురు పిల్లలు అదృశ్యం

ఓబులవారిపల్లె : ఓబులవారిపల్లె మండలం మంగంపేట పునరావాసకాలనీలో ఇరువురు పిల్లలు అదృశ్యమైయ్యారు. తండ్రి గంగయ్య కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తన కుమారుడు పి.సామిఏల్, తన అన్న కుమారుడు వెంకటేశ్వర్లు అనే పిల్లలు శనివారం ఇంటి నుంచి కనబడకుండా పోయారన్నారు. పునరావాస కాలనీ సమీపంలో శ్రీ చెన్నకేశవ ఆలయం వద్ద తమ పిల్లలతో పాటు మరికొందరు ఉండగా చూసి ఇంటికి పొమ్మన్నట్లు తెలిపాడు. ఇంటి వచ్చి శనివారం మధ్యాహ్నం పైన కనబడలేదన్నారు. తన కుమారుడు సామిఏల్ బుద్ధిమాందవ్యం ఉన్నట్లు తెలిపాడు. కాగా తన అన్న కుమారుడు వెంకటేశ్వర్లు మంగంపేట పునరావాస కాలనీ నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాడని తెలిపాడు.

అయితే శనివారం, ఆదివారం రెండు రోజులు బంధువుల ఇళ్ళతో పాటు సమీప ప్రాంతాల్లో వెతికామన్నారు. అయితే పిల్లల ఆచూకీ లభ్యం కాలేదని తెలిపారు. పిల్లల ఆచూకీపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు కోసం వెళితే సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఫిర్యాదు తీసుకో కుండా వెనక్కు పంపినట్లు ఆరోపించాడు. పిల్లల ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వాలని పిల్లల తండ్రి అభ్యర్థించాడు.



అదృశ్యమైన బుద్ధిమాన్యం గల సామిఏల్

మట్కాతో జీవితాలను పాడుచేసుకోవద్దు



కోడూరులో ర్యాలీచేస్తున్న విద్యార్థులు, పోలీసులు

రైల్వేకోడూరు: మట్కాతో జీవితాలను పాడుచేసుకోవద్దని కోడూరు సీఐ కె.సాయినాధ్ తెలిపారు. సోమవారం కోడూరు పట్టణంలో టోల్‌గేట్ నుంచి ప్రధానదారిలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు పరివర్తన కార్యక్రమంలో భాగంగా మట్కా ఆడుతున్న వ్యక్తులు పూర్తిగా పరివర్తన చెందాలని పోలీసులు ఆశిస్తున్నారన్నారు. మట్కాతో చాలామంది జీవితాలు బుగ్గిపాలు అతున్నాయని, మట్కా ఆడితే మాత్రం కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అసాంఘిక కార్యక్రమాలపై ప్రజలు, విద్యార్థులు స్పందించి సమాచారాలు ఇవ్వాలని కోరారు. మట్కా ఆడుతున్న కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని, నిండా సమస్యల్లో ఉన్నారని గుర్తు చేశారు. పోలీసులు ఏర్పాటు చేసిన పరివర్తన కార్యక్రమంలో బాగుపడి వారి జీవితాలను బాగు చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్వర్లు, ఏఎస్సై రమణ, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు పంపిణీ



విద్యార్థులకు నగదు పంపిణీ చేస్తున్న ఎస్సై భక్తవత్సలం

రైల్వేకోడూరు : మండలంలోని అనంతరాజుపేట ప్రభుత్వ హైస్కూలులో పదోవతరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సోమవారం షణ్ముగ చారిటబుల్‌ట్రస్టు నిర్వాహకులు మంకు సుబ్రమణ్యం ఆధ్వర్యంలో రైల్వేకోడూరు ఎస్సై భక్తవత్సలం, డాక్టర్ పాలాచలపతి, జిల్లా కాపునాడు ఉపాధ్యక్షుడు కొండేటి చల పతిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ షణ్ముగచారిటబుల్‌ట్రస్టు వారు విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారని, విద్యార్థులు దీన్ని గమనించి ఇంకా ముందుకు పోవాలన్నారు. విద్యార్థులు మంచి భవష్యత్తును ఎంచుకోవాలని, గ్రామానికి, జిల్లాకు, దేశానికి, రాష్ట్రానికి, మంచిపేరు తీసుకుని రావాలన్నారు. విద్యార్థులు మంచి క్రమశిక్షణ ఉండాలన్నారు. తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని కోరారు. 5మంది విద్యార్థులకు ఒక్కోక్కోరికి రూ.1016లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాపునాడు రాష్ట్ర ప్రచార కార్యదర్శి నాగిశెట్టి హరిహరనాధ్, నియోజకవర్గ అధ్యక్షుడు పంద్రా నాగేంద్ర, కాపునాడు రాష్ట్ర జాయింట్ కార్యదర్శి జాబునాగేంద్ర, వాల్పపాటి చంగల్రాయుడు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సినిమాగైడ్

రైల్వేకోడూరు

లక్ష్మీప్యారడైజ్:నిన్నుకోరి
సిద్ధేశ్వర : జయజానకీనాయకా

ఏఎస్ఆర్ :లై
శ్రీక్రిష్ణ : ఫిదా
లవ: నేనేరాజు నేనే మంత్రి

చట్టాలపై ప్రజలకు అవగాహనుండాలి

న్యాయమూర్తి ప్రసూన

రైల్వేకోడూరు : చట్టాలపై ప్రజలకు అవగాహన ఉండాలని కోడూరు న్యాయస్థానం న్యాయమూర్తి ఈ.ప్రసూన తెలిపారు. సోమవారం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞానసదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలతో సమానంగా అన్నిరంగాల్లో రాణిస్తూ తమనైపుణ్యాన్ని పెంపిందించుకుంటున్నారని తెలిపారు. సమాజంలో మనతోటివారికి సాయం చేయాలని, తల్లిదండ్రులకు, వృద్ధులకు చేయూతనిస్తూ వాళ్లను పోషించాలని తెలిపారు. వృద్ధులకు చేయూతనిచ్చే చట్టాలు కూడా ఉన్నాయని, సీనియర్ సిటిజన్స్ యాక్టు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు వెంకట్రారాజు, ఏజీపీ కేజీపీ రెడ్డయ్యనాయుడు, ఏపీపీ భానుకిరణ్మయి, న్యాయవాదులు మధుసూధన్‌రావు, శంకర్‌రెడ్డి, మూకాంబిక, ఎన్.ఇంద్రజలు పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పనిసరి

చిట్వేలి : ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పనిసరి అని మండల విద్యాశాఖాధికారి జయవేలు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్ళిన 20 మంది ఉపాధ్యాయులకు సోమవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఈవో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో ఒకే చోట పనిచేసే అవకాశం ఉండద న్నారు. అనంతరం తొలుత బదిలీపై వెళ్ళిన ప్రధానోపాధ్యాయులు వి.మార్కొండయ్యనాయుడు ను ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు ఎస్.చంద్రశేఖర్ ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. తరువాత ఎనిమిది సంవత్సరాలుగా చిట్వేలి హైస్కూల్‌లో పనిచేసి బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ ఉపా ధ్యాయులు చంద్రశేఖర్, నరసరామయ్య, కృష్ణమూర్తి, భాస్కర్, విశ్వనాధం, డేవిడ్, చీకటి మల్లికార్జునరావు, యాజమాన్య కమిటీ అధ్యక్ష ఉపాధ్యక్షుడు ఓ.చంద్రకళావతమ్మ, గఫూర్, రంగయ్య యాదవ్, కిషోర్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సన్మాన గ్రహీతలతో ఎంఈవో, హెచ్‌ఎం

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 9




మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సహోద్యోగులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లకు అనుకూలం. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.



మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. బదిలీలు, మార్పులకు అనుకూలం. ఇంటికి అవసరమైన వస్తువులు రవాణా అవుతాయి. విద్యా సంస్థల్లో ప్రవేశం లభిస్తుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీ సోదరుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. బోధన, రవాణా, స్టేషనరీ, కమ్యూనికేషన్ల రంగా వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. విలువైన పత్రాలు చేతికి అందుతాయి.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంటారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సినీ, రాజకీయ రంగాల వారు కొత్త ప్రాజెక్టులు ప్రారంభిస్తారు. కొంతకాలంగా వెంటాడుతున్న స్తబ్దత తొలగిపోయి మనసు ప్రశాంతంగా ఉంటుంది. విరామ కాలక్షేపాలు ఉల్లాసం కలిగిస్తాయి.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): దీర్ఘకాలికి పెట్టుబడులకు అనుకూలం. సినీ రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకంగా ఉంటుంది. ఆడిటింగ్, బ్యాంకింగ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. విరాళాలు, చందాలకు వెచ్చిస్తారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బృందకార్యక్రమాల్లో ప్రముఖులను కలుసుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్య సాధనకు పెద్దల సహకారం లభిస్తుంది. సమావేశాల్లో గౌరవ, మన్ననలు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వృత్తి, వ్యాపారాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరం. గౌరవ పదవులు అందుకుంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన వ్యూహాలు ఫలిస్తాయి. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి నిధులు సర్దుబాటవుతాయి. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన పత్రాలు అందుకుంటారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): క్రయవిక్రయాలకు అనుకూలం. బీమా, గ్రాట్యుటీ, పన్నుల వ్యవహారాలు పూర్తి చేస్తారు. భాగస్వామి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): భాగస్వామి సహకారంతో వృత్తిపరమైన లక్ష్యాలు సాధిస్తారు. విందులు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్నేహానుబంధాలు బలపడతాయి. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

చంద్రన్న రైతు క్షేత్రాలతో రైతుకు చేయూత

● ప్రకృతి వ్యవసాయానికి ప్రోత్సాహం ● చంద్రన్న రైతు క్షేత్రాల ద్వారా 100 శాతం సబ్సిడీ ● జేడీఏ ఠాగూర్‌నాయక్

కడప, ఐటిఐ సర్కిల్ : రైతులు సాగుచేసే పంటల విషయంలో పెట్టుబడులు తగ్గించి నాణ్యతతో కూడిన దిగుబడులు గల వ్యవసాయ ఉత్పత్తులను సాధించి తద్వారా రైతులను అన్ని విధాలుగా లాభాలను అర్జించి పెట్టడానికి చంద్రన్న రైతు క్షేత్రాల ద్వారా చేయూత ఇవ్వడానికి ప్రభుత్వం ముందుకు వచ్చి ప్రణాళికలను సిద్ధం చేసి అమల చేస్తుందని జిల్లా వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకుడు ఠాగూర్ నాయక్ పేర్కొన్నారు. నగరంలోని కడప వ్యవసాయ డివిజన్ కార్యాలయంలో ఏడీఏ ఏ.వీ. నరసింహారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కడప డివిజన్ పరిధిలోని మండలాల్లో ఎంపిక చేయబడిన చంద్రన్న రైతు క్షేత్రాల గ్రామాల రైతులకు 100 శాతం సబ్సిడీతో జీవన ఎరువులన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జేడీఏ ఠాగూర్ నాయక్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ కడప డివిజన్ పరిధిలోని 5 మండలాల్లో 15 గ్రామాల్లో చంద్రన్న రైతు క్షేత్రాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఒక్కో యూనిట్‌లో 10 హెక్టార్లు ఉంటుందన్నారు. ఇందుకు



మాట్లాడుతున్న జేడీఏ ఠాగూర్‌నాయక్

గాను యూనిట్‌కు రూ. 3500 చొప్పున 150 యూనిట్లకు గాను రూ. 5.25 లక్షలు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. కడప వ్యవసాయ డివిజన్ జాయింట్ డైరెక్టర్ ఏ.వీ. నరసింహారెడ్డి మాట్లాడుతూ కడప డివిజన్ పరిధిలోని 5 మండలాల్లో 15 గ్రామాలను చంద్రన్న రైతు క్షేత్రాలకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఇందులో 10 గ్రామాల్లో వరి, 5 గ్రామాల్లో వేరుశనగ పంటలను నూతన పద్ధతుల్లో సాగుచేయడం జరుగుతుందన్నారు. ఎంపిక చేయబడిన యూనిట్లకు 100 శాతం సబ్సిడీతో వేపనూనె, వేపపిండి, జింక్‌సల్ఫేట్, బోరాన్‌ను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వేరుశనగకు జిప్సమ్, వేపపిండి, పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులు సాగు చేసే వరి పంటలో జీవన ఎరువులు, సూక్ష్మపోషకాలు విరివిరిగా వాడటంతోపాటు విత్తన శుద్ధి, కొసలు తుంచి నాటడం, కాలిబాటలు ఏర్పాటు చేయడం వంటి వాటితో అధిక దిగుబడులు సాధించడం జరుగుతుందన్నారు. వేరుశనగ పంటకు అంచుల వెంబడి సజ్జపంట, అంతర్ పంటగా కంది, అలసందలు, బంతి పూలు,ఆముదం పంట, పక్షిస్థావరాలు ఏర్పాటు చేయడం వల్ల అధిక దిగుబడులు పొందే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కడప మండల వ్యవసాయ అధికారి రామక్రిష్ణయ్య, టెక్నికల్ అసిస్టెంట్ ప్రవీణ, సీకే. దిన్నె మండలం ఏవో సుమంత్ కుమార్ రెడ్డి, పెండ్లిమర్రి మండలం ఏఓ నాగచరణ, ఆత్మ బీటీఎం సునీల్, రైతులు పాల్గొన్నారు.

తమ్ముడే.. హంతకుడు !

అన్నపై అనుమానంతోనే హత్య ● 24 గంటలలోనే హత్య కేసును ఛేదించిన పోలీసులు

కడప, క్రైం : అనుమానం పెనుభూతంలాంటిది. ఒకసారి అనుమానం అనే వ్యాధి సోకితే రక్తసంబంధం కూడా మరిపోతున్నారు. అన్నపై అనుమానం పెంచుకున్న తమ్ముడు నాగరాజు అన్నకు మద్యం తాపించి హత్య చేశారు. ఈ కేసును ఒన్‌టౌన్ పోలీసులు 24 గంటల్లోనే ఛేధించి నిందితుడిని అరెస్టు చేశారు. కడప నగరం ఒన్ టౌన్ పోలీసుస్టేషన్‌లో కడప డీఎస్పీ షేక్‌మాసూమ్‌బాష, సీఐ సత్యనారాయణ, ఎస్ఐ హుస్సేన్‌తో కలిసి సోమవారం విలేఖరుల సమావేశం నిర్వహించి కేసు వివరాలను వెల్లడించారు. కడప రామాంజనేయపురానికి చెందిన వనం సుబ్బరాయుడు, వనం నాగరాజు అన్నదమ్ములు, ఇరువురు మొదట చీపుర్ల వ్యాపారం చేసుకుంటూ ఉండేవారు. ఆర్థికంగా ఇబ్బందులు పడడంతో తమ్ముడు నాగరాజు భార్యతో కొన్ని నెలల క్రితం చెన్నైకి వెళ్ళాడు. తమ్ముడు అక్కడే మద్యం తాగుతూ తిరుగుతుండడంతో అన్న తమ్ముడిని కడపకు ఇటీవవలే పిలిపించుకున్నారు. రైల్వేస్టేషన్ సమీపంలో ఉంటూ బేల్దారి పనులు చేసుకుంటుండేవారు. అన్న సుబ్బరాయుడు తన భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకున్నట్లు అనుమానం పెంచుకున్నాడు. శనివారం రాత్రి భార్యతో కలిసి అన్న వద్దకు వెళ్ళాడు. రైల్వేస్టేషన్ సమీపంలోని మద్యం దుకాణం వద్దకు వెళ్ళి ఇరువురు అన్నదమ్ములు మద్యం తాగారు. తమ్ముడు బడ్డీ



వివరాలు తెలుపుతున్న డీఎస్పీ షేక్‌మాసూమ్‌బాష

కొట్టులో ఉన్న కట్టెతో అన్న తలపై బాది హత్య చేసినట్లు డీఎస్పీ తెలిపారు. నిందితుడు మృతదేహాన్ని అక్కడే పడేసి సమీపంలోని చర్చిలో తలదాచుకున్నారు. సీఐ సత్యనారాయణ, ఎస్ఐ హుస్సేన్ సిబ్బందితో విచారణ వేగవంతం చేసి నిందితుడు నాగరాజును సోమవారం తెల్లవారుజామున అరెస్టు చేసి హత్యకు ఉపయోగించిన కట్టెను స్వాధీనం చేసుకున్నామని ఈ మేరకు రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కాగా హత్యకేసును ఛేదించి నిందితుడిని 24 గంటల్లోనే సిబ్బంది అరెస్టు చేశారంటూ వారిని అభినందించి వారికి బహుమతులను అందజేశారు.

బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా సాయిప్రతాప్‌రెడ్డి

కడప, మారుతీనగర్ : భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా సాయిప్రతాప్‌రెడ్డి నియమితులయ్యారు. ఆ మేరకు మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.విష్ణువర్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం సాయిప్రతాప్‌రెడ్డి బాధ్యతల నియామక ఉత్తర్వుల పత్రాలను అందుకున్నారు. ఇదిలావుండగా రాష్ట్రంలో యువత ఎదుర్కొంటున్న సమస్యలను సవాళ్ళను అన్వేషించి పార్టీ దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి తద్వారా పరిష్కరించేందుకు పాటుపడుతామన్నారు. కాగా తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డికి అలాగే బీజెవైఎం జాతీయ కార్యవర్గ సభ్యులు ఎన్.రమేష్‌నాయుడుకు బీజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనాథ్ రెడ్డి, సాయిప్రతాప్‌రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.

23 మండలాల్లో మోస్తారువర్షం

జిల్లాలో సరాసరి వర్షపాతం 3.2 మిమీ

ఓబులవారిపల్లెలో అత్యధికంగా 18.6మిమీ

కడప, ఐటీఐసర్కిల్ : జిల్లాలో ఆదివారం ఓ మోస్తారు వర్షాలు కురిశాయి. కడప డివిజన్‌లో సీకేదిన్నె మండలంలో12.2, రాజంపేట,జమ్మలమడుగు డివిజన్ల పరిధిలో ఓబులవారిపల్లె, చాపాడు మండలాల్లో అధికంగా 18.6, 6.4మి.మీవర్షపాతం నమోదుకావడంతో జిల్లాలో సరాసరి 3.2 మి.మీ వర్షపాతం నమోదైంది. కడప డివిజన్ పరిధిలో కడపలో 11.2, వల్లూరు 2.8, పెండ్లిమర్రి 9.6, సీకేదిన్నె 12.2, చెన్నూరు 3.4, ఖాజీపేట 5.6, వీరబల్లి 2.0 మిమీ వర్షపాతంతో డివిజన్ సరాసరి 46.8 మి.మీ నమోదైంది. రాజంపేట డివిజన్ పరిధిలోని నందలూరు 5.6, పెనగలూరు 11.4, ఓబులవారిపల్లె 18.6, పోరుమామిళ్ల 3.2, బి.కోడూరు 12.2, బద్వేల్ 4.2, బి.మఠం 8.0, సిద్ధవటం 15.4మి.మీతో సరాసరి 84.1 మి.మీ నమోదైంది.జమ్మలమడుగు డివిజన్ పరిధిలో ముద్దనూరు 5.4, ప్రొద్దుటూరు 2.4, చాపాడు6.4, మైదుకూరు 4.8, పులివెందుల 2.8, వేంపల్లి6.2, తొండూరు 5.8మి.మీతో సరాసరి 2.1 మి.మీ నమోదైంది.

'మొక్కుబడి నిద్రలొద్దు'

కడప, కోటిరెడ్డిసర్కిల్ : అధికారులు పల్లె నిద్రను మొక్కుబడిగా నిర్వహించవద్దని కలెక్టర్ బాబూరావునాయుడు పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్ నుంచి మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామానికి వెళ్ళి పల్లె నిద్ర చేస్తే అతిముఖ్యమైన 10 అంశాలను గుర్తించాలన్నారు. జిల్లాలో ఈ నెలకు సంబంధించి పంట సంజీవిని లక్ష్యం వెనుబడిందన్నారు. ఈ పథకం అమలులో పీడీ స్థాయి నుంచి ఫీల్డ్ అసిస్టెంట్ స్థాయి వరకు ర్యాంకింగ్ సిస్టం పెడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ రామచంద్రారెడ్డి, వ్యవసాయశాఖ జేడీ ఠాగూర్‌నాయక్, సీపీవో తిప్పేస్వామి, డీపీవో సుబ్రహ్మణ్యం, హౌసింగ్ పీడీ ప్రసాద్; మైనారిటీ సంక్షేమాధికారి ఖాదర్‌బాష తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణావకాశం

కడప, మారుతీనగర్ : నిరుద్యోగ యువతకు ఉచితంగా ఫొటోగ్రఫీ వీడియోగ్రఫీ, బైక్‌మెకానిక్ (టూవీలర్) 30 రోజుల పాటుగా ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని సిండ్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ (సిండ్‌ఆర్‌సెటీ) సంచాలకుడు కె.లీలాప్రతాప్ ఒక ప్రకటనలో తెలిపారు. పై వాటితో పాటుగా సీసీటీవీ కెమెరా ఇన్‌స్టలేషన్ అండ్ సర్వీసింగ్‌లో 13 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నామన్నారు. నగర శివారు ప్రాంతం ఆర్టీసీ వర్కుషాపు దగ్గరగల తమ సంస్థలో శిక్షణ ఇస్తామన్నారు. 18 సంవత్సరాలు నిండి 45 సంవత్సరాల లోపు వయస్సు గల నిరుద్యోగులపై శిక్షణకు అర్హులన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చు వారికి ఉచిత వసతి భోజన సౌకర్యం కల్పిస్తామన్నారు. వివరాలకు 9440905478, 08562-200193 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

మట్కా సమాచారాన్ని 9440796967కు అందించండి

ఎస్పీ బాబూజీ అట్టాడ

కడప, క్రైం : జిల్లాలో మట్కాను సమూలంగా నిర్మూలించాలనే ఉద్దేశ్యంతో పరివర్తన పేరిట పోలీసుశాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందని ఎస్పీ అట్టాడబాబూజీ పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా మట్కా నిర్వహిస్తున్న సమాచారం ఉంటే పోలీసుశాఖ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 9440796967కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారిపేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

టంగ్ ట్విస్టర్స్

1. Farrell's features fablous food 'n' fantastic fountain fantasies for frolicking, fun-filled festive families.
2. Thomas Tattamus took two T's to tie two tots to two tall trees.
3. The Final Fixing of the Foolish Fugitive

సూక్తి

మానవుడు ఎంత గొప్పవాడు అయితే.. అంత కఠినమైన పరీక్షలు దాటవలసి ఉంటుంది.

నవ్వుల్ నవ్వుల్

సాంబా : వాస్తు తెలిసిన డాక్టరు దగ్గరకు వెళ్లడం తప్పైపోయింది.

లింగం : ఏమన్నాడేంటి?

సాంబా : వాస్తు బాగాలేదు. గుండె వేరే ప్రదేశానికి మార్చమంటున్నాడు.

లింగం : !!!!!!!!

ఫన్ టైమ్స్

ముళ్లతో ఉండే గులాబీలు ఎవరికీ ఏ హానీ చేయవు.. బురదలో పుట్టే కమలం సుగంధ పరిమళాల్నే వెదజల్లుతుంది. కానీ విషపూరితమైన పువ్వులను, చెట్లను చూశారా? ఆ చెట్లను ముట్టుకున్నా, వాటి గాలి పీల్చినా ప్రాణాలు పోవాల్సిందే. అలాంటి విష పూరిత చెట్లతో ఇంగ్లాండ్‌లో 'పాయిజన్' అనే ఓ పూదోట ఉంది. ఆ విశేషాలు..



పాయిజన్ ప్లాంట్స్

పాయిజన్ గార్డెన్‌లోని రకరకాల రంగు రంగుల పూలు ఇంగ్లాండ్ వాసుల్ని రారమ్మని స్వాగతం పలుకుతాయి. కానీ ఆ పూదోట గేటుపై 'ఈ చెట్లు మిమ్మల్ని చంపేస్తాయి' అని రాసుంటుంది. అంతేకాదు గేటు దాటి లోపలికి అడుగు పెట్టగానే 'ఈ పూలను తుంచకూడదు, ముట్టుకోకూడదు, ఇక్కడి గాలి కూడా పీల్చకూడదు. పిల్లలు ఈ చెట్లకు వీలైనంత దూరంగా ఉండాలి' అంటూ పుర్రె గుర్తుతో ఉన్న ఓ బోర్డు ' డేంజర్ ' అంటూ మిమ్మల్ని హెచ్చరిస్తుంది. ఈ పాయిజన్ గార్డెన్‌లో అనేక ఆకర్షణలున్నాయి. ట్రీ హౌస్,



అందమైన ఫౌంటెయిన్లు, గులాబీ, టొపీరియ పూల వనాలు అందరిని ఆకట్టుకుంటాయి. పూదోట మధ్యలో ఉండే వాటర్ క్యాస్కేడ్ మరో ప్రధాన ఆకర్షణ. ప్రతి సంవత్సరం వేలాది మంది సందర్శకులు ఈ పూదోటను చూడటానికి వస్తుంటారు.

మొక్కలయందు విషపు మొక్కలు వేరు..

దాదాపు 100 విషపూరిత మొక్కలు ఈ పూదోటలో ఉన్నాయి. ఈ మొక్కలున్న చోట ప్రమాద హెచ్చరిక బోర్డుతో పాటు వాటి చుట్టూ కంచె ఉంటుంది. వీటి గురించి వివరాలు తెలపడానికి గైడ్లు ఉంటారు. ఈ విషపూరిత మొక్కలపై పరిశోధనలు కూడా చేస్తుంటారు. వీటిని మెడిసిన్ తయారీలో ఉపయోగిస్తారు. ఈ విషపూరిత మొక్కల గురించి తెలియజేసే పుస్తకాలు ఈ పూదోటలోని బుక్ షాప్‌లో లభిస్తాయి.

ప్రకృతిలో నడక

పూదోటలో వుడ్‌ల్యాండ్ వాక్ బాగుంటుంది. అందమైన ప్రకృతి సాక్షిగా వేవేల వర్ణాల పువ్వుల మధ్యలో వెళ్లడం ఓ మధురానుభూతి. ఈ దారిలోనే ట్రీ హౌస్ ఉంటుంది. ఇది సందర్శకులను ప్రధానంగా ఆకర్షిస్తుంది. చెట్లపై ఉండే ఈ ట్రీహౌస్‌లో ఓ రెస్టారెంట్ ఉంటుంది. చవులూరించే స్థానిక ఆహార పదార్థాలెన్నో ఉంటాయి.





పువ్వుల్లో దాగున్న...

అక్విల్జియా : ఈ మొక్క వేర్లు, విత్తనాలు చాలా విషపూరితమైనవి.

అట్రోపా బెల్లడోన : ఈ మొక్క మరింత విషపూరితమైనది. ఇది చాలా ప్రమాదకరమైన మొక్క. దీని వాసన పీల్చడం వల్ల శ్వాసలో ఇబ్బందులు వస్తాయి. అంతేకాదు హృదయం వేగంగా కొట్టుకుంటుంది.

బ్రుగ్స్‌మాన్సియా, డిజిటాలిస్, రిసినస్ కొమ్యునిస్, నక్స్ వొమిక, హెమ్‌లాక్ వంటి మొక్కలు కూడా ప్రమాదకరమైనవే.

పదాలు కనుక్కోండి



బొమ్మ గీయండి




జంతర్‌మంతర్

1. సఅక్తి ▸ ....
2. డిరాబ ▸ ....
3. వియంష ▸ ....
4. క్కువఎ ▸ ....


జంబ్లింగ్ వర్డ్స్

1. HNTU ▸ ....
2. MBOB ▸ ....
3. WODO ▸ ....
4. DETI ▸ ....


రంగులు వేయండి



దారి కనుక్కోండి



ఔనా!



వాహనాలకు సరైన పార్కింగ్ దొరకాలని అమెరికాలో 7 శాతం మంది ప్రార్థన చేస్తారు.

చెప్పగలరా?

వరిలో ఉన్నా
కానీ పురిలో లేను
ఉప్పులో ఉన్నా
కానీ గుప్పులో లేను
వరిలో ఉన్నా
కానీ గిరిలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : విలువ
జంతర్‌మంతర్
1. ఆసక్తి 2. రాబడి
3. విషయం 4. ఎక్కువ
జంబ్లింగ్ వర్డ్స్ :
1.HUNT 2.BOMB
3.WOOD 4.TIDE

మీకు తెలుసా?



తేనె తిన్న తర్వాత కేవలం 20 నిమిషాల్లోనే రక్తంలో కలిసిపోతుంది.

తిరుమల సమాచారం

తిరుమలకు వెళ్లి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు ముందస్తుగా కడప టీటీడీ దేవస్థాన ఈ-దర్శన్ ద్వారా దర్శనం టిక్కెట్లు, వసతి (రూములు) పొందవచ్చు. సోమవారం సాయంత్రం 5.30 గంటలకు అందిన సమాచారం మేరకు తిరుమలలో వసతి, దర్శనం టిక్కెట్ల ఖాళీలు ఇలా వున్నాయి.

- **రూ.300 దర్శనం టిక్కెట్లు**

ఆగస్టు 29న 570, 30న 1060, 31న 420, సెప్టెంబరు 1న 540, 4న 480 టిక్కెట్లు ఖాళీగా వున్నాయి.

- **రూ.50 రూములు**

ఆగస్టు 24 న 13 రూములు ఖాళీగా వున్నాయి.

- **రూ.100 రూములు**

సెప్టెంబర్ 19న 46, 20న 2,అక్టోబర్ 10న 40, 11న 35, 12న 15 రూములు ఖాళీగా వున్నాయి.

- **రూ.500 రూములు**

సెప్టెంబర్ 19న 28, అక్టోబర్ 9న 3, 10న 9, 11న 34, 12న 38 రూములు ఖాళీగా వున్నాయి.

- **రూ.200 రూములు (శ్రీనివాసం) తిరుపతిలో**

ఆగస్టు 24న 9, సెప్టెంబర్ 6న 4, 13న 22, 14న 2, 18న 36 గదులు ఖాళీగా ఉన్నాయి.

- టీటీడీ కల్యాణమండపాలు బుకింగ్ చేసుకునేందుకు సంప్రదించాల్సిన నెంబరు 9059948220.

టీటీడీ కార్యాలయం పనిచేయు వేళలు

- ప్రతి మంగళవారం సెలవు
- సోమ, బుధ, గురు, శుక్ర, శనివారాల్లో ఉదయం 9 గంటల నుంచి 1 గంట వర కు మధ్యాహ్నం 3 నుంచి 6 గంటల వరకు, ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 7 గంటల వరకు తెరిచి ఉంటాయి. ఆ సమయంలో దర్శనం టిక్కెట్లతో పాటు వసతి కోసం రూములను బుక్ చేసుకోవచ్చు.

గమనిక : ఈదర్శన టిక్కెట్లకు వచ్చే వారు గుర్తింపు కార్డులు తెచ్చుకోవాలి ఆధార్, రేషన్‌కార్డు, ఓటర్‌కార్డు, పాన్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ తదితర ఏదో ఒక గుర్తింపు కార్డు తెచ్చుకోవాలి.

ఆత్మవిశ్వాసంతో దేన్నైనా సాధించగలం

- విభిన్న ప్రతిభావంతులకు అండ..టీడీపీ జెండా
- త్వరలో మోటారుసైకిళ్ల పంపిణీ : కోటేశ్వరరావు
- దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ముందుంటా : టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి


మాట్లాడుతున్న విభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధుల శాఖ చైర్మన్ కోటేశ్వరరావు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, హాజరైన వికలాంగులు

కడప, మారుతీనగర్ : ఆత్మవిశ్వాసంతో దేన్నైనా సాధించగలమని కాబట్టి వికలాంగులమని చింతించకుండా ఇతరులతో ఎందులోనూ తీసిపోకుండా ముందుకు సాగాలని విభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధుల శాఖ చైర్మన్ జి.కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. విభిన్న ప్రతిభావంతుల (దివ్యాంగుల) హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోడూరు వెంకటరామిరెడ్డి అధ్యక్షతన సోమవారం ప్రెస్‌క్లబ్‌లో వీపీహెచ్‌పీఎస్ రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా కోటేశ్వరరావు హాజరై మాట్లాడారు. శరీరంలో లోపమే గాని చాలా మంది విభిన్న ప్రతిభావంతులు సకలాంగులతో సమానంగా రాణిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విభిన్న ప్రతిభావంతులను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తూ తగిన శిక్షణ, సహకారం అందిస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2500 మోటారు సైకిళ్లను విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. టెన్త్ పాసైన 80 శాతం వికలత్వం గల దివ్యాంగులు ఆన్‌లైన్‌లో మోటారు సైకిల్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. త్వరలో అర్హత గల వికలాంగులకు సీఎం చేతుల మీదుగా మోటారుసైకిళ్లను అందజేయనున్నారన్నారు. అలాగే 75 శాతం వికలత్వం గల వారికి కూడా మోటారు సైకిళ్లు అందేలా సీఎంను ఒప్పించి ఇప్పిస్తామన్నారు. విభిన్న ప్రతిభావంతులకు అండ తెలుగుదేశం జెండా అని వికలాంగుల హర్షధ్వానాల మధ్య అన్నారు. ఈనెల 23న జరిగే నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ 30 వేల నుంచి 50 వేల మెజార్టీతో గెలవడం ఖాయమని జోష్యం చెప్పారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ భగవంతుడి స్వరూపం వికలాంగులన్నారు. వారి సమస్యల పరిష్కారానికి ముందుంటానన్నారు. వికలాంగుల సంక్షేమం, అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌కే దక్కిందన్నారు. త్వరలో జిల్లాలోని వికలాంగులకు మోటారు సైకిళ్లు పంపిణీ జరుగుతుందన్నారు. వికలాంగుల కోసం జిల్లా కేంద్రంలో వికలాంగుల భవన్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.

అర్హులైన వికలాంగులకు ఇంటి సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వాన్ని ఒప్పిస్తామన్నారు. ఇదిలా వుండగా సంఘ సేవకుడు సలావుద్దీన్‌ను టీడీపీలోకి ఆహ్వానిస్తున్నామని అందుకు తగు నిర్ణయం తీసుకుని పార్టీ కోసం సేవలందించాలని కోరారు. అనంతరం సమితి గౌరవాధ్యక్షుడు సింగారెడ్డి శ్రీరామచంద్రారెడ్డి మాట్లాడుతూ వికలత్వ శాతంతో సంబంధం లేకుండా వికలాంగులకు ప్రభుత్వం రూ.1500 పెన్షన్ వర్తింపచేయాలన్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో దివ్యాంగుల భవన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వికలాంగులకు బస్‌పాస్‌ల పంపిణీ

సదస్సుకు హాజరైన అర్హులైన 75 మంది వికలాంగులకు ఆర్టీసీ కడప డిపో వారు ఉచితంగా బస్‌పాస్‌లను అందించారు. కార్యక్రమంలో సంఘ సేవకుడు సలావుద్దీన్, పుష్పగిరి విద్యాసంస్థల అధినేత వివేకానందరెడ్డి, టీడీపీ నగర అధ్యక్షుడు జిలానీబాష, సమితి జిల్లా అధ్యక్షుడు చిన్నసుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి బీఎన్ బాబు, జిల్లా మహిళ అధ్యక్షురాలు ఈశ్వరమ్మ, గుంటూరు జిల్లా అధ్యక్షుడు చల్లా రామయ్య, ప్రకాశం జిల్లా అధ్యక్షుడు టి.బాలు, కర్నూలు జిల్లా అధ్యక్షుడు మద్దిలేటి యాదవ్, అనంతపురం జిల్లా అధ్యక్షుడు షఫీతో పాటు జిల్లా నలుమూలల నుంచి పలువురు వికలాంగులు హాజరయ్యారు. చివరగా కోటేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, సలావుద్దీన్, వివేకానందరెడ్డిలను సమితి నాయకులు ఘనంగా సన్మానించారు.

వీరభద్రాలయానికి పోటెత్తిన కన్నడ భక్తులు


వీరభద్రాలయంలో పల్లకీ ఉత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

రాయచోటి టౌన్: పట్టణంలోని భద్రకాళీ సమేత వీరభద్రాలయానికి సోమవారం అమావాస్య సందర్భంగా కన్నడ భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో మంజుల ఆధ్వర్యంలో వీరభద్రుడి పల్లకీ ఉత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. పల్లకీ ఉత్సవం సందర్భంగా కన్నడ భక్తులైన వీరశైవులు తమ ఇలవేల్పు దేవుడు అయిన వీరభద్రుడిని, అమ్మవారిని దర్శించుకుని 340 అభిషేకాలు నిర్వహించి టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే శివాలయంలో అఘోరలింగేశ్వరునికి 74 అభిషేకాలు నిర్వహించారు. అనంతరం 500 మంది భక్తులకు అన్నదానం చేశారు. రాత్రి 7 గంటలకు భద్రకాళీ సమేత వీరభద్రుడి ఉత్సవ విగ్రహాలను వివిధ రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి పల్లకీ ఉత్సవంపై బ్యాండు మేళాలు, వేదమంత్రోచ్చారణల మధ్య ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు.

ప్రమాద బీమా పంపిణీ చేసిన ఎస్‌బీఐ మేనేజర్

బ్రహ్మంగారిమఠం : మండలంలోని మల్లేపల్లెకు చెందిన ప్రశాంత్ అనే యువకుడు ప్రమాదంలో మరణించాడు. అతను ఎస్‌బీఐలో రూ.100తో ప్రమాద ఇన్సూరెన్స్ పాలసీని చేయడంతో సోమవారం అతని తండ్రి బాలనరసింహాచారికి రూ. 2లక్షల ప్రమాద బీమా మొత్తాన్ని బి.మఠం ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్ సీహెచ్ గురుకుమార్ అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ఎస్‌బీఐ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, ఇన్సూరెన్స్ పాలసీలను ప్రతి ఒక్కరూ ఎన్‌రోల్‌మెంట్ చేసుకోవాలన్నారు.

ఏఆర్ ఎస్‌ఐ మృతి



మృతి చెందిన ఏఆర్ఎస్ఐ కేశవరెడ్డి

బ్రహ్మంగారిమఠం : మండలంలోని నరిసిరెడ్డిపల్లెకు చెందిన ఏఆర్ఎస్ఐ ఎం.కేశవరెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. ఈయన భాకరాపేటలోని 11వ బెటాలియన్‌లో విధులు నిర్వహిస్తున్నారు. ఈయనకు భార్యతోపాటు కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈయన అంత్యక్రియలు ప్రభుత్వలాంచనాలతో నిర్వహించారు. బెటాలియన్ కమాండెంట్ జి.రాజాకిషోర్‌బాబు, సురేష్‌బాబు, సీఐలు, ఎస్‌ఐలు, ఏఎస్ఐలు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

రేషన్ డీలర్లు పనితీరు మెరుగుపరుచుకోవాలి

మైదుకూరు : మండలంలోని రేషన్‌షాపుల డీలర్లు తమ పనితీరును మెరుగుపరుచుకోవాలని మండల తహసీల్దారు నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక సభాభవన్‌లో ఆయన రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని డీలర్లు అందరూ సరుకులను సక్రమంగా పంపిణీ చేస్తూ.. ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా నగదు రహిత లావాదేవీలు నిర్వహించి, జిల్లాలో ఉత్తమ డీలరుగా కలెక్టర్‌నుంచి స్వాతంత్ర దినోత్సవం నాడు ప్రశంసాపత్రం అందుకున్న మండలంలోని లెక్కలవారిపల్లె డీలరు లెక్కల వెంకట కొండారెడ్డిని తహసీల్దారు, రెవిన్యూ సిబ్బంది సన్మానించారు.

డీటీకి సన్మానం : మెరుగైన పనితీరుతో ఉత్తమ డిప్యూటీ తహసీల్దారుగా ఎంపికై, స్వాతంత్రదినోత్సవం రోజున కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న నజీర్ అహ్మద్‌ను సమావేశంలో తహసీల్దారు నాగేశ్వరరావు, ఆర్ఐ ఏకాంత్, సర్వేయర్ లక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ గౌరీ,కంప్యూటర్ సిబ్బంది శాలువతో ఘనంగా సత్కరించారు. మండలంలోని రేషన్‌డీలర్ల యూనియన్ ఆధ్వర్యంలో ఆయనను సత్కరించారు.



డీటీని సన్మానిస్తున్న తహసీల్దారు, రెవెన్యూ సిబ్బంది

వనితా కార్డులపై అవగాహన కల్పించండి - డీయం మోషే : డీలర్ల సమావేశంలో పాల్గొన్న మైదుకూరు ఆర్టీసీ డిపో మేనేజరు మోషే మాట్లాడుతూ ప్రయాణికుల కోసం ఆర్టీసీ సంస్థ అమలు చేస్తున్న వనితా కార్డులపై మండలంలోని డీలర్లు వినియోగదారులకు అవగాహన కల్పించాలని కోరారు. 100 రూపాయలతో వనితా కార్డు తీసుకున్న వ్యక్తిగతంగా ప్రయాణించే సమయంలో రాయితీ పొందెందుకు 20 రూపాయలతో ప్రత్యేక కార్డు పొందవచ్చని వివరించారు.

పరివర్తనపై విద్యార్థులచే ర్యాలీ



మానవహారం చేపట్టిన విద్యార్థులు

మైదుకూరు : జిల్లా పోలీస్‌శాఖ ఇచ్చిన 'పరివర్తన' పిలుపు మేరకు పట్టణంలోని మేధా జూనియర్ కళాశాల విద్యార్థులచే పోలీసులు ర్యాలీ నిర్వహించారు. డీఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి విద్యార్థులు ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. మట్కా వద్దు .. కుటుంబమే ముద్దు అంటూ మట్కా నియంత్రణపైన విద్యార్థులు నినాదాలు చేశారు. అనంతరం రాయల్ కూడలిలో విద్యార్థులు మానవహారంగా ఏర్పడ్డారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ మట్కా అనేది ఒక విషం అని, వాటి జోలికి వెల్లవద్దని తెలిపారు. మట్కా ఆడే వ్యక్తితో పాటు అతని నమ్ముకున్న కుటుంబం వీధిన పడుతుందని తెలిపారు. మట్కా ఆడుతున్నట్లు ఎప్పుడైన తమకు తెలియ చేయాలని ఆయన కోరారు. పరివర్తనపై గోడపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ రామకృష్ణ, ఏయస్ఐ సుబ్బయ్య, ఇతర సిబ్బందితో పాటు మేథా విద్యాసంస్థల చైర్మన్ నరసింహులు పాల్గొన్నారు.

కుందూ నదిపై రూ.3 కోట్లతో చెక్‌డ్యాం నిర్మాణం



అధికారులతో చర్చిస్తున్న సుధాకర్‌యాదవ్

చాపాడు: చాపాడులోని కుందూ నదిపై నిర్మించిన కొత్త బ్రిడ్జి వద్ద నూతనంగా చెక్‌డ్యాంను నిర్మిస్తున్నట్లు మైదుకూరు టీడీపీ ఇన్‌చార్జి సుధాకర్‌యాదవ్ చెప్పారు. సోమవారం సుధాకర్‌యాదవ్ ఇరిగేషన్ డీఈ రమణారెడ్డి, ఈఈ కొండారెడ్డి బ్రిడ్జి వద్ద నదిని పరిశీలించారు. నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సుధాకర్‌యాదవ్ అధికారులను కోరారు. సుమారు రూ.3కోట్లతో చెక్‌డ్యాం నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. ఈ చెక్‌డ్యాం నిర్మాణం వలన నదిలో నుంచి తగ్గు ప్రాంతానికి వృధాగా పోతున్న నీటిని నిలువ చేయవచ్చన్నారు. దీంతో భూగర్భజలాలు పెరిగి చియ్యపాడు, చాపాడు, సీతారామపురం తదితర గ్రామాలకు చెందిన వ్యవసాయానికి, తాగునీటికి కొరత లేకుండా ఉంటుందన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయిస్తానని సుధాకర్‌యాదవ్ పేర్కొన్నారు.

చీటీపాయె భూములను పేదలకు పంపిణీ చేయాలి

బ్రహ్మంగారిమఠం : మండలంలోని సోమిరెడ్డిపల్లె చీటీపాయె భూముల్లో పేదలు, దళితులు 35రోజులుగా నిర్వహిస్తున్న భూపోరాటంలో సోమవారం సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూపోరాటం లబ్ధిదారులతో మధుతోపాటు రాష్ట్రకమిటీ సభ్యులు నారాయణ, జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు చంద్రశేఖర్, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ చీటీపాయె భూముల పోరాటం న్యాయమైందన్నారు. మండలంలో 10వేల ఎకరాల భూములు కబ్జాదారుల పాలైందని, కలెక్టర్ చర్యలు తీసుకొని పేదలకు భూములను పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పేదలకు పంపిణీ చేసిన పట్టాలకు భూములు చూపని కారణంగానే భూఆక్రమణదారులు ఇష్టం వచ్చినట్లుగా ఆక్రమించుకున్నారని, దీనికి బాధ్యత రెవెన్యూ అధికారులదేనని వారు ఆరోపించారు. జిల్లాలోని అక్కెంగుండ్ల, బి.మఠం ఈరెండు ప్రాంతాల్లో దాదాపు 20వేల ఎకరాలు భూకుంభకోణం జరిగిందని వారు ఆరోపించారు. నారాయణ మాట్లాడుతూ పేదలకు ఇచ్చిన పట్టాలను మండలంలో భూములు చూపకుండానే ఎలా రద్దుచేశారని ప్రశ్నించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు తప్పులమీద తప్పులు చేస్తూ పేదలకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఈ భూపోరాటం సీపీఎం మైదుకూరు డివిజన్ కార్యదర్శి జి.శివకుమార్ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో సీపీఎం జిల్లా సమితి సభ్యులు ప్రభాకర్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు రమణ, సిపిఎం మండల కార్యదర్శి గురివిరెడ్డి, గుర్రయ్య, రమణ, అసైన్‌మెంట్ భూపోరాట కమిటీ సభ్యులు దస్తగిరి, సురేంద్ర, ఓబులేసు, సుబ్బమ్మ, చిన్నక్క, సరస్వతి ప్రసాదు, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



పేదలతో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు

పరివర్తనతో జీవితాలలో మార్పు రావాలి



ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

ఖాజీపేట : కష్టపడి పనిచేసి వచ్చిన డబ్బులతో కుటుంబంతా ఆనందంగా జీవించవచ్చని.... అసాంఘిక కార్యకలాపాల ద్వారా వచ్చిన డబ్బుతో భయందోళనలో జీవితం గడపాల్సి వుందని స్థానిక ఎస్ఐ సుబ్బారావు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సోమవారం పరివర్తన కార్యక్రమంలో భాగంగా బస్టాండు కూడలిలో మానవహారం నిర్వహించి ర్యాలీ చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాయదారి మట్కా వల్ల జీవితాలు నాశనం అవుతాయన్నారు. హెడ్‌కానిస్టేబుల్ రామసుబ్బారెడ్డి, కానిస్టేబుల్ నాగార్జున, నౌషాద్, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

ధర్మం కోసం సూత్రధారిగా నిలిచిన వ్యక్తి పీవీఆర్‌కే ప్రసాద్

బ్రహ్మంగారిమఠం : ధర్మం కోసం సూత్రధారిగా నిలిచిన ఏకైక వ్యక్తి రిటైర్డ్ సీనియర్ ఐఏఎస్ అధికారి పీవీఆర్‌కె ప్రసాద్ అని తోట్లపల్లె అచలానంద ఆశ్రమం పీఠాధిపతి విరజానందస్వామి పేర్కొన్నారు. సోమవారం అచలానంద ఆశ్రమంలో పివిఆర్‌కె ప్రసాద్ సంతాపసభను చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీవిరజానంద స్వామి మాట్లాడుతూ పీవీఆర్‌కె ప్రసాద్ రాజర్షిగా తుదిశ్వాస వరకు ధర్మం కోసం పోరాడిన వ్యక్తి అని ఆయన కొనియాడారు. ఐఏఎస్ ఆఫీసురుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలచేత అనేక పురస్కారాలను అందుకున్నారన్నారు. ధర్మపరిరక్షణకు, సమాజాన్ని ఎలా కదిలించవచ్చో నిరూపించిన మహనుభావుడన్నారు. అనంతరం హిందూధర్మ పరిరక్షణ కమిటీ సభ్యులు సి.వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ పీవీఆర్‌కె ప్రసాదు సమాజ ఉద్ధరణకు, ధర్మపరిరక్షణకు కర్పూరంలా త్యాగం చేసిన ఏకైక వ్యక్తి అన్నారు. ఎస్.ఈశ్వరరెడ్డి మాట్లాడుతూ టీటీడీలో అనేక సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. ఈసంతాపసభలో ఎస్ఎస్ఎఫ్ డివిజనల్ కన్వనర్ వెంకటేశ్వర్లు, బీఎస్పీ రాజేశ్వరరెడ్డి, అంకాళయ్య, ధర్మప్రచారక్ వీరయ్య, జనహిత ఏకోపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విరజానంద స్వామి

విగ్రహం ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

ఖాజీపేట: హిందూపురంలో దేవాలయం విగ్రహం ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆర్యవైశ్యులు డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలోని సూపరింటెండెంట్ మాధవీలత, ఏఎస్ఐ సుబ్బారావుకు వాసవీక్లబ్ ప్రెసిడెంట్ డి.లక్ష్మీకుమార్, జివి సుబ్బయ్య, తాతా హరి, తాతా సుబ్రమణ్యం, జిల్లా అడ్మినిస్ట్రేషన్ తాతశెట్టి నారాయణ, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మాకం రామక్రిష్ణ, ట్రెజరర్ కె.సుబ్బారావులు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

యువతను విస్మరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పుట్టగతులుండవు

బ్రహ్మంగారిమఠం : యువతకు ఉద్యోగం, ఉపాధి అవకాశాలు చూపించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలం చెందాయని సీపీఐ జిల్లా కార్యదర్శి జి.ఈశ్వరయ్య అన్నారు. సోమవారం ఏఐవైఎఫ్ జిల్లాస్థాయి శిక్షణా తరగతులకు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నరేంద్రమోదీ యువతకు 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామనిచెప్పి మాట తప్పడం దుర్మార్గమైన చర్య అన్నారు. మూడు సంవత్సరాలు గడిచినా ఇప్పటి వరకు ఒక్క నిరుద్యోగి కూడా ఉద్యోగం ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్రంలో చంద్రబాబునాయుడు కూడా నిరుద్యోగులకు ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి ఆ మాటే విస్మరించారన్నారు. ఏఐటీయూసి మాజీ జిల్లా కార్యదర్శి రామయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయుడు సత్తార్‌లు రాజకీయ అర్థశాస్త్రాన్ని వివరించారు. ఈ శిక్షణ తరగతుల్లో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి పామిలేటి, రమణ, శ్రీరాములు, బి.మఠం సిపిఐ కార్యదర్శి హృదయనాథ్, మహేష్, వెంకటేష్, నారాయణ, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

కానపల్లె అంగన్‌వాడీ కార్యకర్తపై విచారణ

ప్రొద్దుటూరు కల్చరల్: మండలంలోని కొత్తపల్లె పంచాయతీ కానపల్లెలో అంగన్‌వాడీ కార్యకర్తపై వచ్చిన ఫిర్యాదులపై ఐసీడీఎస్ రూరల్ ప్రాజెక్ట సీడీపీవో నిర్మలాదేవి సోమవారం విచారణ చేపట్టారు. గర్భవతులు, బాలింతల వివరాలను సేకరించారు. కార్యకర్త జనన తేదీపై, పౌష్టికాహారం పంపిణీపై ఆమెకు ఫిర్యాదు అందింది. ఈమేరకు విచారణ చేయగా పౌష్టికాహారం సక్రమంగా పంపిణీ చేసినట్లు సీడీపీవో వివరించారు.

సినిమా గైడ్

ప్రొద్దుటూరు

సుధ :	లై
వెంకటేశ్వర :	జయ జానకి నాయకి
బీవీఎస్:	గౌతమ్ నంద
ఆరవేటి:	నేనే రాజు నేనే మంత్రి
అర్చన :	లక్ష్మీకటాక్షం
చాంద్ :	అంధగాడు
సినీ హబ్: స్క్రీన్-1:	నేనే రాజు నేనే మంత్రి
స్క్రీన్ -2 :	జయ జానకి నాయకి
స్క్రీన్ -3 :	ఫిదా

వినాయక మండపాలకు
విద్యుత్తు కనెక్షన్లు తీసుకోవాలి

ప్రొద్దుటూరు పుట్టపర్తి సర్కిల్:వినాయక విగ్రహాల మండపాలకు విద్యుత్తు సరఫరా కోసం వాటి నిర్వాహకులు విద్యుత్తు శాఖ నుంచి తాత్కాలిక కనెక్షన్లను తీసుకోవాలని ఆశాఖ ప్రొద్దుటూరు పట్టణ ఏడీఈ శ్రీనివాసులరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఉపయోగించే విద్యుత్తు లోడ్‌ను బట్టి డిపాజిట్ చెల్లించాలన్నారు. 250 వాట్స్‌కు రూ.600, 500 వాట్స్‌కు రూ.1100, వెయ్యివాట్స్‌కు రూ.2,350, 1500 వాట్స్‌కు రూ. 3,100, 2000 వాట్స్‌కు రూ.3,850, 2,500 వాట్స్‌కు రూ.4,600లు డిపాజిట్ చెల్లించాలన్నారు.

ఆర్టీసీలో రాయితీతో ప్రయాణం

ప్రొద్దుటూరు కల్చరల్: వనిత ఫ్యామిలీ కార్డును తెల్లరేషన్‌కార్డుదారులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ డీఎం హరి తహసీల్దారు వెంకటరెడ్డిని కోరారు. సోమవారం తహసీల్దారును డీఎం కలిసి మాట్లాడారు. తెల్లరేషన్‌కార్డు దారులందరికీ రాయితీతోకూడిన ప్రయాణాన్ని కల్పిస్తామన్నారు. ఇందుకు డ్వాక్రా మహిళల సాయం తీసుకోనున్నట్లు డీఎం పేర్కొన్నారు.

వైసీపీ అధికారంలోకి వస్తే అరాచకమే

● ప్రొద్దుటూరు టీడీపీ నేతలు


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

ప్రొద్దుటూరు పుట్టపర్తి సర్కిల్: ప్రతిపక్షంలో ఉంటూనే రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటున్న వైసీపీ పొరపాటున అధికారంలోకి వస్తే రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తుందని ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ నాయకులు విమర్శించారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీడీపీ జిల్లా కార్యదర్శి గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గంటశాల వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ వైఎస్.జబిబుల్లా, మహిళా అధ్యక్షురాలు కోనేటి సునంద, తెలుగుయువత నాయకులు సిద్దయ్య, మాజీ కౌన్సిలర్ ఎర్రన్న, పార్టీ నాయకులు రసూల్ తదితరులు మాట్లాడుతూ వై సీపీ నవరత్నాలను ప్రజలెవ్వరూ నమ్మరన్నారు. వాటినన్నింటిని ఇప్పటికే టీడీపీ ప్ర భుత్వం అమలు చేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటిని ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. రుణమాఫీ, రేషన్‌కార్డులు, పింఛన్లు, పక్కా ఇళ్లు, రుణలు ఇచ్చామన్నారు. అన్ని వర్గాల వారికి ప్రత్యేక కార్పోరేషన్లు ఏర్పాటు చేసి చంద్రబాబునాయుడు ప్రభుత్వం వారి అభివృద్ధికి చేయూతనిస్తోందన్నారు. స్థానికంగా వైసీపీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి అభివృద్ధిని అడ్డుకుంటున్నాడన్నారు. ప్రజలకు తాగునీరు అందించే కుందూ పెన్నా వరద కాల్వ పనులు జరగనీయడంలేదన్నారు. పేదల ప క్కా ఇళ్ల కేటాయింపును అడ్డుకుంటున్నాడన్నారు. మద్యం దుకాణాలకు వ్యతిరేకంగా ప్రకటనలిచ్చి ప్రజలను రెచ్చగొడుతున్నాడన్నారు. ఆయన హయాంలో నియోజకవర్గంలో ఏ మంచి పనికి సహకరించలేదన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో తప్పక టీడీపీనే గెలుస్తుందన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhra Jyothi

● మీకు సమస్యలుంటే ఈ కింది నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు.

- ● ప్రొద్దుటూరు - 9985411190
- ● పుట్టపర్తి సర్కిల్, - 9000885325
- ● క్రైం - 9490633105
- ● కల్చరల్ - 9966349431
- ● టౌన్ - 9866885470
- ●ప్రొద్దుటూరు అర్బన్ -8341751401
- ● రాజుపాళెం - 9642093626

మట్కా మహమ్మారిని తరమికొట్టాలి




ప్రొద్దుటూరులో పరివర్తన ర్యాలీలో పాల్గొన్న సీఐలు సదాశివయ్య, వెంకటశివారెడ్డి

ప్రొద్దుటూరు క్రైం : మట్కా జూదం వల్ల ఇప్పటికే ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయాయని, మట్కాకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని, మట్కా మహమ్మారిని తరిమికొట్టాలని అర్బన్ సీఐ వెంకటశివారెడ్డి, వన్‌టౌన్ సీఐ వెంకటశివారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా ఎస్పీ ఆదేశానుసారం అర్బన్ సర్కిల్, వన్‌టౌన్ సర్కిల్ పరిధుల్లో వేర్వేరుగా విద్యార్థినీ విద్యార్థులతో పరివర్తన ర్యాలీలు నిర్వహించారు. ఉదయం స్థానిక వన్‌టౌన్ సర్కిల్‌లో సీఐ వెంకటశివారెడ్డి పరివర్తన ర్యాలీని ప్రారంభించగా, ఈ ర్యాలీలో ఉర్దూ జూనియర్ కాలేజీ, ఆర్ట్సుకాలేజీ విద్యార్థులు పాల్గొనగా, వన్‌టౌన్ పరిధిలోని గాంధీరోడ్డు, ఆర్ట్సుకాలేజీరోడ్డు, వినాయకనగర్, వసంతపేట, రామేశ్వరం, మిట్టమడి ప్రాంతాల్లో కొనసాగింది. అదే విధంగా సోమవారం సాయంత్రం గాంధీరోడ్డులోని గాంధీ విగ్రహం వద్ద పరివర్తన ర్యాలీని అర్బన్ సీఐ సదాశివయ్య ప్రారంభించగా, ర్యాలీ గాంధీరోడ్డు, టీబీ రోడ్డు, రాజీవ్ సర్కిల్ మీదుగా అర్బన్ సర్కిల్ కార్యాలయం వరకు సాగింది. ర్యాలీలో జీవనజ్యోతి, శారదా, దీప్తి జూనియర్ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఆయా విద్యాసంస్థల, కళాశాలల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులతో పాటు ఎస్ఐలు మధుమల్లేశ్వరరెడ్డి, నరసయ్య, సురేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఇరువురు విద్యార్థులకు గాయాలు

జమ్మలమడుగు రూరల్: జమ్మలమడుగు పట్టణంలోని సంజాముల మోటు సమీపంలో సోమవారం సైకిల్‌లో ఇరువురి విద్యార్థులను ఆటో ఢీకొని తీవ్ర గాయాలు అయ్యాయి. ఈఘటనలో ఎం.నవీన్ (9వ తరగతి) మోరగుడి గ్రామం కాగా సుధీర్ 10వ తరగతి సిరిగేపల్లి గ్రామం. ఇద్దరు కలిసి మోరగుడి వద్ద ఉన్న హోటల్ వద్ద ఎన్‌సీసీ యూనిఫాం కోసం సైకిల్‌లో బయల్దేరారు. ఎదురుగా వచ్చిన ఆటో ఢీకొని గాయాలు అయ్యాయి. సుధీర్ అనే విద్యార్థిని కడపకు తరలించినట్లు బాధితుని బంధువులుతెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆటా జాతీయ అవార్డుకు ఎంపిక

ఎర్రగుంట్ల: ఎర్రగుంట్ల మండలంలోని చిలమకూరు జడ్పిహైస్కూల్‌లో తెలుగు ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న బద్రిపల్లె శ్రీనివాసులు ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రతి ఏటా అవార్డీ టీచర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఇచ్చే అవార్డుకు ఎంపికైనట్లు తెలిపారు. ఈమేరకు తనకు వాట్సఅప్‌లో సమాచారం వచ్చినట్లు తెలిపారు. ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రాచలంలో అక్టోబర్ 8న ఈ అవార్డును తనకు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

గ్రామ రెవెన్యూ సహాయకుల వేతనాలు పెంచాలి

ముద్దనూరు: తెలంగాణ రాష్ట్రంలో వీఆర్‌ఏలకు అక్కడి ప్రభుత్వం న్యాయం చేస్తున్న విధంగా తమకు రాష్ట్రం ప్రభుత్వ న్యాయం చేయాలని వీఆర్‌ఏలు సోమవారం తహసీల్దారు రమకు వినతిపత్రం అందించారు. అందులో భాగంగా వీఆర్‌ఏల సంఘం అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ ఎన్నికల ముందు సీఎం చంద్రబాబునాయుడు వీఆర్‌ఏలను నాల్గవ తరగతి ఉద్యోగులగా గుర్తించి కనీసవేతనం రూ.15వేలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలవుతున్నా ఇచ్చిన హామీ ఊసేలేదన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏల వైస్ ప్రసిడెంట్ తలారి సంజన్న, కోశాధికారి రెడ్డెన్న, ట్రెజరర్ రమణయ్య , వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగుల న్యాయమైన కోర్కెలు తీర్చండి



కేంద్ర ప్రభుత్వ వైఖరిపై వ్యతిరేకంగా నినాదాలు ఇస్తున్న జీడీఎస్‌లు

ప్రొద్దుటూరు అర్బన్: గ్రామీణ తపాలా ఉద్యోగులను వెట్టిచాకిరీ నుంచి విముక్తులను చేసి వారి న్యాయమైన కోర్కెలు తీర్చాలని ఆల్ ఇండియా తపాలా డాక్ సేవక్స్ యూనియన్ డివిజన్ సెక్రటరీ వి.సి.వెంకటరాముడు విమర్శించారు. సోమవారం 6వ రోజు డాక్ సేవక్స్ సమ్మెలో భాగంగా హెడ్‌పోస్టాఫీసు నుంచి పుట్టపర్తి సర్కిల్ వరకు డివిజన్ పరిధిలోని 400 మంది డాక్ సేవక్స్ నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటరాముడు మాట్లాడుతూ నరేంద్రమోదీ నిరంకుశ విధానాలను వ్యతిరేకంగా ఇన్ని రోజులు సమ్మె చేసిన యూనియన్ మన దేశంలో డాక్ సేవక్స్ యూనియన్ ఒక్కటే అన్నారు. పోస్టల్ డిపార్టుమెంట్ యూనియన్ నేతలు డాక్ సేవక్స్ సమ్మెను విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం చర్చలకు పిలిచి డిమాండ్ల పరిష్కారంలో దాటవేత ధోరణితో వ్యవవహరించడంతో చర్చలు విఫలమయ్యాయన్నారు. కమలేష్‌చంద్ర కమిటీ సిఫార్సులు అమలు చేసి డాక్ సేవక్స్ జీతాలు పెంచాలన్నారు. ప్రభుత్వం వేసిన కమిటీ ఇచ్చిన నివేదికను అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వ పాలకులకు మనస్సు రావడంలేదన్నారు. 8 గంటలు విధానం అమలు చేసి జీడీఎస్‌లను రెగ్యులర్ ఉద్యోగులుగా క్రమబద్ధీకరించాలన్నారు. ఏళ్ల తరబడి పోస్టల్ శాఖను నమ్ముకుని చాలీచాలని జీతాలతో పనిచేశామన్నారు. ప్రభుత్వం దిగి వచ్చే వరకు సమ్మెను కొనసాగిస్తామన్నారు. విభిన్న శక్తులకు బుద్ధిచెప్పుతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా నరేంద్రమోదీ డౌన్.. డౌన్, అరుణ్‌జెట్లీ డౌన్ డౌన్, మోదీ నిరంకుశ విధానాలు నశించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పులివెందుల వల్లూరు, కమలాపురం, దువ్వూరు, ముద్దనూరు, లావనూరు, కొండాపురం, ప్రొద్దుటూరు ప్రాంతాల నుండి 400 మంది జీడీఎస్‌లు పాల్గొన్నారు.

ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి

సీనియర్ సిటిజన్ దినోత్సవంలో వక్తలు



ప్రొద్దుటూరు టౌన్: సీనియర్ సిటిజన్లకు ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.రామిరెడ్డి, గాజులపల్లి రామచంద్రుడు పేర్కొన్నారు. మంగళవారం గాజుపల్లి పెద్దసుబ్బమ్మ అండ్ పెద్దసుబ్బయ్యగార్ల సేవా ట్రస్టు ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్‌డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్లకు ప్రభుత్వం ద్వారా అందుతున్న ప్రయోజనాలు, రాయితీలపై చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైల్వేలో సీనియర్ సిటిజన్లకు సమ్మర్‌పాస్ ఆధారంగా 80 శాతం రాయితీ ఉందన్నారు. 65 సంవత్సరాలు నిండిన సీనియర్లకు తిరుమల, శ్రీశైలం, షిర్డి ఆలయాల్లో ప్రత్యేక ఉచిత దర్శనం, ఆర్టీసీలో 25 శాతం రాయితీ ఉందని తెలిపారు. వృద్ధులకు ప్రొటెక్షన్ పేరెంట్స్ యాక్టు ద్వారా ప్రభుత్వం అనేక సౌకర్యాలు, భద్రత కల్పిస్తోందన్నారు. బ్యాంక్ డిపాజిట్లపై 0.5 శాతం అదనపు వడ్డీ రాయితీ ఇచ్చారని, ప్రదానమంత్రి వయోవందన పథకం ద్వారా ఎల్ఐసీ, పోస్టల్ డిపాజిట్లపై 2018 వరకు నెలకు 8 శాతం వడ్డీ ఇస్తుందని, వీటిని వృద్ధులు ఉపయోగించుకోవాలన్నారు. రిటైర్డు డీఎంహెచ్‌వో డాక్టర్ గోపాల్‌రెడ్డి వృద్ధులు ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాధులు, నివారణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నారాయణరెడ్డి, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు కళావతి, టౌన్‌బ్యాంకు శ్రీరాములు గోవిందరాజులు, పుష్పరాజు, లక్ష్మణ్ణ, శంకర్, రహమతుల్లా, గురప్ప, పుల్లారెడ్డి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా ట్రాఫిక్

ఇబ్బందుల్లో ప్రజలు ● చోద్యం చూస్తున్న అధికారులు





కడప, రవీంద్రనగర్ : కడప నగరంలో ట్రాఫిక్ సమస్య అస్తవ్యస్తంగా వుంది. ఈ మధ్యకాలంలో ట్రాఫిక్ విపరీతంగా పెరిగి పోయింది. ఆటోలు, వాహనాలు, బస్సులు ఎక్కడపడితే అక్కడ ఆపడం సర్వసాధారణమైంది. ముఖ్యంగా ఆటోవాళ్ల ఇష్టారాజ్యంగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. టూ వీలర్స్ లైసెన్స్ లు లేకుండా చిన్న పిల్లలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. నగరంలో ఆటోలు ఎక్కువగా వుండడం వల్ల విపరీతమైన స్పీడుగా పోవడం ప్యాసింజర్ కనబడితే సడన్‌గా నడిరోడ్డుపై ఆపడం ఎక్కడపడితే అక్కడ నిలపడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఆటోలు సడన్‌గా నిలుపడం వల్ల వెనుక వచ్చే వాహనం ఢీకొట్టడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. బస్సులు కూడా విపరీతమైన స్పీడుగా పోవడం ఎక్కడ పడితే అక్కడ ఆపడం వల్ల కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి. కొన్ని ఆటోలకు పర్మిట్లు వుండవు. లైసెన్స్ లు వుండవు. ఇష్టారాజ్యంగా అడ్డదిడ్డంగా వాహనాలను నడపడం వల్ల ట్రాఫిక్ సమస్యతో పాటుగా అనేక ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా వున్నాయి. ట్రాఫిక్‌సమస్యతో పాటు ప్రమాదాలు నియంత్రించడానికి అధికారులు చర్యలతో పాటు వ్యక్తిగత అవగాహన ఆలోచన ఎంతో అవసరం. దీన్ని దృష్టిలో వుంచుకొని ప్రతి వాహనదారుడు వాహనాన్ని నడపడం వల్ల ట్రాఫిక్ సమస్య ప్రమాదాలను అరికట్ట వచ్చు. ట్రాఫిక్ అరికట్టాలంటే ఆటోలపై పూర్తి నిఘా పెట్టాల్సిన అవసరం ఉంది. అలాగే వాహనదారులకు అవగాహన సదస్సులు పెట్టి సూచనలు, సలహాలు ఏర్పాటు చేయాలి. అధికారులు తగినన్ని జాగ్రత్తలు తీసుకుంటే ట్రాఫిక్ సమస్య నివారించి ప్రమాదాలు తగ్గించవచ్చు.

హాస్టల్ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ

● గూడుబాయ్,
సహాయ బీసీ సంక్షేమాధికారి, కడప డివిజన్



ఇంటర్వ్యూ

కడప, కోటిరెడ్డి సర్కిల్: కడప డివిజన్ పరిధిలోని 21 బీసీ హాస్టళ్లలోని విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు సహాయ బీసీ సంక్షేమాధికారి గూడుబాయ్ తెలిపారు. శాఖ పరంగా విద్యార్థులకు అందిస్తున్న పలు సేవల గురించి ఆయన ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో వెల్లడించారు.

ప్రశ్న: ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యార్థులకు ఎలాంటి సదుపాయాలు కల్పించారు?

జవాబు: ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు ఆయా పాఠశాలల్లో అందించాం. కాగా అందరికీ నోట్ పుస్తకాలను పూర్తిగా సరఫరా చేశాం. ఆయా హాస్టళ్లకు విద్యార్థులకు అందించాం.

ప్రశ్న: చలికాలం వస్తోంది బెడ్‌షీట్స్ అందరికీ అందించారా..?

జవాబు: విద్యార్థికి రెండేసి చొప్పున కొత్త బెడ్‌షీట్స్ అందించాం. దీనిపై ఎక్కడా ఎలాంటి సమస్య లేదు

ప్రశ్న: దుస్తుల పరిస్థితి ఏమిటి..?

జవాబు: ఇప్పటికే చాలా వరకు దుస్తులు హాస్టళ్లకు సరఫరా చేశాం. మిగిలినవి కూడా కుట్టడం పూర్తి కావొచ్చింది. నాలుగైదు రోజుల్లో అందించే ఏర్పాట్లు చేస్తున్నాం.

ప్రశ్న: పదోతరగతి విద్యార్థులపై ఎలాంటి శ్రద్ధతీసుకున్నారు?

జవాబు: ఇప్పటినుంచే వారి పట్ల శ్రద్ధ పెట్టాం. అందులో భాగంగానే ట్యూటర్లను ఏర్పాటు చేశాం. తరగతులు కూడా ప్రారంభించాం. త్వరలో పాఠశాల పుస్తకాలను పంపిణీ చేయనున్నాం

ప్రశ్న: ప్రస్తుత సీజన్‌లో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు: రుబెల్ల టీకాలను వేయించాం. అంటువ్యాధులు ప్రబలకుండా ముందుస్తు జాగ్రత్తలు చేపట్టాం. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయిస్తున్నాం

రౌడీషీటర్ అరాచకాలకు అడ్డుకట్ట వేయాలి

కడప, అర్బన్ : కడప నగరం సుందరయ్యనగర్‌లో వున్న రౌడీషీటర్ అరాచకాలకు అడ్డుకట్ట వేయాలని సీపీఎం నగర కార్యదర్శి రామమోహన్ ప్రభుత్వాధికారులను కోరారు. సీపీఎం నగర కమిటీ కార్యాలయంలో సోమవారం విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. సుందరయ్యనగర్‌లోని ప్రధానరోడ్డు పక్కన అంగన్‌వాడీ కేంద్రం, గ్రంథాలయం కోసం స్థలాన్ని కాలనీ ఏర్పాటు చేసినప్పటి నుంచి కేటాయించి వున్నారన్నారు. ఈ స్థలాన్ని రౌడీషీటర్ అతని అనుచరులు కబ్జా చేయాలని ప్రయత్నం చేశారన్నారు. ఈ విషయాన్ని రెవెన్యూ అధికారులు దృష్టికి తీసుకు వచ్చామన్నారు. సోమవారం అక్కడ అంగన్‌వాడీ కేంద్రం బోర్డు రాసి స్థలంలో పాతామన్నారు.ఈ విషయం గమనించిన రౌడీషీటర్ అతని అనుచరులు నలుగురు బోర్డును తొలగించారన్నారు. ఈ విషయమై రిమ్స్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. పోలీసులు తక్షణమే కేసు నమోదు చేసి రౌడీషీటర్‌పై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెన్నయ్య, నగర కమిటీ సభ్యుడు ఆదినారాయణ పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలు కబ్జా కోరల నుంచి కాపాడాలి

కడప, రవీంద్రనగర్ : సాయిబాబా కాలనీకి సంబంధించిన ప్రభుత్వ స్థలాలను భూకబ్జాదారుల కోరల నుంచి కాపాడాలని ఆర్‌సీపీ నగర కమిటీ సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో గ్రీవెన్‌సెల్‌లో కలెక్టర్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాజు, ప్రసాద్, రమేష్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

'ఉక్కు పరిశ్రమ కోసం పోరాడుతా'

కడప, రవీంద్రనగర్ : వచ్చే శాసనసభ సమావేశాల్లో ఉక్కు పరిశ్రమ కోసం పోరాడుతానని ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఆర్‌సీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సోమవారం 46వ రోజున 46 మంది దీక్షలో పాల్గొన్న విద్యార్థులకు పూలమాలలు వేసి మాట్లాడారు. జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీని నిర్మిస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హామీ ఇచ్చారు, కానీ దాని నిర్మాణానికి ఇసుమంతైనా స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. కడప కేంద్రంగా 46 రోజుల నుంచి దీక్షలు చేస్తుంటే అధికారులు కానీ ప్రజాప్రతినిధులు కానీ స్పందించకపోవడం దారుణమన్నారు. పార్లమెంట్ సాక్షిగా సాక్షాత్తు ప్రధాని రాష్ట్రానికి స్పెషల్ స్టేటస్‌ని, వెనుకబడిన రాయలసీమ ప్రాంతానికి ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించడం జరిగింది. అయితే నేడు స్పెషల్ స్టేట స్‌ప్యాకేజీ లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దీక్షలో ప్రసాద్, డైట్ కాలేజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



దీక్షలో పాల్గొన్న వారికి మద్దతు తెలుపుతున్న ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి

ఉపాధి కూలీలకు డబ్బులు చెల్లించాలి



ధర్నాలో మాట్లాడుతున్న సంఘం నాయకులు

కడప అర్బన్ : నెల రోజులనుంచి జిల్లాలో ఉపాధి కూలీలకు డబ్బులు చెల్లించలేదని దీంతో అనేక అవస్థలు పడాల్సి వచ్చిందని వెంటనేచెల్లించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం మాజీ గౌరవాధ్యక్షులు పులిక్రిష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. కలెక్టరేట్ వద్ద సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. ధర్నానుద్దేశించి వారు మాట్లాడుతూ అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు జ్యోతి, చెన్నయ్య, వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.

స్వీపింగ్ మిషన్‌కు మరమ్మతులు చేపట్టాలి

కడప, ప్రకాష్‌నగర్ : నగరంలోని ప్రధాన వీధులను శుభ్రపరచే స్వీపింగ్ యంత్రాన్ని వెంటనే మరమ్మతులు చేపట్టాలని సీపీఐ నాయకులు చంద్ర, వెంకటశివ డిమాండ్ చేశారు. సోమవారం నగరపాలక కార్యాలయం ప్రాంగణంలో వున్న స్వీపింగ్ మిషన్‌ను వారు పరిశీలించి మాట్లాడారు. రూ.50లక్షలు విలువ గల యంత్రాన్ని అధికారులు నిర్లక్ష్యంగా వదిలి వేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు విజయలక్ష్మీ, దస్తగిరి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

సినిమాగ్రేడ్

కడప సినిమాలు

మురళి	: జయజానకి నాయక
రవి	:నేనే రాజు నేనే మంత్రి
సుధ	: ఫిదా
ప్రతాప్	: ఆనందో బ్రహ్మ
అమీర్	: టాయిలెట్ ఏక్ ప్రేమకథ
రమేష్	: గౌతమ్‌నంద
తాహిర్	: జనతాగ్యారేజ్
అప్సర	: లై
రాజా	: నక్షత్రం
ఎస్ఆర్	: లై

ఆంధ్రజ్యోతి
రాయచోటి
4
కడప ▪ మంగళవారం 22 ఆగస్టు 2017
రాయచోటి ▪ రాయచోటి టౌన్ ▪ రాయచోటి రూరల్ ▪ లక్కిరెడ్డిపల్లె ▪ సంబేపల్లె
రామాపురం ▪ చిన్నమండెం ▪ గాలివీడు

ఘనంగా సోమవారం అమావాస్య పూజలు

రాయచోటిటౌన్: పట్టణంలోని భద్రకాళీ సమేత వీరభద్రాలయంలో సోమవారం అమావాస్య రావడంతో పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని రావిచెట్టుకు పసుపు, కుంకుమలతో ప్రత్యేకంగా అలంకరించి ఆలయ ఈవో మంజుల ఆధ్వర్యంలో పూజలు చేశారు. అమావాస్య సోమవారం రోజు మహిళలు రావిచెట్టుకు పూజలు చేయడం వలన దీర్ఘసుమంగళి, దీర్ఘాయిష్షుతో వర్ధిల్లుతారని ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు.

కర్రసాముకు కాటిమాయకుంట విద్యార్థుల ఎంపిక


ఎంపికైన విద్యార్థులు

రాయచోటిరూరల్: సెప్టెంబర్ 2, 3వ తేదీల్లో కడప జిల్లా కేంద్రంలోని చంద్రమౌళీ హైస్కూల్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి కర్రసాము పోటీలకు మండల పరిధిలోని కాటిమాయకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు జయన్న, వ్యాయామ ఉపాధ్యాయుడు రెడ్డెయ్య తెలిపారు. గత కొంత కాలంగా కర్రసాములో తర్ఫీదు పొందుతున్న 9 మంది విద్యార్థులు మండల, నియోజకవర్గ, జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనపర్చి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు వారు తెలిపారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రజక సంఘం నాయకులు

రాయచోటిటౌన్: సమాజంలో అత్యంత వెనుకబడిన రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని రజక సంఘం అధ్యక్షుడు రమేష్‌బాబు, కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ గుణభూషణ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. దేశంలోని 17 రాష్ట్రాల్లో రజకులను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు షెడ్యూల్ కులాలుగా గుర్తించడంతో అక్కడ రజకులు సామాజికంగా, సాంఘికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 30 లక్షల మంది రజకులు ఎటువంటి ఆదరణ లేక బీసీలుగానే మిగిలిపోయారని, ప్రభుత్వం వెంటనే రజకులను ఎస్సీ జాబితాలో చేర్చి దోబీఘాట్లు కట్టించి నీటి వసతి కల్పించాలన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

సంబేపల్లె: తహసీల్దార్ కార్యాలయంలో మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని తహసీల్దార్ చంద్రమ్మ సోమవారం సిబ్బందికి సూచించారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కార్యాలయం చుట్టూ మొక్కలు నాటి నీరు పోశారు. ప్రస్తుత సమాజంలో రోజు రోజుకు పెరిగిపోతున్న కాలుష్యాన్ని నివారించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచాలన్నారు. కార్యక్రమంలో డీటీ ఉస్మాన్‌సాహెబ్, సీనియర్ అసిస్టెంట్ నారాయణస్వామి, జూనియర్ అసిస్టెంట్ శోభారాణి, వీఆర్‌వోలు, గ్రామసేవకులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతోనే పర్యావరణ కాలుష్య నివారణ

రాయచోటిటౌన్: మొక్కల పెంపకంతోనే పర్యావరణ కాలుష్యాన్ని నివారించవచ్చని ఎంఈవో రామక్రిష్ణమూర్తి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని వరిగ పాపిరెడ్డిగారిపల్లె పాఠశాలలో వృక్షరక్షణ సమితి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని, స్వచ్ఛమైన గాలిని అందివ్వాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచి సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో వృక్షరక్షణ సమితి అధ్యక్షుడు తులసీశ్వర్‌రెడ్డి, మానవత సంస్థ అధ్యక్షుడు బ్రహ్మానందరెడ్డి, ఉపాధ్యాయులు శివారెడ్డి, వెంకట్రమణ తదితరులు పాల్గొన్నారు.



మట్కా ఆడొద్దు.. జైలుపాలు కావొద్దు....

రాయచోటిటౌన్: మట్కా ఆడవద్దు, జైలు పాలుకావద్దంటూ సోమవారం రాయచోటి పోలీసుల ఆధ్వర్యంలో పరివర్తన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్‌సీఐ మహేశ్వర్‌రెడ్డి, ఎస్ఐలు రమేష్‌బాబు, మహమ్మద్‌రఫీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆటో డ్రైవర్లు, విద్యార్థి సంఘాల నాయకులు, డిగ్రీ కళాశాలల విద్యార్థులు ప్లకార్డులు చేతపట్టుకుని పోలీస్ స్టేషన్ నుంచి గాలివీడు రోడ్డు, కంసలవీధి, ఠాణా, నేతాజీసర్కిల్ మీదుగా బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువత సన్మార్గంలో పయనించి సమాజాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు కొనసాగుతున్నా, మట్కా, జూదం జరుగుతున్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.



రామాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

మంచి పరివర్తన కలిగి ఉండాలి

లక్కిరెడ్డిపల్లె: ప్రతి మనిషి జూదాలకు దూరంగా మంచి పరివర్తన కలిగి ఉండాలని సీఐ పుల్లయ్య పేర్కొన్నారు. సోమవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మనిషి పరివర్తన, మట్కాపై మూడు రోడ్ల కూడలి నుంచి పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ పుల్లయ్య మాట్లాడుతూ మట్కా, జూదాలతో కుటుంబాలు బజారు పాలు అవుతాయని, జూదాలకు దూరంగా ఉండి కుటుంబాలను పోషించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ సురేష్‌రెడ్డి, ఏఎస్ఐ భాస్కర్, కానిస్టేబుల్ నరసింహులు, గంగాధర్‌రెడ్డి, గంగాధర, నాగేంద్ర, యర్రంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మట్కా మత్తుకు దూరంగా ఉండాలి

సంబేపల్లె: మట్కా, మత్తుకు దూరంగా ఉండాలని ఎస్ఐ సయ్యద్‌హసం తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి పరివర్తన ర్యాలీని చేపట్టారు. అనంతరం బస్టాండు కూడలిలో మానవహారం ఏర్పడి మట్కాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ చంద్రనారాయణ, పోలీసు సిబ్బంది, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మట్కా మహమ్మారిపై ర్యాలీ

రామాపురం: మట్కా మహమ్మారిపై సోమవారం పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవెంకటేశ్వర హైస్కూల్ విద్యార్థులతో మూడు రోడ్ల కూడలి నుంచి పోలీస్‌స్టేషన్, తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ సుబ్బరాయుడు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు, ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మట్కాజోలికి వెళ్లొద్దు

చిన్నమండెం: కుంబాలు ఆర్థికంగా చితికి పోయేలా చేసే మహమ్మారి మట్కా జోలికి వెళ్ళి జీవితాలను నాశనం చేసుకోవద్దని చిన్నమండెం తహశీల్దార్ మల్లికార్జున పేర్కొన్నారు. చిన్నమండెం పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం మట్కా పరివర్తన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం బస్టాండు ఆవరణలో మానవహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుళ్ళు ప్రసాద్, నాగేశ్వరరావు, పోలీసులు, బాలిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగిరెడ్డి, విద్యార్థులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



పరివర్తన ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు.. మానవహారంగా ఏర్పడ్డ విద్యార్థులు

ఎన్ని కుట్రలు పన్నినా నంద్యాలలో వైసీపీదే విజయం

● వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి వెంకటసుబ్బారెడ్డి

రాయచోటిటౌన్: ముఖ్యమంత్రితో సహా తెలుగుదేశం పార్టీ మంత్రులు, నాయకులు, ఎన్ని కుట్రలు పన్నినా నంద్యాల ఉప ఎన్నికలో వైసీపీ అభ్యర్థిదే అంతిమ విజయమని వైసీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి నూరం వెంకటసుబ్బారెడ్డి అన్నారు. సోమవారం ఆయన స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో వైసీపీ యూత్ సభ్యులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. నంద్యాలలో ఈనెల 23వ తేదీన జరగనున్న ఉప ఎన్నికలో వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి గెలుపు తథ్యమన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలైనా ఏ ఒక్క జిల్లానూ అభివృద్ధి చేయని ముఖ్యమంత్రి చంద్రబాబు నంద్యాల ఉప ఎన్నిక సందర్భంగా నంద్యాల రూపురేఖలు మార్చేస్తామని చెప్పడం సిగ్గుచేటన్నారు. క్యాబినెట్‌లో ఉండాల్సిన మంత్రులంతా నంద్యాల చుట్టూ తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డి వెంటే నడుస్తారన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఆదిరెడ్డి, స్టూడెంట్ యూనియన్ నాయకులు వేంపల్లె బాషా, చిట్టూరు ఎంపీటీసీ సగినాల శివశంకర్, వైసీపీ యూత్ నాయకులు మునిరెడ్డి, కిశోర్, యశ్వంత్, రమేష్, హజారుద్దీన్, సాయికిరణ్, గంగాధర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వైసీపీ రాష్ట్ర నాయకుడు వెంకటసుబ్బారెడ్డి, తదితరులు

దోమల నివారణకు సమిష్టి కృషి అవసరం

రామాపురం: ప్రస్తుత సీజన్‌లో వ్యాధుల తీవ్రతకు కారణం దోమలు ప్రబలడమేనని, వాటి నివారణకు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పీహెచ్‌సీ సీహెచ్‌వో రామాంజినేయులు అన్నారు. దోమల ఇవారణ, ప్రపంచ మలేరియా దినోత్సవంలో భాగంగా మండలంలోని కసిరెడ్డిగారిపల్లె పంచాయతీ కె. నారాయణపురం, కొత్తరోడ్డు నారాయణపురం, సూర్యనారాయణపురం, సుగాలిబిడికి, మంగళపల్లె గ్రామాల్లో వైద్య సిబ్బంది డీడీటీ పిచికారి చేశారు. దోమల నివారణకు డ్రైనేజీ కాలువల్లో, మురికికుంటల్లో కిరోసిన్ చల్లాలని, రాత్రివేళల్లో దోమతెరలు వాడాలని, వేపాకు పొగ వేయాలని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మలేరియా సబ్‌యూనిట్ అధికారి ప్రసాద్‌యాదవ్, సూపర్‌వైజర్ రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.


అబైట్ చల్లిస్తున్న వైద్య సిబ్బంది

పట్టణ పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

రాయచోటిటౌన్: ఇటీవల కురిసిన వర్షాలకు డ్రైనేజీలు పూడిపోయి వర్షపు నీరంతా లోతట్టు ప్రాంతంలోని ఇళ్లలోకి ప్రవేశించడంతో పారిశుధ్యం లోపించిందని, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కార్మికులు పట్టణ పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని మున్సిపల్ చైర్‌పర్సన్ నసిబున్‌ఖానం ఆదేశించారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అత్యవసర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాల్లో ప్రజారోగ్యం దృష్ట్యా ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. అలాగే ఈనెల 25న వినాయక చవితి, సెప్టెంబర్ 2 నుంచి 5వ తేదీ వరకు బక్రీద్ పండుగలు ఉన్నందున హిందూ, ముస్లింల సౌకర్యార్థం పట్టణంలో పారిశుధ్యం మెరుగునకు చర్యలు చేపట్టాలని, ప్రజల వైపు నుంచి ఫిర్యాదు రాకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శివప్రసాద్‌రాజు, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు

లక్కిరెడ్డిపల్లె: మండలంలోని కుర్నూతల అగ్రహారానికి చెందిన వినయ్ అనే యువకుడికి సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుడు లారీ క్లీనర్‌గా వెళుతూ జీవనం సాగించేవాడని, సోమవారం లారీ దిగి ద్విచక్రవాహనంలో లక్కిరెడ్డిపల్లె నుంచి కుర్నూతలకు వెళుతుండగా అప్పల్‌రాజుగారిపల్లె సమీపంలో ద్విచక్రవాహనం అదుపు తప్పి తలకు తీవ్రగాయాలయ్యాయి. 108 వాహనంలో లక్కిరెడ్డిపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం కడపరిమ్స్‌కు తరలించారు.


రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వినయ్

సామాజిక తనిఖీకి నివేదిక సిద్ధం చేస్తున్న ఉపాధి సిబ్బంది

పోరుమామిళ్ల : మండలంలో త్వరలో జరిగబోయే ఉపాధిహామీ పనులకు సంబంధించి జరిగే సామాజిక తనిఖీకి ఉపాధి హామీ పథకం సిబ్బంది రికార్డులను సిద్ధం చేస్తున్నారు. 2016 జూన్ నుంచి 2017జూన్ వరకు ఇంకుడు గుంతలు, పంట సంజీవని, ఇంటి దగ్గర, ప్రభుత్వ కార్యాలయాల్లో, రోడ్డుకు ఇరువైపులా మొక్కల పెంపకం, డంపింగ్‌యార్డు పనులు, రైతుల పొలాల్లో పండ్లతోటల పెంపకానికి సంబంధించి రూ.3.70కోట్లు నిధులు ఖర్చుచేశారు. ఈ పనులకు సంబంధించి సామాజిక తనిఖీ జరగనుంది. ఏ పంచాయితీల్లో ఎన్ని పనులు చేశారు. ఎంత ఖర్చుపెట్టారు తదితర వివరాలను సామాజిక తనిఖీ బృందం ముందు ఉంచేందుకు సీనియర్‌మేట్లు, ఫీల్డుఅసిస్టెంట్లు రికార్డులను సిద్ధం చేస్తున్నారు.







చనిపోయిన గొర్రె, మేక

గొర్రెలు, మేకలు చనిపోతున్నాయి

● ఇప్పటికే 200 మృతి ● పట్టించుకోని వైద్యాధికారులు ● లబోదిబోమంటున్న బాధితులు

బి.కోడూరు : మండల పరిధిలోని అమ్మవారిపేట, క్రిష్ణాపురంలో గొర్రెలకు, మేకలకు పారుడు రోగం రావడంతో దాదాపు 200 గొర్రెలు, మేకలు ఇప్పటికే చనిపోయాయి. దీంతో రైతులు లబోదిబోమంటున్నారు. పై గ్రామాలకు చెందిన రైతులు మధు, నడిపిగుర్రయ్య, గంగయ్య, మద్దెయ్య, కుందెళ్ల మద్దెయ్య మరో 10మంది రైతులు కలసి కరువు కాలంలో పంటలు పండకపోవడంతో, అప్పుసప్పు చేసి దాదాపు 2400 గొర్రెలు, 500 మేకలు తెచ్చి కాచుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. గత 20 రోజుల నుంచి గొర్రెలకు, మేకలకు పారుడు రావడం, తరువాత దగ్గు, నోటి నుంచి జొల్లు కారుస్తూ చనిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కొక్క గొర్రె రూ.10వేలు వెచ్చించి కొనుగోలు చేశా మని, ఒక్కసారిగా గొర్రెలన్నీ చనిపోవడంతో తీవ్రంగా నష్టపోయామని వారు కన్నీటి పర్యంతమవుతున్నారు. వైద్యాధికారులకు గొర్రెలు, మేకలు చనిపోతున్నాయి.. వైద్యం అందించాలని అడిగితే రేపు, మాపు అంటూ చెబుతున్నారన్నారు. ఇప్పటికే అందరివీ కలసి దాదాపు 200 గొర్రెలు చనిపోయాయి.ఇప్పటికైనా వైద్యాధికారులు గ్రామానికి వచ్చి గొర్రెలకు, మేకలకు వైద్యం అందించాలని, చనిపోయిన గొర్రెలకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు. ఈవిషయమై ఇన్‌చార్జి పశువైద్యాధికారి గురివిరెడ్డిని వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులో లేరు.

సారూ.. గొర్రెలను కాపాడండి



అప్పో, సప్పోచేసి ఒక్కో గొర్రెను రూ.10 వేలు పెట్టి కొనక్కుచ్చుకున్నాం. ఏం రోగమో ఏమో కళ్ల ముందరే చనిపోతున్నాయి. ఇప్పటికే చాలా గొర్రెలు చని పోయాయి. ఉన్న గొర్రెలు, మేకలకైనా వైద్యం చేసి కాపాడండి..

-నడిపి గుర్రయ్య, రైతు, క్రిష్ణాపురం

డాక్టర్‌కు చెప్పినా పట్టించుకోలేదు



గొర్రెలు పారుడు రోగంతో చనిపోతున్నాయని డాక్టర్, సిబ్బందికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదు. పెద్దసార్లు ఎవరైనా వచ్చి మా గొర్రెలకు వైద్యం అందించి కాపాడాలి, లేకపోతే మా జీవనోపాధి కోల్పోతాం.

-మధు, రైతు, క్రిష్ణాపురం

ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ఎమ్మెల్యే ఆగ్రహం



తహసీల్దార్ నరసింహులుతో చర్చిస్తున్న ఎమ్మెల్యే జయరాములు

బద్వేలు : గోపవరం మండలంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ఎమ్మెల్యే జయరాములు రెవెన్యూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం గోపవరం తహసీల్దార్ నరసింహులుతో భూఆక్రమణలపై చర్యలు చేపట్టాలంటూ ఎమ్మెల్యే చర్చించారు. గోపవరం మండలంలో కొంతమంది టీడీపీ నాయకులమంటూ ప్రభుత్వ భూములను తమ గుప్పెట్లో పెట్టుకున్నారని, అలాంటి వారిని ఉపేక్షించకుండా తక్షణం చర్యలు చేపట్టి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని తహసీల్దార్‌కు సూచించారు. టీడీపీ ప్రభుత్వం భూ ఆక్రమణలను సహించదని ఆయన పేర్కొన్నారు. గత కొన్ని నెలల నుంచి ఇంటిస్థలాలు మంజూరు చేయాలంటూ పేదవారు గుడిసెలు వేసుకొని ఉన్నారని, రెవెన్యూ అధికారులు తిరిగి రీసర్వేచేసి అర్హులైన పేదలందరికీ ఇంటిస్థలాలు మంజూరు చేయాలంటూ తహసీల్దార్‌కు ఎమ్మెల్యే సూచించారు. అధికారులు అందుబాటులో ఉండి, సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. నియోజకవర్గ పరిధిలో అర్హులైన నిరుపేదలందరికీ ఇంటి స్థలాలు, భూములు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రమణయ్య, టీడీపీ నేతలు కొంకుల రాంబాబు, శ్రీనివాసులరెడ్డి, వర్మ, తదితరులు పాల్గొన్నారు.

మట్కా జోలికెళ్లి.. జీవితాలను నాశనం చేసుకోవద్దు



పోరుమామిళ్లలో ర్యాలీ నిర్వహిస్తున్న సీఐ పద్మనాభన్

పోరుమామిళ్ల : మట్కా జోలికి వెళ్లి కుటుంబాలను నాశనం చేసుకోవద్దని పోరుమామిళ్ల సీఐ పద్మనాభన్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పరివర్తన కార్యక్రమంలో భాగంగా సోమవారం సాయంత్రం స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి ఆర్టీసీ బస్టాండు వరకు విద్యార్థినీ విద్యార్థులతో పరివర్తన బ్యానర్లతో ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ బ్టాండు వద్ద మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ చాలా మంది పేద, మధ్యతరగతి కుటుంబాల వారు మట్కా మహమ్మారి బారిన పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా పరివర్తన చెంది, సమాజంలో గౌరవప్రదమైన జీవనం సాగించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ పెద్దఓబన్న, నాగరాజు, హెడ్‌కానిస్టేబుల్ జాడ్జి, పుల్లన్న, తదితరులు పాల్గొన్నారు.

రేపు బీసీ కాపు కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

బద్వేలు : స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఈనెల 23వ తేదీ బీసీ, కాపు, కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 22వ తేదీ జరగాల్సిన ఈ ఇంటర్వ్యూలు అనివార్య కారణాల వల్ల వాయిదా వేశామని, ఈవిషయాన్ని గమనించి దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులు 23న జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. సంబంధిత బ్యాంకు మేనేజర్లు, కమిటీ సభ్యులు సంబంధిత అధికారులు హాజరు కావాలని తెలిపారు.

సామర్థ్యాల మెరుగుపై టెలీకాన్ఫరెన్స్

కాశినాయన : ఉపాధ్యాయుల్లో బోధనా సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు సోమవారం మండల పరిధిలోని స్కూల్‌కాంప్లెక్స్ కేంద్రాల్లో ఉపాధ్యాయులకు ఎఫ్‌సీఆర్‌టీ బృందంవారు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించినట్లు ఎంఈఓ బాలఓబయ్య తెలిపారు. కార్యక్రమంలో ఇంగ్లీష్, తెలుగు, పరిసరాల విజ్ఞానం, గణితం సబెక్టుల్లో నిష్ణాతులైన వారు పాఠశాల విద్యాభివృద్ధి కోసం ఉపాధ్యాయులకు పలు సూచనలు, సలహాలు చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులందరూ పాల్గొన్నారు.

ప్రతి పాఠశాలకు వంటగ్యాస్ కనెక్షన్ తీసుకోవాలి

కాశినాయన : మండలంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలకు వంటగ్యాస్ కనెక్షన్ కోసం ప్రధానోపాధ్యాయులు దరఖాస్తు చేసకోవాలని ఎంఈఓ బాలఓబయ్య తెలిపారు. ఇందుకోసం రూ.2,237లను ఎస్ఎంసీ అకౌంట్ నుంచి ప్రధానోపాధ్యాయులు డ్రా చేసుకోవాలని తెలిపారు. ఇందులో రూ.1600 డిపాజిట్, రూ. 589 సిలిండర్, రూ.50 పుస్తకం కోసం చెల్లించాలన్నారు.

బద్వేలులో ఆక్రమణల తొలగింపు



సిద్దవటంరోడ్డులో అక్రమ కట్టడాలను తొలగిస్తున్న టాస్క్‌పోర్స్ అధికారులు

బద్వేలు : మున్సిపాలిటీ పరిధిలోని ఆక్రమ కట్టడాలను సోమవారం టాస్క్‌ఫోర్స్ అధికారులు తొలగించారు. పట్టణంలోని సిద్దవటం రోడ్, నెల్లూరురోడ్‌లో అనుమతులు తీసుకోకుండా చేపట్టిన భవన నిర్మాణాల, కట్టడాల తొలగింపునకు టౌన్‌ప్లానింగ్ అధికారులు శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా జిల్లా పట్టణ ప్రణాళిక అధికారి రేవాపతి మాట్లాడుతూ పట్టణంలో నెల్లూరు రోడ్, సిద్దవటం రోడ్, ఆంజనేయనగర్, కొండారెడ్డిస్ట్రీట్, పలు ప్రాంతాల్లో అనుమతులు లేకుండా నిర్మించిన అక్రమ కట్టడాలను పూర్తిగా తొలగిస్తామన్నారు. ఇంటి యజమానులు భవన నిర్మాణం పనులు చేపట్టేటప్పుడు వారి స్థలం ఎంత వరకు ఉందో అంత వరకు మాత్రమే నిర్మాణాలను చేపట్టాలన్నారు. టౌన్‌ప్లానింగ్ అధికారుల ద్వారా భవన నిర్మాణానికి కావాల్సిన ప్లానింగ్‌ను తీసుకొని నిర్మాణాలను చేపట్టాలని, లేకపోతే తొలగిస్తామన్నారు. కార్యక్రమంలో టౌన్‌ప్లానింగ్ అధికారి బాలాని, టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్స్ రత్నంరాజు, జిలానిబాష, అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సినిమాగ్రేడ్

బద్వేలు

శేఖర్	నేనే రాజు, నేనేమంత్రి
నౌషాద్	జయ జానకి నాయక
లక్ష్మీనరసింహ	లై

పోరుమామిళ్ళ

వెంకటేశ్వర	జయ జానకి నాయక
దేశాయి	నేనే రాజు, నేనేమంత్రి

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhra Jyothi

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి.

బద్వేలు	9885304960
బద్వేలుటౌన్	9640614371
పోరుమామిళ్ల	9441284007
కలసపాడు	9491946171
కాశినాయన	9985408967
గోపవరం	8374482744
బి.కోడూరు	9441815476
అట్లూరు	8142454286

ఉక్కు పరిశ్రమ సాధనకు ఉద్యమం తీవ్రతరం

● రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ

ప్రొద్దుటూరు క్రైం : జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి ఉక్కు పరిశ్రమ ఏర్పాటుతోనే సాధ్యమని, ఈ ఉక్కు పరిశ్రమ సాధనే లక్ష్యంగా ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేద్దామంటూ వక్తలు తమ ప్రసంగాల్లో ముక్తకంఠంతో పిలుపు ఇచ్చారు. సోమవారం స్థానిక ఎన్జీవో హోం సభాభవనంలో సీఐటీయు జిల్లా కార్యదర్శి కొర్రపాటి సత్యనారాయణ అధ్యక్షతన యువతకు ఉపాధి - స్టీల్ ప్లాంట్ ఏర్పాటు అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ కడప జిల్లాకు ఉక్కు పరిశ్రమ అని చెప్పి, ఇపుడు ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం దగా చేస్తుందన్నారు. ఉక్కుపరిశ్రమ ఏర్పాటైతే జిల్లా రూపురేఖలు మారిపోతాయని, అలాగే ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎంతో మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చిన పాలకులు ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. ఉక్కు పరిశ్రమ సాధన కోసం పెద్ద ఎత్తున ఉద్యమం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దీనికి యువత కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమంలో భాగంగా 22వ తేదీన 24 గంటల దీక్ష చేయనున్నట్లు వక్తలు తీర్మానించారు. ఈ సమావేశానికి సీమాంధ్ర స్టూడెంట్స్ యూనియన్ నాయకులు సి.నరేష్, బహుజన ఐక్యవేదిక నాయకులు శివకృష్ణ, ఏపీఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బాలలక్ష్మయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్‌మాదిగ, సుబ్బారావు, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు శ్రీనివాసమూర్తి ఆచారి, నాగరాజు, రచయిత గోపాలక్రిష్ణ, నాగరాజు, ఎస్ఎఫ్ఐ నాయకులు డేవిడ్‌రాజ్, ఆర్‌డీఎఫ్ నాయకులు బాలరాజు, మాలమహానాడు రాష్ట్ర నాయకుడు విజయమోహన్, ఇమ్మానుయేలు, సీఐటీయు కార్యదర్శి సాల్మన్, విజయకుమార్, ఆర్ఎస్ఎఫ్ నాయకుడు ఓబులేసు తదితరులు హాజరయ్యారు.

అవీ.. ఇవీ..

సీనియర్ సిటిజన్ల ఆత్మీయ సమావేశం



ప్రొద్దుటూరు టౌన్: ఆగస్టు 21 సీనియర్ సిటిజన్స్‌డే సందర్భంగా మంగళవారం సీనియర్ సిటిజన్లు జార్జ్‌కారొనేషన్ క్లబ్‌లో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి కేక్ కట్ చేసి సభ్యులకు అం దించారు. విశ్రాంత అధ్యాపకుడు రఘునాథరెడ్డి అల్పాహార విందు ఏర్పాటు చేశారు. న్యాయవాది ఎం. కండారెడ్డి, క్లబ్ ఉపాధ్యక్షులు చవ్వా రవీంద్రనాథరెడ్డి పాల్గొన్నారు.

డీఎస్పీ బదిలీ తగదు-వైసీపీ

ప్రొద్దుటూరు క్రైం : ప్రొద్దుటూరు డీఎస్పీగా ఆర్ల శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టిన వారం రోజుల లోపే బదిలీ చేయడం తగదని వైసీపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మురళీధర్ రెడ్డి అన్నారు. అధికార పార్టీ ఆధిపత్య పోరుకు డీఎస్పీ స్థాయి అధికారి బదిలీ కావడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దాదాపు 7 నెలలకు పైగా డీఎస్పీ లేరన్నారు. దీంతో శాంతిభద్రతలు కొరవడ్డాయన్నారు. ఈ క్రమంలో అనంతపురం పీటీసీలో పనిచేస్తున్న శ్రీనివాసులును ప్రొద్దుటూరు డీఎస్పీగా రావడంతో ఇక్కడి పోలీసు అధికారులతో పాటు, ప్రజలు సంతోషించారన్నారు. ఈ బదిలీ గురించి పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తే విజయం

ప్రొద్దుటూరు టౌన్: ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తే విజయం సాధించవచ్చని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు మహర్షి సాగర్ తెలిపారు. వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలో ప్రణాళికలు విజయ సోపానాలు అన్న అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. లిమ్కాబుక్ ఆఫ్ రికార్డ్స్, ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్సుల్లో స్థానం సంపాదించిన ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు మహర్షిసాగర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీశ్వర్‌రెడ్డి, అజయ్‌కుమార్‌రెడ్డి, అధ్యాపకులు, హెచ్‌వోడీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్‌పై అపోహలొద్దు

ప్రొద్దుటూరు క్రైం : మిజెల్స్ రూబెల్లా వ్యాక్సిన్ వల్ల ప్రాణాంతక తట్టు, రూబెల్లా వ్యాధులు నివారించవచ్చునని, ఇలాంటి వ్యాక్సిన్ వేయించుకోవడంపై అపోహలొద్దని అడిషినల్ డీఎంహెచ్‌వో డాక్టర్ మోక్షేశ్వరుడు విద్యార్థుల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పాఠశాల స్థాయిలో ఎంఆర్ వ్యాక్సిన్ శిబిరం చివరిరోజు సోమవారం ఆయన వసంతపేట అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలోని రాజీవ్, రవీంద్ర, బ్లూబర్డ్స్ హైస్కూళ్లల్లో జరుగుతున్న వ్యాక్సిన్ శిబిరాన్ని పరిశీలించారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సత్యరంగయ్య, మెడికల్ ఆఫీసర్ హనీఫ్‌బాబా, హెల్త్ ఎడ్యుకేటర్ వేంకటేశ్వర్లు, ఆయా విద్యాసంస్థల యాజమాన్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీయాలి

ప్రొద్దుటూరు టౌన్: ఉపాధ్యాయులు విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలిసితీయాలని ఎస్‌సీఆర్‌టీ డైరెక్టర్ రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు రెండు రోజుల టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీసీఈ విధానంలో ప్రశ్నాపత్రాలు ఏ విధంగా తయారు చేయాలో వివరించారు. విద్యార్థులకు అర్థం అయ్యే విధంగా భోదించాలన్నారు.వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని, వారి కోసం అదనపు సమయం కేటాయించాలన్నారు.

ఉర్దూ జూనియర్ కళాశాలకు పుస్తకాల వితరణ



ఉర్దూ కళాశాలకు పుస్తకాలను అందిస్తున్న దృశ్యం

ప్రొద్దుటూరు క్రైం : స్థానిక ఉర్దూ జూనియర్ కళాశాలకు వన్‌టౌన్ సీఐ వెంకటశివారెడ్డి దాత సహకారంతో పుస్తకాలను వితరణగా అందించారు. సోమవారం సాయంత్రం ఆ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ షరీఫ్‌కు సీఐ వెంకటశివారెడ్డి దాత కనకదుర్గ సప్లయర్స్ యజమాని లక్ష్మీనారాయణ చేతుల మీదుగా అందజేశారు. అంతకుముందు సీఐ మాట్లాడుతూ ఇటీవల ఐజీ మహమ్మద్ ఇక్బాల్ కళాశాలను సందర్శించిన క్రమంలో అభివృద్ధికి సహకరిస్తామని మామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. విద్యార్థులకు పది కాలాల పాటు ఉపయోగపడే విధంగా జనరల్ నాలెడ్జి, అబ్దుల్ కలాం, తస్లీమా లాంటి ప్రముఖుల జీవిత చరిత్ర పుస్తకాలు, డిక్షనరీలను కళాశాలకు అందిస్తున్నామన్నారు. అనంతరం కళాశాల వారు దాత లక్ష్మీనారాయణను సత్కరించారు. కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

మట్కాతో కుటుంబాలు నాశనం

ముద్దనూరు: కుటుంబ యజమాని మట్కా భానిస కావడం వల్ల కుటుంభాలు నాశనమవుతాయని, మట్కాను నాశనం చేయాలని ఎస్ఐ నరసింహారెడ్డి పిలుపు నిచ్చారు. పోలీసుల శాఖ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం విద్యార్థులు, ఆటో కార్మికులు మట్కాను అంతం చేయాలని ర్యాలీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ సమీపం నుంచి నాలుగు రోడ్లు, పాత బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. అందులో భాగంగా పాత బస్టాండులో విద్యార్థులు, ఆటో కార్మికులు మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరసింహారెడ్డి మాట్లాడుతూ మట్కా తో ఎన్నో అనార్థాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. చర్యలు కఠినంగా ఉంటాయని ఆయన హెచ్చారించారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, తెలుగు ఆధ్యాపకులు పుల్లారెడ్డి, ప్రధానోపాద్యాయుడు మనోహర్‌రెడ్డి, ఆటో కార్మిక సంఘం నాయకులు రంగారెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.



మానవ హారంగా ఏర్పడ్డ విద్యార్థులు

దళితులకు భూ పంపిణీ చేయాలి



మాట్లాడుతున్న మనోహర్

ప్రొద్దుటూరు టౌన్: దళితులకు గతంలో ఇచ్చిన హామీ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మూడు ఎకరాల భూమి ఇచ్చి ఆదుకోవాలని కారెం శివాజీ వర్గం మాలమహానాడు జమ్మలమడుగు డివిజన్ అధ్యక్షుడు జి.మనోహర్ పేర్కొన్నారు. ప్రెస్‌క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఇటీవల కాలంలో దళితులపై దాడులు అధికమయ్యాయన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విషయంలో దళితులకు న్యాయం చేయాలని, ఎస్సీ, ఎస్టీలను ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ప్రొద్దుటూరు మండల మాలమహానాడు అధ్యక్షుడు జి.సుదర్శన్‌ను జాతీయ అధ్యక్షుని ఆదేశాల మేరకు తొలగించామని, నూతన అధ్యక్షునిగా పి.శ్రీనివాసులును, మైదుకూరు మండల అధ్యక్షునిగా బి.రాజేంద్రబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గ మాలమహానాడు అధ్యక్షుడు సామేలు, ఓబన్న పాల్గొన్నారు.

విద్యార్థులకు అన్నదానం

ప్రొద్దుటూరు టౌన్: మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాలు సినీ పరిశ్రమకు వచ్చి 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అల్లు అర్జున్ అభిమానులు అన్నదానం చేశారు. సోమవారం చౌడేశ్వరీ అనాథ విద్యాలయ ఆశ్రమంలో అన్నదానం చేశారు. విద్యార్థులకు పలకలు, బలపాలు పంపిణీ చేశారు. ఇమాం, హర్ష, లోకేష్, ప్రతాప్‌రెడ్డి, కరీం, ధన, జనా పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకుంటే చర్యలు - కమిషనర్



వేలం పాట నిర్వహిస్తున్న కమిషనర్ శేషన్న, అధికారులు

ప్రొద్దుటూరు అర్బన్: దసరా ఉత్సవాల సందర్భంగా ప్రొద్దుటూరు మున్సిపల్ అనిబిసెంట్ క్రీడా మైదానంలో ఏర్పాటయ్యే ఎగ్జిబిషన్‌కు 45 రోజులపాటు మైదానాన్ని లీజుకు ఇచ్చే వేలం పాటలు సోమవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగాయి కమిషనర్ శేషన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ వేలం పాటల్లో మాడెం సుధాకర్‌రెడ్డి రూ.53.50 లక్షలకు సీల్ టెండర్‌లో లీజును దక్కించుకున్నారు. సర్కారువారి పాటగా రూ .50.80 లక్షలతో వేలం పాట మొదలు పెట్టగా రూ.51.2 లక్షల వరకు పాట జరిగి నిలిచిపోయింది. అయితే సీల్ టెండర్లు మాత్రం అత్యధికంగా రూ.53.50 లక్షలు వేయడంతో లీజును మాడెం సుధాకర్‌రెడ్డికి కమిషనర్ శేషన్న ఖరారు చేశారు. 2014-15లో రూ.47.60 లక్షలు జానీ, 2015-16లో రూ.56.30 లక్షలు చాంద్ దాదా, 2016-17లో రూ.48.05 గురుభాస్కర్‌రెడ్డిలు పాట పాడి దక్కించుకున్నారు. అయితే 2017-18కిగాను రూ.53.50 లక్షలు లీజు వేలంలో మున్సిపాలిటీకి ఆదాయం దక్కింది. మొత్తంను నిబంధనల మేరకు సకాలంలో చెల్లించాలని, పెద్దలకు రూ.15, పిల్లలకు రూ.10 మాత్రమే వసూలు చేయాలని, వసూళ్లు చేస్తే చర్యలుంటాయని లీజు రుద్ద చేస్తామని కమిషనర్ హెచ్చరించారు. ఎ.సి.రత్నరాజు, ఆర్‌వో. మునికృష్ణారెడ్డి, సీఐ వంశీ, ఆర్ఐ బాలయ్య, నరసింహులు పాల్గొన్నారు.

అర్ధజీతపు సెలవులు నగదుగా మార్చుకునేందుకు ఉత్తర్వులు విడుదల

కడప, ఎర్రముక్కపల్లె : పంచాయతీరాజ్, మున్సిపల్, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు అర్ధవేతన సెలవులకు నగదును మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవోఎంఎస్ 148ను విడుదల చేసిందని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏ.శ్యాంసుందర్‌రెడ్డి, పీఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు లెక్కలజమాల్‌రెడ్డి, యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శివెంకటేశ్వరరావు, బాబురెడ్డి తెలిపారు.

వీఆర్ఏలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి

కడప, అర్బన్ : ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకులను 4వ తరగతి ఉద్యోగులు గుర్తిస్తామని చెప్పి ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్ళు అవుతున్నా పట్టించుకోక పోవడం దారుణమన్నారు. ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జయరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ రామక్రిష్టయ్య డిమాండ్ చేశారు. సంఘం కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఈ నెల 24వ తేది విజయవాడలో జరుగబోయే వీఆర్ఏల రిలే దీక్షలో అందరు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లాలోని 51 మండలాలల వీఆర్ఏలు పాల్గొన్నారు.

కమిషనర్ సారూ ! దోమలపై పోరాటం సాగించండి

కడప, అర్బన్ : నగరంలోనున్న మురికివాడలైన గౌస్‌నగర్, ఖలీల్‌నగర్, తిలక్‌నగర్ కట్టకింద హరిజనవాడలలో దోమలు పట్ట పగలే చుక్కలు చూపిస్తున్నాయని వెంటనే తగిన చర్యలు చేపట్టాలని జేకే యూత్ అధ్యక్షుడు ఖాదర్‌బాష కోరారు. సోమవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో గ్రీవెన్స్‌లో పాల్గొని ఎస్ఈ ఉమామహేశ్వరరావు కలిసి వినతి పత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ, వ్యాధులు విజృంభిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జేకేయూత్ సభ్యుడు ఎండీ రఫీ తదితరులు పాల్గొన్నారు.

వ్యాయామ ఉపాధ్యాయులకు రేపు సర్వసభ్య సమావేశం

కడప, ఎర్రముక్కపల్లె : కలెక్టరేట్ సభా భవనంలో బుధవారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పని చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులకు సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు డీఈవో పి.శైలజ తెలిపారు. క్రీడల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన 20 ఉన్నత పాఠశాలలకు క్రీడా ప్రతిభ అవార్డులు జిల్లా అధికారులచే ప్రదానం చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమానికి పీఈటీ, ఎస్‌ఏపీఈలను రిలీవ్ చేయాలని హెచ్‌ఎంలకు సూచించారు.

పోస్టల్ డాక్ సేవక్‌ల నివరధిక సమ్మె

కడప, అర్బన్ : ఏడు రోజులుగా నిరవధికంగా దేశవ్యాప్త సమ్మె చేస్తున్న గ్రామీణ డాక్ సేవలకుల సమ్మె పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం తక్షణం చొరవ చూపాలని ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం కడప డవిజన్ (ప్రధానకార్యదర్శి) రఘునాధరెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక హెడ్‌పోస్టాఫీసు వద్ద జరుగుతున్న ఎఐజీడీఎస్‌యు సమ్మెలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. ఈసమ్మెలో మాజీ ఎమ్మెల్సీ పోచంరెడ్డి సుబ్బారెడ్డి, అఖిల భారత్‌డాక్ సేవక్ యూనియన్ కోశాధికారి రాంబాబు, వెంకటసుబ్బయ్య, ఎల్‌ఐసీడీవిజన్ యూనిట్ కార్యదర్శి అవధానం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపక సమస్యల పరిష్కారానికి కృషి

ఎమ్మెల్సీ కత్తినరసింహారెడ్డి

కడప, ఎర్రముక్కపల్లె : డిగ్రీ కళాశాల అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తినరసింహారెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ పురుషుల కళాశాలలో సోమవారం అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూజీసీ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒప్పంద అధ్యాపకులకు జీతాలు పెంచుతూ తీసుకున్న నిర్ణయంపై వెంటనే ఉత్తర్వులు విడుదల చేసి అమలు చేయాలన్నారు. డిగ్రీ కళాశాల అధ్యాపకులకు అర్ధవేతన సెలవు నగదుగా మార్చుకునే సౌకర్యాన్ని కల్పించాలన్నారు. 10 నెలల పీఆర్సీ బకాయిలుపై ప్రభుత్వం వెంటనే ఉత్తర్వులు విడుదల చేసేలా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీని అధ్యాపక బృందం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుబ్బనరసయ్య, జీసీజీటీఏ నాయకులు విజయ్‌కుమార్, రమేష్, ఆక్టానాయకులు చలమారెడ్డి, చెన్నకేశవరెడ్డి,



ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ కత్తినరసింహారెడ్డి

ఎస్టీయూ నాయకులు ఎం.రఘునాథ్‌రెడ్డి, ఇలియాస్, బాలగంగిరెడ్డి, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ మహాసదస్సును విజయవంతం చేయండి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

కడప, మారుతీనగర్ : విజయవాడ తుమ్మలపల్లె కళాక్షేత్రంలో ఈ నెల 28వ తేది సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు జరుగనున్న బీజేపీ ఓబీసీ మహాసదస్సును విజయవంతం చేసేందుకు జిల్లాలోని ఓబీసీలు అధిక సంఖ్యలో తరలిరావాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పి.శ్రీనాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆ మేరకు సోమవారం స్థానిక బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. సమావేశంలో బీజెపి ఓబీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు దుర్గందస్తగిరి, రాష్ట్ర నాయకుడు శివప్రసాద్, బీజేపీ నగర అధ్యక్షుడు ఎరికలప్ప, ఓబీసీ నగర అధ్యక్షుడు శివశంకర్, బీసీ నాయకుడు చెంద్రాయుడు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల గెస్ట్‌లెక్చరర్లకు జీతభత్యం పెంపుదల

కడప, ఎర్రముక్కపల్లె : ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పని చేసే గెస్ట్ లెక్చరర్లను చెల్లించే భత్యాన్ని గంటకు రూ. 100 నుంచి రూ. 200 పెంచినట్లు దానికి సంబంధించిన జీవో 138ను ప్రభుత్వం విడుదల చేసిందని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి తెలిపారు. దీంతో గెస్ట్‌లెక్చరర్లను నెలకు రూ. 14,400 మించకుండా చెల్లించనున్నారని చెప్పారు.

రైలు కింద పడి జూనియర్ అసిస్టెంట్ ఆత్మహత్య

కడప, క్రైం : పులివెందుల ఇరిగేషన్ డిపార్టుమెంట్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న బి.గుర్రప్ప (40) సోమవారం కమలాపురం రైల్వేస్టేషన్ సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు కడప రైల్వే పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల మేరకు ప్రొద్దుటూరు టౌన్ వైఎంఆర్ కాలనీకి చెందిన గుర్రప్ప ఇరిగేషన్ డిపార్టుమెంట్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. ఆర్థిక సమస్యలు ఎక్కువ కావడంతో తీవ్ర మనస్థాపంకు చెందిఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతదేహాన్ని రిమ్స్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కేవోఆర్‌ఎంలో వేడుకగా ప్రారంభమైన సీఎస్ఈ విభాగం వర్క్‌షాపు

కడప, అర్బన్ : కేవోఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో ఐఐటీ ముంబై ఆధ్వర్యంలో సోమవారం ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్ అనే అంశంపై రెండు రోజుల సీఎస్ఈ విభాగం వర్క్‌షాపు వేడుకగా ప్రారంభమైంది. ఈ సదస్సులో ముంబై ఐఐటీ ప్రతినిధి శివకుమార్ శర్మ ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్ గురించి వివరించారు. దీని వల్ల స్మార్ట్‌ఫోన్ అప్లికేషన్ డెవలప్‌మెంట్ చేయడానికి కావాల్సిన నైపుణ్యాలను విద్యార్థులు నేర్చుకోవచ్చన్నారు. కళాశాల చైర్మన్ కందుల శివానందరెడ్డి మాట్లాడుతూ తమ సంస్థ ఇలాంటి వర్క్‌షాపులను ఎంతగానో ప్రోత్సహిస్తుందన్నారు. సంచాలకుడు ప్రొఫెసర్ మోహన్ మాట్లాడుతూ వర్క్‌షాపుల్లో విద్యార్థులు పాల్గొనడం వల్ల పోటీతత్వం పెరిగి భవిష్యత్‌లో ఉన్నత స్థానాలకు చేరుకుంటారన్నారు.ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీ శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి వర్క్‌షాపులో పాల్గొనడం ద్వారా నైపుణ్యాన్ని మరింత పెంపొందించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో సీఎస్ఈ అధిపతి శ్రీలక్ష్మీ, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

అభిమానుల గుండెల్లో నేటికీ ఖైదీగా.. మెగాస్టార్

జన్మదిన వేడుకలలో.. తాజ్‌షరీఫ్, తోటక్రిష్ణ

కడప, మారుతీనగర్ : అభిమానుల గుండెల్లో నాటికి నేటికి ఏనాటికి ఖైదీగా మెగాస్టార్ చిరంజీవి నిలిచివున్నారని జిల్లా చిరు, పవన్, రామ్‌చరణ్, అల్లు అర్జున్ యూత్ అధ్యక్షుడు తాజ్‌షరీఫ్, ఎన్ఆర్ఐ ట్రస్టు చైర్మన్ తోటక్రిష్ణ కొనియాడారు. చిరంజీవి 62వ జన్మదినం సందర్భాన్ని పురస్కరించుకుని తాజ్‌షరీఫ్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పాతబస్టాండు సమీపంలోని పాలెం పెట్రోల్ బంక్ ఆవరణలో చిరంజీవి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు 40 కేజీల కేక్ కట్ చేసి అభిమానులకు పంచారు. కార్యక్రమంలో చిరు అభిమానులు



జన్మదిన వేడుకలలో తాజ్, తోటక్రిష్ణ

గణేష్, మస్తాన్, సునీల్‌కుమార్, గఫార్‌బాష, జాన్, భాస్కర్, జావీద్, ఖాదర్‌వల్లి, ఖాసీంబాష తదితరులు పాల్గొన్నారు.

ఐదో రోజుకు చేరిన దీక్షలు

కడప, రవీంద్రనగర్ : రీజనల్ వ్యాప్తంగా ఉన్న సమస్యలపై. అక్రమ సస్పెన్షన్లకు నిరసనగా ఆర్ఎం కార్యాలయం వద్ద నిరవధిక నిరాహార దీక్షలు ఐదో రోజు సోమవారం నేషనల్ మాజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నేషనల్ మజ్దూర్ యూనియణ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పీవీఎస్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి, మైదుకూరు, బద్వేల్, జమ్మలమడుగు డిపోల్లో అక్రమ సస్పెన్షన్ల బీసీ కార్మికుల జీవితాలతో ఆడుకుంటున్నారన్నారు. బద్వేల్ డిపో మేనేజర్ కార్మికులను దుర్భషలాడుతూ నిబంధనలు పాటించకుండా కార్మికులపై నాయకులపై దాడి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ కార్యదర్శి సుధాకర్, డిపోకోశాధికారి శ్రీనివాసులు, మజ్దూర్ యూనియణ్ నాయకులు, కార్మికులు శ్రీను పాల్గొన్నారు.

రూ.15 కోట్లతో తాగునీటికి టెండర్లు

గాలివీడు: మండలంలోని పలు గ్రామాలకు వెలిగల్లు ప్రాజెక్టు నుంచి తాగునీటిని అందించేందుకు రూ.15 కోట్ల నిధులతో తొందరలో టెండర్లు పిలవడం జరుగుతుందని రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఆర్‌ఆర్ డిగ్రీ కళాశాలలో ఆయన మాట్లాడుతూ మండలంలోని 17 గ్రామ పంచాయతీలకు వెలిగల్లు ప్రాజెక్టు నుంచి తాగునీటిని అందించేందుకు రూ.25 కోట్ల నిధులతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని, నిధులు కేటాయించేందుకు ముఖ్యమంత్రి కూడా సుముఖత వ్యక్తం చేశారన్నారు. అంతేగాకుండా తూముకుంట, వెలిగల్లు గ్రామాల్లో ఏర్పాటు చేయుచున్న సోలార్ పవర్‌ప్లాంట్ సీఎస్‌ఆర్ నిధులతో ఈ రెండు గ్రామాలకు శాశ్వతంగా తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలకు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఏడాది కాలంలో మండలంలోని ప్రతిపల్లెకు తాగునీటిని అందించేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, అన్ని గ్రామాలకు తాగునీటిని అందించడం జరుగుతుందన్నారు. తూముకుంటలోని సోలార్ భూనిర్వాసితులకు పరిహారం అందించుటలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్, ఆర్డీవోలతో చర్చించి భూములు కోల్పోయిన ప్రతి నిర్వాసితునికి తగిన విధంగా న్యాయం చేస్తామన్నారు. మంత్రులు, ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో డీకేటీ భూములకు అదనంగా ఎకరాకు రూ.64 వేలు పెంచి పరిహారం ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. సోలార్ భూములలో భూములు కోల్పయిన రైతులు పరిహారంపై ఎలాంటి అపోహలు, ఆందోళనలకు గురికావద్దని, దాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రతి రైతుకు న్యాయం చేస్తామన్నారు. ఈ ఏడాది పుష్కలంగా వర్షాలు కురిసి శ్రీశైలం ప్రాజెక్టు లోనికి నీళ్లు చేరితే హంద్రీ-నీవా సుజల స్రవంతి కాలువ ద్వారా ప్రభుత్వం నీటిని విడుదల చేస్తుందని, హంద్రీ-నీవా నీటిని వెలిగల్లు ప్రాజెక్టు, శ్రీనివాసపురం రిజర్వాయర్లకు అందించేందుకు ప్రత్యేక చొరవ చూపుతున్నామన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఓబుల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ బాబాసాబ్, టీడీపీ నాయకులు సత్యారెడ్డి, రాంమోహన్ నాయుడు, రామాంజుల్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రమేష్‌రెడ్డి

దొంగ సర్టిఫికెట్లతో ఉద్యోగంలో చేరిన ఆదెయ్య

● వెనకేసుకురావడం సీఐటీయూకు తగదు

రాయచోటిటౌన్: దొంగ సర్టిఫికెట్లతో వీఆర్‌ఏగా ఉద్యోగంలో చేరిన మండెం ఆదెయ్యను వెనకేసుకురావడం సీఐటీయూ జిల్లా కార్యదర్శి రామాంజులు, వీఆర్‌ఏలు అచ్చమ్మ, రెడ్డెన్నలకు తగదని నారాయణ రెడ్డిగారిపల్లె గ్రామం మద్దినవాండ్లపల్లెకు చెందిన రామయ్య కుమారుడు నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి చదువు లేకపోయినా 8వ తరగతి వరకు చదివినట్లు దొంగ సర్టిఫికెట్లతో ఉద్యోగం చేస్తున్న మండెం ఆదెయ్యపై సంబేపల్లె పోలీసు స్టేషన్‌లో కేసు నమోదై బెయిలుపై తిరుగుతున్నాడని తెలిపారు. తాను దౌర్జన్యంగా భూమిని ఆక్రమించి ఉంటే విచారించి బహిరంగ పర్చాలని కోరారు. వీఆర్‌ఏ మండెం ఆదెయ్య దొంగసర్టిఫికెట్లతో ఉద్యోగం చేస్తున్న విషయంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదులు వెళ్లాయని, విచారణ కూడా జరుగుతోందనే విషయాన్ని తెలుసుకోవాలన్నారు.

ఎమ్మెల్యేకు మహిళలంటే చులకన తగదు

రామాపురం: మహిళలంటే అంత చులకన భావం ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి తగదని లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దిరేవుల రమేష్‌రెడ్డి, నల్లగుట్టపల్లె ఎంపీటీసీ రవికుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం రామాపురం గౌతం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఒక టీవీ ఛానల్ చర్చలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ప్రతిపక్ష నేత జగన్ గురించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఎంపీకి ఒక మగాడిలా రాజీనామా చేసి బయటకు వచ్చారని చెప్పడం మహిళలను కించపర్చడమే అవుతుందన్నారు. మహిళలు మగవారికి సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. నంద్యాల వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి సోదరుడు చక్రపాణిరెడ్డి నంద్యాల బహిరంగ సభలో ఇలాగే మహిళలను అగౌరవపరుస్తూ మాట్లాడడం జరిగిందన్నారు. దీన్ని బట్టి చూస్తే వైసీపీ నాయకులకు మహిళల పట్ల ఎంత గౌరవం ఉందో అర్థమవుతుందోన్నారు. ఓటర్లకు డబ్బులు పంచుతూ పోలీసులకు చిక్కిన వారి కోసం పోలీసుస్టేషన్‌కు వెళ్లి పోలీసులతో గొడవకు దిగడం శ్రీకాంత్‌రెడ్డికే చెల్లిందన్నారు. ప్రతిపక్ష నేత జగన్ పది రోజులు పాటు నంద్యాలలో మకాం పెట్టిన విజయం టీడీపీకే దక్కుతుందన్నారు. సమావేశంలో టీడీపీ నాయకులు బసిరెడ్డి, ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రమేష్‌రెడ్డి

ఐఈఆర్‌టీలకు జరిగిన అన్యాయాన్ని సవరించాలి

రాయచోటిటౌన్: గత 15 సంవత్సరాలుగా రాష్ట్ర వ్యాప్తంగా సర్వశిక్షా అభయాన్‌లో సేవలందిస్తున్న ఐఈఆర్‌టీ (ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ టీచర్స్)లకు వేతనాల పెంపులో జరిగిన అన్యాయాన్ని ప్రభుత్వం సవరించాలని పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు శ్రీనివాసరాజు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక భవిత కేంద్రంలో ఐఈఆర్‌టీలతో కలిసి ఆయన మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రొసీడింగ్ నెంబర్ 5555తో సర్వశిక్షా అభయాన్‌లో కాంట్రాక్టు పద్ధతిపై పని చేస్తున్న ఉద్యోగులందరికీ జీతాలు 50 నుంచి వంద శాతం పెంచడం జరిగిందన్నారు. అయితే ఐఈఆర్‌టీలకు మాత్రం 17 శాతం మాత్రమే పెంచడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఐఈఆర్‌టీల వేతనాలు వందశాతం పెంచడంతో పాటు ప్రతినెల రూ.15 వేల నుంచి రూ.30 వేల వరకు జీతాలు ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో పీఆర్‌టీయూ చేసే రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఐఈఆర్‌టీలు జనార్ధన్, రామసునీల్‌రెడ్డి, సురేష్ బాబు, కలందర్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న శ్రీనివాసరాజు

మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

రాయచోటిటౌన్: రాయచోటి ప్రాంతంలో చేపలను అమ్మి జీవనం సాగిస్తున్న మత్స్యకారులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు అన్నారు. సోమవారం 25 కుటుంబాల మత్స్యకారులు ఏఐటీయూసీలో చేరిన సందర్భంగా స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మత్స్యకారులకు తగిన గుర్తింపు ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికీ మత్స్యకార్మికులు వివిధ ప్రాంతాల నుంచి చేపలను తెచ్చుకుని రాయచోటిలో అమ్ముకుని జీవనం సాగిస్తున్నారన్నారు. అయితే మున్సిపాలిటీ అధికారులు చేపలను విక్రయించేందుకు స్థలాన్ని కేటాయించకపోవడం దారుణమన్నారు. అలాగే మత్స్యకార్మికుల జీవనోపాధిని కాపాడుతూ స్థానికంగా ఉండేవారికి ప్రభుత్వం ప్రోత్సాహాన్ని ఇచ్చి మత్స్య కార్మిక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మత్స్యకార్మిక సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా సుబ్బరాయుడు, బాలయ్య, ఉపాధ్యక్షురాలుగా పద్మావతి, సహాయకార్యదర్శి రమణయ్య, కోశాధికారిగా చిన్నసుబ్బరాయుడులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏరియా అధ్యక్షుడు రమణ, సభ్యులు పాల్గొన్నారు.


ఏఐటీయూసీలో చేరిన మత్స్యకారులు

నడిగడ్డపల్లె తాగునీటి సమస్యను పరిష్కరించాలి

చిన్నమండెం: తాగునీటి పథకం పని చేయడం లేదు. మరమ్మతులు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. తాగడానికి నీరు లేక అల్లాడిపోతున్నాం. వెంటనే నీటిపథకం బోరు మరమ్మతులు చేసి తమ దాహం తీర్చాలని మండలంలోని పడమటికోన నడిగడ్డపల్లెకు చెందిన మహిళలు సోమవారం మండల కార్యాలయ పర్యవేక్షలకు ఫిర్యాదు చేశారు. నడిగ్గపల్లె మహిళలు సోమవారం ఉదయం మండల కార్యాలయానికి చేరుకున్నారు. తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని అధికారుల దృష్టికి తెచ్చారు. తాగునీరు లేక అల్లాడిపోతున్నామన్నారు. వ్యవసాయ బోర్ల వద్దకు వెళ్లి తెచ్చుకుంటున్నామని వాపోయారు. వెంటనే స్పందించి తాగునీటి సమస్యను తీర్చాలని కోరారు. స్పందించిన అధికారులు నీటిపథకానికి నాలుగు రోజులలో మరమ్మతులు చేయిస్తామన్నారు. కేబుల్ కూడా మార్పిస్తామన్నారు, వెంటనే పనులు చేపట్టాలని అధికారులకు సూచించడంతో మహిళలు అక్కడి నుంచి వెనుదిరిగారు.


అధికారులకు ఫిర్యాదు చేస్తున్న మహిళలు

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhra Jyothi

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి.

రాయచోటి	9985411187
రాయచోటి టౌన్	9441794427
రాయచోటిరూరల్	9676860131
సంబేపల్లె	9703163108
గాలివీడు	9441049010
చిన్నమండెం	8886297090
లక్కిరెడ్డిపల్లె	8897095884
రామాపురం	9441079032

ఆరు ట్రాక్టర్లు మంజూరు

గాలివీడు: ఈ ఏడాది ప్రభుత్వ సబ్సిడీతో రైతులకు ఆరు ట్రాక్టర్లు మంజూరైనట్లు ఏవో రామాంజనేచారి తెలిపారు. సోమవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ ట్రాక్టర్లు రెండు ఎస్సీలకు, మిగిలిన నాలుగు జనరల్‌కు కేటాయించడం జరిగిందన్నారు. ప్రతి ట్రాక్టర్‌కు రూ.1.50 లక్షలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. మిగిలిన మొత్తం రైతులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికే 19 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. దరఖాస్తుతో పాటు ప్రతి రైతు రెండు ఎకరాలకు పైబడి భూములు కలిగిన పట్టాదారు పాసుపుస్తకాలు, ఆధార్, బ్యాంకు ఖాతా జిరాక్సు ప్రతులను, కుల ధృవీకరణ పత్రాన్ని దరఖాస్తుకు జతపర్చాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఈవోలు నాగరాజు, భాగ్యమ్మ, ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న రైతు క్షేత్రం

చిన్నమండెం: మండంలోని చెరువుముందర కురవపల్లె సమీపంలోని వేరుశనగ పొలాల్లో నిర్వహిస్తున్న చంద్రన్న రైతు క్షేత్రం కార్యక్రమాన్ని రాయచోటి వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సావిత్రి పరిశీలించారు. పంట సాగులో తీసుకోవాల్సిన జాగ్రతలపై సూచనలు సలహాలు ఇచ్చారు. జిప్సం, కలుపుతీయుట, ఎరపంటపై ఉన్న దాసరి పురుగుల లార్వాలను గమనించుట, ఆకుమచ్చపై పులిసిన మజ్జిగ స్ప్రేచేయుట, సొంటి పాల కషాయం పిచికారి చేయుట వంటి విషయాలపై రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఏఓ నాగమణి ఏఈఓ ఆచారి, సీఆర్పీలు, రైతులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

రాయచోటి	
ప్రసాద్	: జయజానకినాయక
గౌతమ్	: నేనేరాజు నేనేమంత్రి
సాయి	: లై
సోనీరాజ్	: జయజానకినాయక
గాలివీడు	
పావని	: బాహుబలి-2

ఖైదీల మనస్థత్వాలు మార్చేందుకు కృషి

Interview ఇంటర్వ్యూ — **బద్వేలు సబ్‌జైల్ సూపరిండెంట్**



బద్వేలు టౌన్ : నేరాలు చేసి జైలుకు వచ్చే ఖైదీల మనస్తత్వాలను మార్చేందుకు కృషి చేస్తున్నామని సబ్‌జైలు సూపరిండెంట్ గురు ప్రసాద్ పేర్కొన్నారు. జైలులో ఉన్న ఖైదీలకు వ్యాయామం, యోగా, ధార్మిక, నీతిపుస్తకాలను చదివిస్తూ జాతీయనాయకుల జీవిత చరిత్రను వారికి విన్పిస్తూ నేరస్వభావాన్ని మార్చేందుకు కృషి చేస్తున్నామన్నామని తెలిపారు.

ప్రశ్న : జైలులో ఉన్న ఖైదీల మనస్తత్వాలను మార్చేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

జ : ప్రతిరోజూ ఉదయాన్నే ఖైదీలకు యోగా, వ్యాయామం, లాఫింగ్‌థెరపీ, వారంలో నిర్ణీత రోజుల్లో బ్రహ్మకుమారీలు, క్రిష్టియన్ ఆర్గనైజేషన్‌కు మోరల్ లెక్చరర్లచే కౌన్సిలింగ్ వంటి కార్యక్రమాలు చేపడుతున్నాం.

ప్రశ్న : సబ్‌జైలులో ఖైదీల దినచర్యలు ఏమిటి?

జ : ఉదయం వ్యాయామం, యోగా, వినోదం కోసం టీవీ కార్యక్రమాలు, దినపత్రికలు, క్యారమ్స్ ఆడించడం వంటివి చేస్తున్నాం.

ప్రశ్న : సబ్‌జైలులో ఎంత మంది ఖైదీలు ఉండేందుకు వీలు ఉంది? సిబ్బంది ఎంత మంది ?

జ : సబ్‌జైలులో 30మంది ఖైదీలు ఉండేందుకు చోటు ఉంది. కోర్టు ఉత్తర్వులతో జిల్లా జైలుకు పంపుతాము. జైలు సూపరిండెంట్, ముగ్గురు హెడ్‌వార్డన్లు, ఆరుగురు వార్డన్లు, ఒక్క జూనియర్ అసిస్టెంట్ సిబ్బంది ఉన్నారు.

ప్రశ్న : జైలులో ఖైదీలతో ఏమైనా సమస్యలు ఎదురవుతున్నాయా ?

జ : ఖైదీలతో సమస్యలు ఎప్పుడూ ఉత్పన్నం కాలేదు. తోటి ఖైదీలతో అమర్యాదగా ప్రవర్తిస్తూ, తలబిరుసుగా ఉన్న ఖైదీలను నియంత్రించేందుకు ప్రయత్నిస్తాం, లేదంటే కోర్టు ఉత్తర్వుల మేరకు జిల్లా జైలుకు తరలిస్తాం.

ప్రశ్న : జైలులోలోని ఖైదీల ఆరోగ్య పరిరక్షణకు ఏమైనా చర్యలు చేపడుతున్నారా ?

జ : జైలులోని ఖైదీల ఆరోగ్యాలను కాపాడేందుకు ప్రభుత్వం నియమించిన డాక్టర్ ద్వారా నెలలో 8రోజులు శిబిరాన్ని నిర్వహించి పరీక్షలు నిర్వహిస్తాం. అవసరమైన మందులను అందిస్తాం. అందుబాటులో లేని మందులను జిల్లా సబ్‌జైలు అధికారుల వద్ద నుంచి అందిస్తాం.

ప్రశ్న : ఖైదీలకు వెలుపలి నుంచి వచ్చే తినుబండారాలపై ఆంక్షలు ఏమైనా ఉన్నాయా ?

జ : గతంలో బయటనుంచి బంధువులు, మిత్రులు ఇచ్చే తినుపదార్థాలకు అనుమతులు ఉండేవి. అందులో కొన్ని మోసాలు బయటపడటంతో బయటి పదార్థాలను పూర్తిగా నిషేదించాం. ఖైదీలకు అవసరమైతే బంధువులు ఇచ్చిన డబ్బును రికార్డుపరంగా నమోదుచేసి వారికి కావాల్సిన పండ్లు, బిస్కెట్లు వంటివి జైలు సిబ్బంది ద్వారా మాత్రమే అందిస్తాం.

ప్రశ్న : ఆర్థిక స్థోమత లేక చాలా మంది ఖైదీలు జైలులోనే మగ్గుతున్నారన్న మాట వాస్తవమా ?

జ : గతంలో ఆ పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఆ అవసరం లేదు. ఆర్థిక పరిస్థితిలేని ఖైదీలపట్ల న్యాయస్థానం ఉదాసీనంగా వ్యవహరిస్తోంది. అటువంటి వారి కోసం ఉచిత లీగల్‌ఎయిడెడ్ న్యాయవాదిని నియమించి, ప్రతి శనివారం జైలులో న్యాయసలహాలు, సూచనలు ఇవ్వడంతోపాటు ఉచితంగా బెయిల్ మంజూరు చేయించి న్యాయసహాయం కూడా అందిస్తుంది.

స్వచ్ఛందంగా భూములు వదులుకోవాల్సిందే : ఎమ్మెల్యే

కాశినాయన : మండలంలోని అక్కెంగుండ్ల ప్రాంతంలో వందల ఎకరాల భూములను కబ్జాచేసిన స్థానికేతరులందరూ స్వచ్ఛందంగా వదులుకొని పోవాల్సిందేనని ఎమ్మెల్యే జయరాములు పేర్కొన్నారు. సోమవారం ఆయన వివాదాస్పదమైన అక్కెంగుండ్ల భూములను స్థానిక దళితులతో కలసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికేతరులకు ఎలా వందల ఎకరాల భూములు వచ్చాయో అధికారులు తేల్చాలన్నారు. ఈ విషయంపై ఇప్పటికే ఆర్డీఓతో మాట్లాడానని, ఎట్టి పరిస్థితుల్లో కబ్జాదారుల చేతుల్లో ఉన్న భూములను వదిలిపెట్టేది లేదన్నారు. అవసరమైతే పోరాటం ద్వారానైనా భూములను వదిలిపెట్టిపోయేటట్లు చేస్తామన్నారు. ఈ విషయంపై అధికారులు కూలంకుశంగా చర్చించి, ఏ విధంగా అక్రమార్కుల చేతుల్లోకి భూములు పోయాయో నిగ్గుతేల్చే వరకు వదిలిపెట్టేదే లేదన్నారు. ఈయన వెంట పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జయరాములు

నివాసాల మధ్య మద్యం షాపులను ఎత్తివేయాలి





బద్వేలు ఎక్సైజ్ , పోరుమామిళ్ల తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా చేస్తున్న మహిళలు

బద్వేలు : పట్టణంలోని నివాస గృహాల వద్ద ఉన్న మద్యం షాపులను తొలగించాలంటూ సోమవారం సీపీఎం పట్టణకమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎక్సైజ్ కార్యాలయం ఎదుట మహిళలతో కలసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి పీవీ రమణ మాట్లాడుతూ పట్టణంలో ఉన్న మద్యం షాపులు జననివాసాల మధ్య ఉండటం వలన మహిళలు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మద్యంషాపుల్లో సమయపాలన లేకుండా మద్యం విక్రయాలు చేస్తున్నారని, సమయం పాటించే విధంగా ఎక్సైజ్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం ఎక్సైజ్ సీఐకి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యవర్గ సభ్యులు పి.చాంద్‌బాష, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.చిన్ని, రవి, నాగరాజు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పోరుమామిళ్లలో..: నివాసాల మధ్య ఉన్న మద్యం షాపులను ఎత్తివేయాలంటూ సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సీపీఎం మండల కార్యదర్శి భైరవప్రసాద్ మాట్లాడుతూ నివాసాల మధ్య మద్యంషాపులు ఉండటం వలన మహిళలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మందుబాబులు మద్యంసేవించి దారిలో వచ్చిపోయే మహిళలపై, విద్యార్థినీలపై అసభ్యకరంగా ప్రవర్తిస్తూ, కామెంట్లు చేస్తున్నారన్నారు. వెంటనే నివాసాల మధ్య ఉన్న మద్యం షాపులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.
కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు గౌసియాబేగం, అబ్దుల్, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

వినాయక విగ్రహ ఏర్పాట్లకు అనుమతులు తప్పనిసరి



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ మాధవక్రిష్ణారెడ్డి

బద్వేలు : వినాయక చవితి పండుగను ప్రజలందరూ శాంతియుతంగా, సంతోషంగా జరుపుకోవాలని తహసీల్దార్ మాధవ క్రిష్ణారెడ్డి అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో అన్నిశాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితికి పట్టణంలో, గ్రామాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసుకునేందుకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలన్నారు. ప్రతి విగ్రహం ఏర్పాటుకు అనుమతితోపాటు ఉత్సవ కమిటీని ఏర్పరుచుకోవాలని తెలిపారు. ఎప్పుడు, ఎక్కడ నిమజ్జనం చేస్తున్నారనే విషయాన్ని ముందస్తుగా పోలీసులకు తెలపాలన్నారు. నిమజ్జన సమయంలో ఎలాంటి అపశృతులు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ శివరామిరెడ్డి, విద్యుత్తుశాఖ ఏఈ వేణుగోపాల్, అగ్నిమాపక అధికారి ఓబులేసు, ఏఎస్ఐ ఇక్బాల్, ఆర్ఐ శ్రీనివాసులు , ఉత్సవకమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

అట్లూరు మండలంలో..: మండల పరిధిలోని వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసేవారు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని తహసీల్దార్ ఈశ్వరయ్య పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామపెద్దలు, వినాయక చవితి కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక విగ్రహాన్ని ఏర్పాటుచేసే గ్రామస్థులు తమ కమిటీ సభ్యులతో తహసీల్దార్ కార్యాలయంలో, పోలీస్‌స్టేషన్‌లో అనుమతులు పొందాలన్నారు. విగ్రహాలను ఏర్పాటు చేసుకునే కమిటీ సభ్యులు ఈ నెల 24వ తేదీ లోపు అనుమతులు పొందాలన్నారు. కార్యక్రమంలో వీఆర్వోలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

కాశినాయన మండలంలో...: వినాయక చవితికి గ్రామాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసుకునేందుకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని మండల తహసీల్దార్ రాజేష్ ఉదయ సంతోష్ పేర్కొన్నారు. సోమవారం నరసాపురం తహసీల్దార్ కార్యాలయంలో అన్నిశాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినాయకచవితి, బక్రీదు పండుగలను ప్రజలు ఐకమత్యంతో శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు. ఎస్ఐ వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి విగ్రహం ఏర్పాటుకు అనుమతితోపాటు ఉత్సవకమిటీని ఏర్పరుచుకోవాలన్నారు. ఎంపీడీఓ అయూబ్, ఆర్ఐ మోహన్‌రాజు, పలువురు వీఆర్వోలు, నర్సాపురం మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి, పెద్దలు గఫూర్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కలసపాడు మండలంలో.. : వినాయక చవితి సందర్భంగా విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి అని తహసీల్దార్ దుగ్గయ్య తెలిపారు. సోమవారం కలసపాడులో మండలస్థాయి అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విగ్రహాలు ఏర్పాటు చేస్తున్న కమిటీ సభ్యులు తహసీల్దార్ కార్యాలయంలో, పోలీస్‌స్టేషన్‌లో అనుమతులను తీసుకోవాలన్నారు. కలసపాడు ఎస్ఐ వెంకటరమణ, పంచాయతీ సెక్రటరీలు, రెవెన్యూ కార్యదర్శులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అర్హులైన వారందరికీ కార్పొరేషన్ రుణాలు

బద్వేలు టౌన్ : పట్టణంలో దరఖాస్తులు చేసుకున్న అర్హులైన వారందరికీ రుణాలు మంజూరు చేస్తామని మున్సిపల్ చైర్మన్ పార్థసారథి అన్నారు. సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ నిరుద్యోగులందరికీ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎస్సీలు 282 మంది, ఎస్టీలు 27మంది, మైనారిటీలు 94మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకుల కోసం కార్పొరేషన్ రుణాలను మంజూరు చేస్తుందని, అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధశాఖల బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

ఎంఆర్ టీకా తప్పక వేయించాలి

కొండాపురం: 9 నుంచి 15 సంవత్సరాల పిల్లలకు ఎంఆర్ టీకా తప్పక వేయించాలని ఏఎన్ఎం నాగరాణి తెలిపారు. స్థానిక రామచంద్రనగర్‌లో సోమవారం పిల్లలకు టీకా వేయించారు. ఈ టీకా వలన అనేక వ్యాధుల బారి నుంచి రక్షించుకోవచ్చని, ప్రతిఒక్కరూ నిర్ణీత వ్యవధిలో అంగన్వాడీ కేంద్రాల వద్ద, ఆసుపత్రి వద్ద టీకా వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు రామతులసి, వసంత తదితరులు పాల్గొన్నారు.

సీఐ సలహా మేరకు ధర్నా రద్దు



తహసీల్దార్‌తో కలిసి చర్చిస్తున్న కొండాపురం సీఐ, ఉపసర్పంచులు

కొండాపురం: కొండాపురం పట్టణంలో మంగళవారం కొండాపురం ముంపువాసుల డిమాండ్ల కోసం తలపెట్టిన ధర్నాను కొండాపురం సీఐ చిన్నపెద్దయ్య సూచన మేరకు రద్దు చేశారు. ప్రస్తుతం 30 యాక్టు అమల్లో ఉన్నందున ధర్నాను విరమించుకోవాలని సీఐ కొండాపురం ఉపసర్పంచు విశ్వనాథరెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై తహసీల్దార్ ప్రభాకర్‌రెడ్డితో కలిసి సీఐ మాట్లాడారు. ప్రస్తుతానికి పంప్‌హౌస్ వద్ద చేస్తున్న పనులను ఈ నెల 27వ తేదీ వరకు నిలిపివేయాలని తహసీల్దార్‌ను కోరారు. ఆ తర్వాత ఒక నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఆ లోపు ఆర్డీఓ, కలెక్టర్‌తో మాట్లాడుదామని సీఐ సూచించడంతో మంగళవారం చేపట్టాల్సిన కొండాపురం ముంపువాసుల ధర్నా వాయిదా పడింది. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకుడు భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

అనధికారికంగా పంట సాగు

• ఆర్డీవో కార్యాలయ పరిపాలన అధికారికి ఫిర్యాదు



ఆర్డీవో కార్యాలయ పరిపాలన అధికారికి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

జమ్మలమడుగు: మైలవరం మండలంలోని ఉప్పలపాడు గ్రామ సమీపంలోని సర్వే నంబరు 239లో 748.27 ఎకరాల ప్రభుత్వ పశువుల మేత భూమిలో అనధికారికంగా పంట సాగు చేస్తున్నారని గ్రామస్థుడు గ్రామ రైతుల సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీవో కార్యాలయ పరిపాలన అధికారి ప్రసాద్‌కు అందజేశారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ఆర్డీవో కార్యాలయ ఆవరణలో గొల్లపల్లె ఉప్పలపాడు గ్రామస్థులు విలేకరులతో మాట్లాడుతూ గ్రామ సమీపంలో ఉన్న ప్రభుత్వ పశువుల మేత భూమిలో తమ గ్రామ పశువులు, చుట్టపక్కల గ్రామాలకు చెందిన చెందిన పశువులు, మేకలు గడ్డిని మేస్తున్నాయని వారు తెలిపారు. ఈ పాడి పశువులతో గ్రామస్థులు బతుకుబండి లాగుతున్నారని, అయితే గొల్లపల్లె ఉప్పలపాడుకు చెందిన నంద్యాల శ్రీనివాసులు, శివన్న, లక్ష్మన్న, కంపగిరి, మరికొందరు ప్రభుత్వ పశువుల మేత భూమిలో గోడలు నిర్మించి మిరప పంట సాగు చేస్తున్నారని తెలిపారు. మరికొందరు ఇతర గ్రామాల రైతులు కూడా రాళ్ల తోలి గోడలు నిర్మించే ప్రయత్నంలో ఉన్నారన్నారు. గతంలో పనిచేసిన ఆర్డీవో వినాయకంకు అర్జీలు ఇచ్చినా చర్యలు తీసుకోలేదని వాపోయారు. ప్రభుత్వ పశువుల మేత భూమి కబ్జాదారుల చేతుల్లో పడకుండా జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలని, గ్రామ రైతుల జీవనాధారమైన పశువుల మేతను రక్షించాలని వారు కోరారు.

ఉన్నతాధికారుల ఆదేశాలు బేఖాతర్



కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్

జమ్మలమడుగు రూరల్: జమ్మలమడుగులో కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్లతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద మంటలు ఎగిసిపడుతున్నాయని వాపోతున్నారు. ప్రమాదకరంగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాల సమీపాన పాఠశాలలు, ప్రధాన రోడ్డుపక్క ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లకు కంచెలు ఏర్పాటు చేయాలని గతంలో అధికారులు ఆదేశాలు జారీ చేశారు. కొన్ని చోట్ల ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద కంపచెట్లు మొలిచాయి. గత రెండు నెలల క్రితం తిరుపతి నుంచి ప్రత్యేక అధికారి హాజరై కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్లను తనిఖీ చేసి కరెంటు ఆఫీసు వద్ద సమావేశం ఏర్పాటు చేసి వారి సిబ్బందికి తెలిపి కంచెలు ఏర్పాటు చేయాలని, అందుకు సంబంధించిన బిల్లులు పంపాలని చెప్పారు. అప్పటి నుంచి ఇప్పటి దాకా ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద కంచెలు ఏర్పాటు చేయలేదని ప్రజలు వాపోతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

యునెస్కో గుర్తింపు కోసం బీజేపీ కృషి

జమ్మలమడుగు రూరల్: మండలంలోని చరిత్రాత్మక ప్రదేశమైన గండికోటకు యునెస్కో గుర్తింపు కోసం బీజేపీ కృషి చేస్తోందని బీజేపీ దళితమోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు మేకల ఆంజనేయులు పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ జమ్మలమడుగుకు చెందిన కేంద్ర భవన నిర్మాణ సలహా మండలి అధ్యక్షుడు శ్రీనివాసులునాయుడు యునెస్కో గుర్తింపు కోసం ఎంతో శ్రమిస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా గండికోటకు అంతర్జాతీయ గుర్తింపునిచ్చే యునెస్కో వారసత్వ కట్టడంగా చేర్చాలనే ఉద్దేశ్యంతో కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి మహేశ్‌శర్మను ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో కలిశారన్నారు. దీంతో గండికోటకు మహర్దశ వస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కొర్రపాటి పవన్, సాయి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మట్కా వ్యసనానికి దూరం కావాలి



జమ్మలమడుగులో ర్యాలీ చేస్తున్న పోలీసులు, ప్రజలు

జమ్మలమడుగు రూరల్: జమ్మలమడుగులో మట్కా రాసేవారు, నిర్వాహకులు మట్కా జోలికి వెళ్లకుండా దూరంగా ఉండాలని అర్బన్ సీఐ ప్రవీణ్‌కుమార్ సూచించారు. సోమవారం పట్టణంలోని పాత బస్టాండు, మార్కెట్ రోడ్డు, గడ్డవీధి, మెయిన్‌బజార్, సంజాముల మోటు తదితర ప్రాంతాల్లో పోలీసులు పరివర్తనపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీలో మాట్లాడుతూ ప్రజలు మట్కా వ్యసనానికి దూరంగా ఉండి మార్పు తెచ్చుకోవాలని కోరారు. మట్కా వలన ప్రజల జీవితాలు, వారి కుటుంబ సభ్యుల్లో సమస్యలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ హనుమంతు, హెడ్ కానిస్టేబుల్ నూర్‌బాష, శంకర్, ఏఎస్ఐ మురళి, వారి సిబ్బంది పాల్గొన్నారు.

కొండాపురంలో

మట్కా భూతాన్ని తరిమికొడదామని కొండాపురం సీఐ చిన్నపెద్దయ్య పేర్కొన్నారు. కొండాపురం, తాళ్లప్రొద్దుటూరు గ్రామాలలో పరివర్తన కార్యక్రమంలో భాగంగా సీఐ ఆధ్వర్యంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కొండాపురం బస్టాండ్ కూడలిలో విద్యార్థులచే మానవహారాన్ని నిర్వహించారు. మట్కాకు బానిస కావద్దని ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని, మట్కా వలన జీవితాలు నాశనమవుతాయని తదితర అంశాలతో ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రభాకర్‌రెడ్డి, ఎంఈఓ ఓబులేసు, కొండాపురం, తాళ్లప్రొద్దుటూరు ఎస్ఐలు శివప్రసాద్‌రెడ్డి, కృష్ణయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు.

దెబ్బతిన్న పెద్దపసుపుల రోడ్డు



దెబ్బతిన్న పెద్దపసుపుల రోడ్డు

జమ్మలమడుగు: నగర పంచాయతీ పరిధిలోని పెద్దపసుపుల రోడ్డు పూర్తిగా దెబ్బతింది. ఈ రోడ్డు బైపాస్ రోడ్డును కలుపుతూ ఆర్అండ్‌బీ ఆధీనంలో ఉంది. ఈ రోడ్డు వెంట మిల్లులు, ఇటుకల తయారీ ఫ్యాక్టరీలు ఉన్నాయి. ఇది సింగిల్‌రోడ్డు కావడంతో రోడ్డు గుంతలు పడి కుడి, ఎడమ అంచులు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఎదురుగా వాహనం వచ్చిందంటే దానికి దారి ఇచ్చేందుకు వాహనాన్ని కిందకు దింపాల్సిందే. ఈ క్రమంలో వాహనచోదకులు కిందపడి కాళ్లు, చేతులు విరగొట్టుకున్న సందర్భాలు ఉన్నాయి. మద్రాసు, నెల్లూరు, బళ్లారి, బాంబే రోడ్డుకు దారితీసే పెద్దపసుపుల రోడ్డుకు మరమ్మతులు చేసి వెడల్పు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

లైబ్రేరియన్‌ను పరామర్శించిన చైర్మన్



గాయపడిన లైబ్రేరియన్‌ను పరామర్శించిన గ్రంథాలయ చైర్మన్

జమ్మలమడుగు రూరల్: ఇటీవల మైలవరం మండలం వేపరాల శాఖ గ్రంథాలయంలో పనిచేస్తున్న లైబ్రేరియన్ బాలచంద్రుడు రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సోమవారం కడప జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జంబాపురం రమణారెడ్డి జమ్మలమడుగులో వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ప్రమాదం జరిగిన వివరాలు తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ అధ్యక్షుడు నాదెండ్ల బాబ్జి, అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షుడు రామమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నంద్యాలలో పీఆర్ ఎన్నికల ప్రచారం



ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, హెచ్ఎల్‌సీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి

జమ్మలమడుగు రూరల్: నంద్యాల దేవానగర్‌లో సోమవారం ఉదయం టీడీపీ అభ్యర్థి బ్రహ్మానందరెడ్డి తరపున ఆ పార్టీ ఎమ్మెల్సీ, జమ్మలమడుగు ఇన్‌చార్జి పి.రామసుబ్బారెడ్డి, అలాగే తుంగభద్ర హెచ్ఎల్‌సీ చైర్మన్ ఉప్పలపాడు శ్రీనివాసరెడ్డి తదితర నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అభ్యర్థి బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరారు.

అనంతరం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గురించి వివరించారు.

పద్ధతి మార్చుకోండి...

గ్రీవెన్స్ సెల్‌లోఅధికారులకు కలెక్టర్ హెచ్చరిక

కడప, కోటిరెడ్డిసర్కిల్ : జిల్లా స్థాయి అధికారులు కొందరు శాఖపరమైన నియమనిబంధనలు పాటించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. చెక్ రిజిస్ట్రార్ లేకుండా నా వద్దకు ఫైళ్లపై సంతకాలకు వస్తున్నారు. ఈ పద్ధతి మార్చుకోండి అంటూ కలెక్టర్ బాబూరావునాయుడు అసంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన గ్రీవెన్స్ సెల్ కార్యక్రమంలో కలెక్టర్ కొందరు అధికారుల వ్యవహార తీరుపై ఆగ్రహం చేశారు. ఏపీ మోడల్ స్కూల్‌లో అవుట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ టెండర్‌కు సంబంధించిన ఫైల్ అప్రూవల్ కోసం జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ వెంకటరమణ కలెక్టర్ వద్దకు వెళ్ళారు. కాగా గతంలో ఇదే టెండర్ వ్యవహారంలో అప్పటి కలెక్టర్‌ను సైతం తప్పుదారి పట్టించి సమస్యను తెచ్చిపెట్టారని, ఇప్పటికే కోర్టులు చుట్టూ తిరగాల్సిన పరిస్థితి తెచ్చిపెట్టారని ఎంప్లాయిమెంట్ ఆఫీసర్‌పై నిప్పులు చెరిగారు. స్వార్థానికిలోనై నిబంధనలను అతిక్రమించిన ఎంప్లాయిమెంట్ ఆఫీసర్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ఎంత డబ్బులు తీసుకున్నావో సిగ్గులేదా నిన్ను విధుల నుంచి తప్పిస్తున్నా వెంటనే వేరే అధికారికి బాధ్యతలు అప్పజెప్పాలంటూ డీఆర్‌వో నరసింహారావుకు సూచించారు. అధికారుల పల్లెనిద్ర ఎంత మంది చేశారని అందుకు సంబంధించిన నివేదిక సమర్పించాలన్నారు.

నంద్యాల ఉపఎన్నికల ప్రచారంలో వికాస్ హరికృష్ణ


ప్రచారంలో వికాస్‌హరికృష్ణ తదితరులు

కడప, కోటిరెడ్డిసర్కిల్ : నంద్యాల ఉపఎన్నికల ప్రచారంలో సోమవారం మెయిన్ రోడ్డు 8,9 డివిజన్‌లలో కదిరి ఎమ్మెల్యే చాంద్‌బాషతో కలిసి తెలుగుదేశం పార్టీ తరపున ప్రచారం చేపట్టినట్లు కడప నగర టీడీపీ ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రజలకు చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి ఎన్నికల్లో ప్రచారం చేసినట్లు తెలిపారు. నంద్యాల ఉపఎన్నికలలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం తథ్యమన్నారు. అధిక మెజార్టీ కోసం కృషి చేస్తున్నామన్నారు.

ప్రశాంతంగా పండుగలు జరుపుకోవాలి

శాంతి, సామరస్యాలకు నిలయం కడప : కలెక్టర్, ఎస్పీ పిలుపు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బాబూరావునాయుడు, ఎస్పీ బాబూజీ అట్టాడ

కడప, కోటిరెడ్డిసర్కిల్ : ఈ నెల 25వ తేదీ వినాయకచవితి, సెప్టెంబర్ 2వ తేదీ జరిగే బక్రీద్ పండుగలను జిల్లా ప్రజలు ప్రశాంత వాతావరణంలో మతసామరస్యంతో జరుపుకోవాలని కలెక్టర్ టి.బాబూరావునాయుడు, ఎస్పీ అట్టాడ బాబూజీ పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని మీకోసం హాలులో వినాయక చవితి, బక్రీద్ పండుగలను పురస్కరించుకొని అధికారులు, అనధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ మతాలకు చెందిన మతపెద్దలతో పీస్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చట్టాలను గౌరవిస్తూ అన్నిమతాల వారు తమ పండుగలను సుహృద్భావ వాతావరణంలో మత సామరస్యానికి ప్రతీకగా నిర్వహించుకోవాలని కోరారు. జంతువధకు సంబంధించి ప్రభుత్వం రూపొందించిన చట్టాలను జిల్లా యంత్రాంగం అమలు చేస్తోందన్నారు. గోవధ నిషేధ చట్టం అంశాలపై గ్రామాల్లో దండోరా వేయించి ప్రజల్లో అవగాహన కల్పిస్తామన్నారు. ఇందుకు మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్లు, వీఆర్‌వోలకు తగిన సూచనలు జారీ చేశామన్నారు. ఎస్పీ బాబూజీ అట్టాడ మాట్లాడుతూ జిల్లా శాంతికి ప్రతీక అన్నారు. వినాయకచవితి, బక్రీద్ పండుగలు భక్తిశ్రద్ధలతో ఇతర మతాలను గౌరవిస్తూ జరుపుకోవాలన్నారు. మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ అన్వర్ హుసేన్, నాగార్జున విద్యాసంస్థల అధ్యక్షుడు రామక్రిష్టారెడ్డి, సయ్యద్ అహ్మద్‌పీర్ సాహెబ్, డాక్టర్ వారణాసి ప్రతాప్‌రెడ్డి, మునగా సతీష్, రామమోహన్‌రెడ్డి మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఐక్య భావంతో ప్రజలు పండుగలు జరుపుకుంటున్నట్లు తెలిపారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ తారకేశ్వర్లు మాట్లాడుతూ గోవధ చట్టంపై ప్రభుత్వం 1977లో రూపొందించిన చట్టాన్ని వివరించారు. రాయచోటి నుంచి డాక్టర్ సాహెబ్, మైదుకూరు నుంచి అబ్దుల్లా, కడప నుంచి జిలానీబాష, సలావుద్దీన్, 7రోడ్ల మసీదు ఇమామ్‌లు వలివుల్లా సాహెబ్, కడప ఇస్లామిక్ సొసైటీ అధ్యక్షుడు ఇసాక్ సాహెబ్, ఎంఐఎం పార్టీ ప్రతినిధి అలీ చాంద్, షఫీ, డాక్టర్ మహబూబ్‌పీర్, సుబాన్‌బాష మాట్లాడుతూ జిల్లాలో హిందూ ముస్లింలు సోదరభావంతో మెలుగుతూ మతసామరస్యానికి ప్రతీకగా పండుగలు జరుపుకుంటున్నట్లు తెలిపారు. బీజేపీ నాయకులు శ్రీనాధరెడ్డి, బాలాజీ యాదవ్, వృక్ష సంరక్షణ సమితి ప్రెసిడెంట్ నర్రెడ్డి తులసిరెడ్డి, వీహెచ్‌పీ నాయకులు శశిభూషణ్‌రెడ్డి, కొత్తపల్లి నారాయణరెడ్డి, కందుల శ్రీనివాసులరెడ్డి, జానమద్ది విజయభాస్కర్ మాట్లాడుతూ అన్నిమతాలకు నిలయమైన భారతదేశం పట్ల ప్రపంచవ్యాప్తంగా గొప్ప భావం వుందన్నారు. ఈ సమావేశంలో వీహెచ్‌పీ నాయకులు కొత్తపల్లి వెంకటలక్ష్మీ నారాయణరెడ్డి ఆర్డీవో నరసింహారెడ్డి, డీఎండబ్ల్యూ ఖాదర్‌బాష, డీపీవో సుబ్రహ్మణ్యం, కడప ఆర్డీవో చినరాముడు, పశుసంవర్థకశాఖ జేడీ జయకుమార్, కడప మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, ఏఎస్పీ క్రిష్టారావు, డీఎస్పీలు రాజగోపాల్‌రెడ్డి, మాసుమ్‌బాష, ఎస్‌డీపీవోలు, అధికారులు, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మట్కా మహమ్మారిని తరిమి కొట్టాలి

డీఎస్పీ ఆధ్వర్యంలో నగరంలో భారీ ర్యాలీ

కడప, క్రైం : జిల్లాలో మట్కా మహమ్మారిని ప్రతి ఒక్కరూ తరిమికొట్టాలని కడప డీఎస్పీ షేక్‌మాసూమ్‌బాష పిలుపునిచ్చారు. ఎస్పీ అట్టాడబాబూజీ ఆదేశాల మేరకు డీఎస్పీ ఆధ్వర్యంలో మట్కా పై పరివర్తన ర్యాలీని నగర ప్రజలు, విద్యార్థులతో కలిసి ర్యాలీని సోమవారం నగరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మట్కా మహమ్మారి వల్ల వారి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఉండాయని, వీరికి సమాజంలో సరైన గుర్తింపు ఉండదన్నారు. ఈ ర్యాలీ కడప అర్బన్ సీఐ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో తాలూకా ఎస్ఐ రాజరాజేశ్వర్‌రెడ్డి విద్యార్థులతో కలిసి రవీంద్రనగర్, అక్కాయపల్లె, నబీకోట, మరియాపురంలో ర్యాలీ నిర్వహించారు. టూటౌన్ ఎస్ఐ రుషేంద్రబాబు విద్యార్థులు, స్థానిక ప్రజలతో కలిసి అల్మాస్‌పేట, సాయిపేట, వక్కలపేటలో ర్యాలీ నిర్వహించారు. చిన్నచౌకు సీఐ రామక్రిష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులు అప్సరా సర్కిల్, శంకరాపురం, ఎన్జీవో కాలనీలో ర్యాలీని నిర్వహించారు. రిమ్స్ సీఐ మోహన్ ప్రసాద్ విద్యార్థులతో కలిసి వైఎస్ ఆర్ సర్కిల్ నుంచి రామాంజనేయపురం వరకు ర్యాలీని నిర్వహించారు. అనంతరం విద్యార్థులు మట్కాను వదలి పరివర్తనం చెందాలంటూ మానవహారం చేశారు.



ర్యాలీలో కడప డీఎస్పీ షేక్‌మాసూమ్‌బాష తదితరులు

రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

కడప, క్రైం : క్రిష్టాపురం రైల్వేస్టేషన్ మధ్యలోని చౌటపల్లె వద్ద వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. రామరాజుపల్లెకు చెందిన షేక్ సాదక్‌వల్లి (45) తోపుడు బండిపై పండ్ల వ్యాపారం చేసుకుంటూ జీవించేవాడు. ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపం చెంది సోమవారం రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కు తరలించినట్లు తెలిపారు.

విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోండి

కడప, మారుతీనగర్ : హిందూపురం శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ దేవస్థానం (భజనమందిరం)లో ఉన్న అమ్మవారి విగ్రహాన్ని అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శ్రీఆర్యవైశ్య సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ మేరకు సోమవారం స్థానిక కన్యకాపరమేశ్వరీ దేవస్థానం నుంచి కలెక్టరేట్ వరకూ బైక్ ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.కలెక్టర్‌ను కలిసిన వారిలో సంఘం అధ్యక్షుడు బుదవారపు కృష్ణమూర్తి, గౌరవాధ్యక్షుడు మునగాగంగయ్య, ఉపాధ్యక్షుడు దేవతి శంకరయ్య, కార్యదర్శి మునగాశ్రీనివాస్‌కుమార్ పాల్గొన్నారు.

విగ్రహాలకు అనుమతి తప్పనిసరి

లింగాల: మండలంలో వినాయక చవితి పండుగ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న వినాయక విగ్రహాలకు పోలీసుల అనుమతి తప్పనిసరి అని ఎస్ఐ మల్లికార్జునరెడ్డి బుధవారం తెలిపారు.

పునరావాసం చూపకుండా పొమ్మంటే ఎలా..?

ఆర్డీవోకు చెప్పిన బుగ్గవంక నిర్వాసితులు


నిర్వాసితులతో మాట్లాడుతున్న ఆర్డీవో, హరిప్రసాద్

కడప, సెవెన్‌రోడ్స్ : 50 సంవత్సరాలుగా ఇక్కడే నివాసం ఉంటున్నాం. రోజువారి పనులు చేసుకుంటూ జీవిస్తున్నాం.ఉన్నఫలంగా ఇళ్లు ఖాళీ చేసి పొమ్మంటే... ఎక్కడికి పోవాలి. ఎలా బతకాలి అంటూ బుగ్గవంక నిర్వాసితులు ఆర్డీవో చిన్నరాముడుతో అన్నారు. సోమవారం హరితవర్ల్డ్‌లో బుగ్గవంక నిర్వాసితులు టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి హరిప్రసాద్‌ను కలిసారు. తమ బాధను వ్యక్తం చేయగా ఆయన స్పందించి ఈ విషయాన్ని ఆర్డీవో చిన్నరాముడు, తహసీల్దార్ ప్రేమంతకుమార్ దృష్టికి తీసుకెళ్ళారు. దీంతో అధికారులు ఇద్దరు హరితవర్ల్డ్‌లో బుగ్గవంక నిర్వాసితులతో ముఖాముఖి చర్చించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ బుగ్గవంక నిర్వాసితుల కోసం ప్రత్యామ్నాయంగా పూర్తి ప్రభుత్వ ఖర్చులతో ఇళ్ళు నిర్మించి ఇస్తే వెళ్ళేందుకు వారు సిద్ధమన్నారు. ఆర్డీవో చిన్నరాముడు స్పందిస్తూ గురుకుల పాఠశాల సమీపంలో ఒక్కొక్కరికి ఒకటిన్నర సెంటు లెక్కన స్థలం కల్పిస్తామని బ్యాంకు రుణంతో ఇళ్లు నిర్మించుకోవచ్చని సూచించారు. ఈ సూచనకు నిర్వాసితులు తాము పేద వారమని రుణం ఎలా చెల్లించగలమని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేత సుభాన్‌బాష, 21వ డివిజన్ పార్టీ ఇన్‌చార్జి దండుఅనిల్, 43వ డివిజన్ ఇన్‌చార్జి సాయిబాబా, నాయకుడు రవికుమార్ బుగ్గవంక నిర్వాసితులు పాల్గొన్నారు.

గ్రంథాలను చదివితే జ్ఞానం పెరుగుతుంది

కడప, అర్బన్ : గ్రంథాలను చదివితే జ్ఞానం పెరుగుతుందని కేఎస్ఆర్ఎం ఇంజనీర్ కాలేజీ అధినేత శివానందరెడ్డి, చైర్‌పర్సన్ రాజేశ్వరమ్మ అన్నారు. కేఎస్ఆర్ఎం కళాశాలలోని గ్రంథాలయంలో సోమవారం బీటెక్, ఎంటెక్ పుస్తకాలతో పాటు విద్యార్థులకు ఉపయుక్తమైన సర్వీస్ కమీషన్ పుస్తకాలు, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ పుస్తకాలు తెప్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పుస్తకాలు కష్టపడి కాదు ఇష్టపడి చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ మోహన్, ప్రిన్సిపల్ డాక్టర్ వీఎస్ఎస్ మూర్తి, గ్రంథాలయాధికారి ప్రసాద్ గ్రంథాలయ సిబ్బంది, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

26న ఐఏబీ సమావేశం

పులివెందుల టౌన్: ఈ నెల 26వ తేదీన ఐఏబీ (నీటి సలహా సంఘం) సమావేశం నిర్వహిస్తున్నట్లు పీబీసీ ఈఈ కిరణ్‌కుమార్ తెలిపారు. ఈ నెల 22వ తేదీన ఐఏబీ మీటింగ్ అనంతపురంలో నిర్వహించాల్సి ఉండగా అనివార్య కారణాల వలన వాయిదా వేశామన్నారు. తిరిగి ఈ నెల 26వ తేదీన సాయంత్రం 3 గంటలకు అనంతపురంలో ఐఏబీ సమావేశం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సీబీఆర్‌కు నీటి విడుదలకు సంబంధించి కేటాయింపులు జరుగుతాయన్నారు. ఈ సమావేశానికి జిల్లాలోని ప్రజా ప్రతినిధులు హాజరవుతారని ఆయన తెలిపారు.

గోడపత్రాల ఆవిష్కరణ



సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని గోడపత్రాలు విడుదల చేస్తున్న ఉపాధ్యాయ నేతలు

చక్రాయపేట: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని సీపీఎస్ నాయకులు సోమవారం ఎమ్మార్సీ భవనంలో మిలియన్ మార్చ్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆపస్ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయ ప్రసాద్, నేతలు ఏడుకొండలు, రాజా, ప్రకాష్‌లు మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీన విజయవాడలో చేపట్టిన మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలని ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మికులు భారీ ఎత్తున హాజరుకావాలని కోరారు. ప్రభుత్వాలు కొత్త పింఛన్ విధానాన్ని ప్రవేశపెట్టి ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మికుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేశారన్నారు. పాత పింఛన్ విధానాన్ని అమలు చేసి ఉద్యోగ భవిష్యత్తును కాపాడాలని కోరారు. కావున గతంలో ఉన్న పింఛన్ విధానాన్ని అమలు చేయాలని, సెప్టెంబర్ 1వ విజయవాడలో తలపెట్టిన మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలని కోరారు. హనుమంత్‌నాయక్, రాజు, రాజానాయక్, మునిరెడ్డి, ప్రకాష్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్సీఈఆర్‌టీ ఆధ్వర్యంలో అవగాహన





టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్న ఎస్సీఈఆర్‌టీ కోఆర్డినేటర్ రాజ్యలక్ష్మి, హాజరైన ఉపాధ్యాయులు

పులివెందుల టౌన్: రాష్ట్ర విద్యా శిక్షణ పరిశోధన సంస్థ (ఎస్సీఈఆర్‌టీ) ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని ఎంఈఓ వీరారెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో అభ్యసన స్థాయిపై ఉపాధ్యాయులకు శిక్షణపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం ఎంఈవో మాట్లాడుతూ జాతీయస్థాయిలో విద్యార్థులు సాధించిన అభ్యసన స్థాయి పేరుతో విద్యార్థుల అభ్యసన స్థాయి తెలుసుకోవడానికి సర్వే చేస్తున్నారని, మన రాష్ట్రంలో ఈ సర్వే చేయనున్నారని తెలిపారు. రాష్ట్ర విద్యా శిక్షణా పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు తెలుగు, గణితం, పరిసరాల విజ్ఞానం సబ్జెక్ట్‌లో 3, 5, 8 తరగతులకు పరీక్షలు నిర్వహించి అంచనా వేస్తారన్నారు. మన రాష్ట్రంలోని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించడానికి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా 50 శాతం మంది ఉపాధ్యాయులకు అవగాహన కల్పించి, మిగిలిన 50 శాతం మంది ఉపాధ్యాయులకు మంగళవారం అవగాహన తరగతులు ఉంటాయన్నారు. ప్రోగ్రాం డైరెక్టర్‌గా నెల్లూరు డీఈడీ కళాశాల అధ్యాపకులు రమేష్ బాధ్యత తీసుకున్నారన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు ఉపాధ్యాయులను రెండు విభాగాలుగా విభజించి శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చంద్రబాబు కాలనీని సందర్శించిన అధికారులు



కాంబల్లె కాలనీని పరిశీలిస్తున్న అధికారులు, రామగోపాల్‌రెడ్డి

సింహాద్రిపురం: మండలంలోని కాంబల్లె గ్రామంలో నిర్మించతలపెట్టిన చంద్రబాబునాయుడు కాలనీని వివిధ శాఖల అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీలో మౌలిక సౌకర్యాలు కల్పించుటకు వివిధ శాఖల అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసేందుకు టీడీపీ నేత రామగోపాల్‌రెడ్డితో కలిసి చర్చించి కాలనీ స్థలాన్ని పరిశీలించారు. సోమవారం విద్యుత్ శాఖ ఏడీ శ్రీకాంత్ కాలనీ నిర్మాణ స్థలంలో కాలనీకి కావాల్సిన విద్యుత్ సరఫరా గురించి పరిశీలించారు. అలాగే రహదారుల విషయమై మండల ఇంజనీర్ ఉదయ కుమార్‌రెడ్డి పరిశీలించారు. వీరితో పాటు హౌసింగ్ డీఈ సుబ్బరాయుడు పాల్గొని కాలనీ ఏర్పాటుపై టీడీపీ నేత రామగోపాల్‌రెడ్డితో చర్చించారు. మోడల్ కాలనీకి కావాల్సిన ఏర్పాట్లకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని అధికారులు రామగోపాల్‌రెడ్డికి వివరించారు.

బోరుబావుల సమాచారాన్ని తెలియజేయాలి

వేంపల్లె: వేంపల్లె పంచాయతీ పరిధిలో నిరుపయోగంగా ఉన్న గొట్టపు బావులు, లోతైన గుంతల సమాచారాన్ని పంచాయతీ సిబ్బంది దృష్టికి తీసుకురావాలని ఈఓ నాగభూషణం రెడ్డి ప్రజలకు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ప్రమాదకర పరిస్థితులున్న బోరుబావులుంటే తెలియజేసిన వెంటనే చర్యలు తీసుకొని పూడ్చి వేస్తామన్నారు.

రేపు జాగృతి సమావేశం

వేంపల్లె: వేంపల్లె పంచాయతీ పరిధిలో ఈ నెల 23వ తేదీన జాగృతి పేరుతో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, తీరుపై అవగాహన సమావేశం నిర్వహిస్తున్నట్లు ఈఓ నాగభూషణరెడ్డి పేర్కొన్నారు. పలువురు జిల్లా స్థాయి అధికారులతో పాటు శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ సతీష్‌రెడ్డి పాల్గొంటారని ఈఓ తెలిపారు.

విగ్రహాలకు అనుమతి తప్పనిసరి

లింగాల: మండలంలో వినాయక చవితి పండుగ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న వినాయక విగ్రహాలకు పోలీసుల అనుమతి తప్పనిసరి అని ఎస్ఐ మల్లికార్జున రెడ్డి తెలిపారు. బుధవారంలోపు ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులు పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ పండుగ సందర్భంగా మండలంలో ఎలాంటి రికార్డింగ్ డ్యాన్సులకు అనుమతి లేదన్నారు.

బాలుడికి ఎమ్మెల్సీ బీటెక్ రవి చేయూత



సింహాద్రిపురం టీడీపీ కార్యాలయంలో అరవింద్‌ను పరామర్శిస్తున్న బీటెక్ రవి

సింహాద్రిపురం: ప్రొద్దుటూరుకు చెందిన తొమ్మిది సంవత్సరాల అరవింద్ అనే బాలుడికి వెన్నెముకలో కణితితో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని ఎమ్మెల్సీ బీటెక్ రవి సీఎంతో మాట్లాడి ప్రత్యేక వైద్య చికిత్సకు ఏర్పాటు చేశారు. అరవింద్ వెన్నెముకకు కణితి ఏర్పడడంతో కాళ్ల చచ్చుబడి మంచాన పడ్డాడు. ఐదో తరగతి చదువుతున్న అరవింద్‌కు ఇలాంటి పరిస్థితి రావడం దురదృష్టకరం. దీంతో సింహాద్రిపురంలో ఉన్న అరవింద్ అవ్వ, తాతలు ఎమ్మెల్సీ బీటెక్ రవిని కలిసి తమ గోడును వెలిబుచ్చారు. ఆయన చొరవ తీసుకొని గుంటూరు ఆసుపత్రిలో అరుదైన చికిత్స చేయించారు. ఆ బాలుడికి వెన్నపూసలో కణితి ఏర్పడి ఊపిరితిత్తులకు తాకుతుండడంతో అలాంటి పరిస్థితి నెలకొందని డాక్టర్లు వివరించారు. ఏదేమైనా ఈ ప్రత్యేక శస్త్ర చికిత్స చేసి కణితిని తొలగించారు. దీంతో అరవింద్ మామూలు అయ్యేందుకు అవకాశం ఉందని డాక్టర్లు తెలియజేశారు. సోమవారం అరవింద్‌తో కలిసి వారి తాత, అవ్వలు సింహాద్రిపురం టీడీపీ కార్యాలయంలో బీటెక్ రవిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

దోమల వలన అనేక వ్యాధులు



దోమల నివారణకు గండి క్షేత్రంలో డీడీటీ స్ప్రే చేస్తున్న దృశ్యం

చక్రాయపేట: వర్షాకాలం సంభవించడంతో దోమలు అధికమై అనేక వ్యాధులు సంభవిస్తున్నాయని డాక్టర్ జ్వాలాపతి పేర్కొన్నారు. వ్యాధుల నివారణ కోసం 01.08.2017 ఒక విడత, 21.08.2017 రెండో విడతగా గ్రామాలలో డీడీటీ స్ప్రే చేస్తున్నామన్నారు. ఈ మేరకు సోమవారం గండి క్షేత్రంలో నర్సు నవనీత ఆధ్వర్యంలో డీడీటీ స్ప్రే చేయడం జరిగింది. గండి క్షేత్రంలో వసతి గృహాలు, ఆలయాలు, కుళాయిల వద్ద, కార్యాలయాల్లో, కళ్యాణ మంటపంలో ఇలా ప్రతిచోట డీడీటీ స్ప్రే చేయించారు.

ఈ స్ప్రే చేయడం వలన దోమలు చనిపోయి రోగాలు తగ్గుముఖం పడుతాయని, ప్రతి ఇంట్లో దగ్గరుండి స్ప్రే చేయించుకోవాలని నవనీత కోరారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మట్కాతో జీవితాలు నాశనం చేసుకోవద్దు



నాలుగు రోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడ్డ దృశ్యం

వేంపల్లె: మట్కా జూదంతో జీవితాలను నాశనం చేసుకోవద్దని ఉషాకిరణ్ హైస్కూల్ కరస్పాండెంట్, ప్రైవేటు పాఠశాలల సంఘం రాష్ట్ర కార్యదర్శి బీవీఎస్ రమణారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వేంపల్లె పోలీసులు పరివర్తన కార్యక్రమం పేరుతో మట్కా, జూదంకు బానిసలైన వారిలో చైతన్యం తెచ్చి వారి కుటుంబాలను కాపాడేందుకు ర్యాలీ నిర్వహించారు. మట్కా జూదానికి బానిసలైతే సంపాదించిన డబ్బులు పోగొట్టుకొని వీధుల్లో పడుతారని తెలియజెప్పారు. స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు ఉషాకిరణ్ విద్యార్థులు, పోలీసులు ర్యాలీగా వెళ్లి నాలుగు రోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా బీవీఎస్ రమణారెడ్డి, ఎస్ఐ నరేంద్రకుమార్, హెడ్‌కానిస్టేబుల్ రమణారెడ్డి, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

పంట రుణాలను 31లోగా రెన్యువల్ చేసుకోవాలి

వేంపల్లె: చింతలమడుగుపల్లె సొసైటీలో రుణాలు తీసుకున్న రైతులు ఈ నెల 31వ తేదీలోగా రెన్యువల్ చేసుకోవాలని సొసైటీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, కార్యదర్శి రామిరెడ్డిలు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఇప్పటి వరకు సొసైటీలో ఏటీఎం, కిసాన్ కార్డులను తీసుకెళ్లని రైతులు వెంటనే తీసుకెళ్లాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం విడుదల చేసే ఎలాంటి పరిహారాలైనా అకౌంట్‌లోకి జమకాకపోతే సంఘం బాధ్యత వహించదని దీనిని దృష్టిలో పెట్టుకొని వెంటనే రెన్యువల్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

సినిమా గైడ్

పులివెందుల

మారుతి	: ఫిదా
లక్ష్మీ	: ఆనందోబ్రహ్మ
రాఘవేంద్ర	: లై
శ్రీనివాస	: జయ జానకి నాయక
సుజాత	: నేనే రాజు నేనే మంత్రి

వేంపల్లె

తిరుమల	: శమంతకమణి
వెంకటేశ్వర	: ఫిదా
నూర్జహాన్	: గౌతంనంద

నలుగురు నామినేషన్ల ఉపసంహరణ

పులివెందుల టౌన్: హౌస్ బిల్డింగ్ కో ఆపరేటివ్ సొసైటీ ఎన్నికల బరిలో నుంచి నలుగురు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నట్లు ఎన్నికల అధికారి కొండారెడ్డి, సహాయ ఎన్నికల అధికారి మమ్మద్ రఫీలు తెలిపారు. సోమవారం బొగ్గుడుపల్లె సొసైటీ కార్యాలయంలో నలుగురు నామినేషన్లను ఉపసంహరించుకున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికల బరిలో 9 డైరెక్టర్ల స్థానాలకు గానూ 18 మంది బరిలో ఉన్నారన్నారు. వీరికి ఎన్నికల గుర్తులు సైతం కేటాయించడం జరిగిందన్నారు.

ఆంధ్రజ్యోతి
12
మైదుకూరు
కడప మంగళవారం 22 ఆగస్టు 2017
మైదుకూరు దువ్వూరు ఖాజీపేట బ్రహ్మంగారిమఠం చాపాడు

క్యాడ్ శిక్షణతో విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు

చాపాడు: విద్యార్థులు క్యాడ్ శిక్షణ పొందితే ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని సీబీఐటీ, వీబీఐటీ కళాశాలల కరస్పాండెంట్ జయచంద్రారెడ్డి అన్నారు. ఈనెల 20వ తేదీ నుంచి రెండు రోజులపాటు సీబీఐటీ, వీబీఐటీ కాలేజీల్లో బళ్లారికి చెందిన క్యాడ్ సెంటర్ వారిచే ఇంజినీరింగ్ 4వ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. సివిల్ విద్యార్థులకు క్యాట్‌యా, ఆటోక్యాడ్, మెకానికల్ విద్యార్థులకు ఆటోక్యాడ్ స్టాడ్‌ప్రోలలో శిక్షణ ఇచ్చారు. ఈసందర్భంగా జయచంద్రారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి ట్రైనింగ్‌లు విద్యార్థులకు చాలా అవసరమన్నారు. ప్రిన్సిపాళ్లు పాండురంగన్‌రవి, శ్రీనివాసులరెడ్డిలు మాట్లాడారు.

రజకసంఘం ఉపాధ్యక్షుడిగా రాముడు

మైదుకూరు : ఏపీ రజకసేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పట్టణానికి చెందిన కె. రాముడును నియమించారు. పట్టణంలోని రజకసంఘం కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కేతగుంట్ల సుబ్బరాయుడు, జిల్లా అధ్యక్షుడు సుబ్రహ్మణ్యంలు ఇతర సభ్యులు కలసి రాముడును ఎన్నుకున్నారు. రాయలసీమ ప్రాంత అధ్యక్షుడు సీయమ్ రాముడు, నెల్లూరు జిల్లా అధ్యక్షులు నాగేంద్ర, స్థానిక నాయకులు ఓబులేసు, పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

గణనాథుల విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి

చాపాడు : మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు వినాయక పండుగ సందర్భంగా విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు పోలీసుల అనుమతి తీసుకోవాలని ఎస్ఐ శివశంకర్ చెప్పారు. పండుగ సందర్భంగా ఎలాంటి డ్యాన్స్ ప్రోగ్రాంలు, ఏర్పాటు చేయవద్దన్నారు. విగ్రహాలకు రక్షణ, ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. ఘర్షణలకు పాల్పడవద్దన్నారు. మైకు పర్మీషన్ తప్పకుండా తీసుకోవాలన్నారు.

ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

కాశినాయన : మండల కేంద్రమైన నర్సాపురం జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళుతున్న 8మంది ఉపాధ్యాయులకు సోమవారం ప్రధానోపాధ్యాయురాలు సుహాసిని అధ్యక్షతన ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా బదిలీపై వెళుతున్న ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మితోపాటు, ఉపాధ్యాయులు గఫార్, బాలసుందరం, రాజు, పార్థసారథి, జయరాములు, శ్రీదేవి, పార్వతీలను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమాన్ని పురష్కరించుకొని పాఠశాల విద్యార్థులకు తిథిభోజనం ఏర్పాటు చేశారు.

నర్సాపురంలో 'పల్లెనిద్ర'

కాశినాయన : జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండల యంత్రాంగం సోమవారం రాత్రి నర్సాపురంలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని చేపట్టినట్లు తహసీల్దార్ రాజేష్ ఉదయ్‌సంతోష్ తెలిపారు. అందులో భాగంగా మండలస్థాయి అధికారుల బృందం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలను బాలుర, బాలికల వసతిగృహాలను పరిశీలించారు. బాలుర వసతిగృహంలో విద్యార్థులకు వండి సిద్ధం చేసిన భోజనాలను పరిశీలించారు. సచివాలయం వద్ద గ్రామసభను ఏర్పాటుచేసి పలు సమస్యలపై చర్చించారు.

రోడ్ల కంటే ఎత్తుగా మురుగు కాలువలు.. రోడ్లపై నిలబడ్డ నీళ్ళు

మైదుకూరు : పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఇటీవల నిర్మించిన మురుగుకాలువలు రోడ్డుకు ఎత్తుగా నిర్మించడంతో వర్షపు నీళ్లన్నీ రోడ్డుపై నిలబడి పోయాయి. పట్టణంలోని శ్రీరామ్‌నగర్, శీలంనగర్, వినాయక నగర్, మాబునగర్ తదితర ప్రాంతాల్లోని వీధుల్లో కొత్తగా మురికి కాలువలు నిర్మించారు. అయితే రోడ్డుకు సమాంతరంగా కాకుండా ఎత్తుగా కాలువకు చిన్న గోడ ఏర్పాటు చేయడంతో రహదారిపై ఉన్న వర్షం నీళ్లు ఎటూ పోలేక అక్కడే నిలబడి పోయాయి. బురదగుంతలుగా మారి పాదాచారులకు, ద్వీచక్రవాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతేగాక నిలబడిన నీటి వల్ల దోమల వ్యాప్తి పెరిగి అనారోగ్యపాలవుతామని స్థానికులు భయందోళనలు వ్యక్తం చేస్తున్నారు. వీధుల్లో వర్షపు నీరు పోయేలా తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



శ్రీరామ్‌నగర్‌లో వీధిలో నిలబడ్డ వర్షంనీరు

వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

దువ్వూరు : వినాయక చవితి సందర్భంగా వాడవాడలో ఏర్పాటు చేసే వినాయక ఉత్సవాలకు కమిటీవారు తప్పనిసరిగా పోలీసు విద్యుత్తు శాఖ అనుమతి పొందాలని ఎస్ఐ విద్యాసాగర్ తెలిపారు. మూడు రోజులపాటు నిర్వహించే ఉత్సవాలకు మైక్ అనుమతి కోసం మైదుకూరులోని డీఎస్పీ కార్యాలయాన్ని సంప్రదించాలని, ఆయా ఉపకమిటీ నిర్వాహకులు విగ్రహాన్ని ఎక్కడ నిమజ్జనం చేస్తారన్న విషయాన్ని పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

అంధత్వ నివారణకు జాతీయ సర్వే

దువ్వూరు : మండల పరిధిలోని చింతకుంట, మాచనపల్లె గ్రామాల్లో సోమవారం అంధత్వ నివారణకోసం జాతీయ సర్వే నిర్వహించారు. ఢిల్లీలోని ఎయిమ్స్ వైద్య సిబ్బంది గ్రామాల్లో పర్యటించి 120 మందికి కంటి, షుగర్ పరీక్షలు నిర్వహించారు. చింతకుంట గ్రామానికి చెందిన 13 మంది మాచనపల్లె గ్రామానికి చెందిన 31 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని నిర్ధారించారు. వీరికి కడప, ప్రొద్దుటూరులోని రిమ్స్ ఆస్పత్రిలో ఆపరేషన్లు చేయనున్నారు. డాక్టర్ లక్ష్మిప్రసన్న, సిద్దార్థ కంటి ఇన్స్టిట్యూట్ సికింద్రాబాద్ శాఖ వారి సిబ్బంది, ఎయిమ్స్ న్యూఢిల్లీ వైద్య సిబ్బంది, స్థానిక వైద్యులు కిరణ్‌కుమార్, కంటివైద్య నిపుణులు రఘురామిరెడ్డి, శివరామయ్య పాల్గొన్నారు.

మట్కా మహమ్మారి జోలికి వెళ్లవద్దు



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, దువ్వూరు పోలీసులు

దువ్వూరు: మట్కా మహమ్మారితో జీవితాలు నాశనం అవుతాయని దువ్వూరు ఎస్ఐ విద్యాసాగర్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రెండు రోజులుగా పరివర్తన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం దువ్వూరులో శ్రీషిరిడీ సాయి వివేకానంద హైస్కూలుకు చెందిన విద్యార్థులు దువ్వూరు ఎస్ఐ విద్యాసాగర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మట్కాబారిన అధిక శాతం పేద, మధ్యతరగతి వర్గాల వారు పడుతున్నారని, మట్కాతో కుటుంబాలు దెబ్బతినే అవకాశం ఉందన్నారు. ప్రధాన కూడలిలో విద్యార్థులతో మానవహారం ఏర్పాటు చేసి నినాదాలు చేశారు. మట్కా నిర్మూలనపై పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎఎస్ఐ చంగల్‌రాజు, పోలీసులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలను పూజించండి

ఖాజీపేట: వినాయక చవితి సందర్భంగా రంగు రంగుల వినాయక విగ్రహాలకు స్వస్తి పలికి, మట్టి విగ్రహాలను పూజిస్తే పర్యావరణాన్ని కాపాడిన వారు అవుతారని కళాకారులు ఉదయ్‌కుమార్, ఉపేంద్ర, ఉమామహేష్‌లు తెలిపారు. స్థానిక పరిధిలోని రావులపల్లె, పత్తూరు, పాటిమీదపల్లె, ఖాజీపేట బస్టాండు ప్రాంతంలో సోమవారం ఎ.పి కాలుష్య నియంత్రణ మండలి తిరుపతి ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ వారి ఆధ్వర్యంలో కళాబృందంచే ప్రజలకు పాటల ద్వారా వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక విగ్రహాలను ప్లాస్టరాఫ్ పారిస్‌లో తయారు చేయడం వల్ల నీరు కాలుష్యం అవుతుందన్నారు. మట్టి విగ్రహాలను పూజించాలని దీంతో పర్యావరణాన్ని కాపాడిన వారవుతారన్నారు.

చంద్రన్న బీమా... జీవితాలకు భరోసా

ఖాజీపేట: వ్యవసాయ కార్మికులు, డ్వాక్రా మహిళలు, ఉపాధి కూలీలు, డ్రైవర్లు, భవన నిర్మాణ, అసంఘటిత కార్మికులందరికీ చంద్రన్న బీమా వర్తిస్తుందని.. జన్మభూమి కమిటీ సభ్యులు సిద్దారం యాస్మిన్ పేర్కొన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో సోమవారం చంద్రన్న బీమా చెక్కులు ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబునాయుడు ప్రజల శ్రేయస్సుకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ప్రతి పేదవాడికి పండుగలను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవడం కోసం రంజాన్ తోఫా, సంక్రాంతి, క్రిస్మస్ కానుకలు అందచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ రఘునాథ్ రెడ్డి, ఎపిఎమ్ ఎస్తేర్ రాణి, తదితరులు పాల్గొన్నారు.

పశుగ్రాస మొక్కలను పరిశీలించిన అధికారులు

చాపాడు : మండలంలోని చియ్యపాడు గ్రామంలో బోరెడ్డి వరలక్ష్మి అనే మహిళ నాటిన పశుగ్రాస మొక్కలను చాపాడు పశువైద్య అధికారిణి గీతాప్రియ, జమ్మలమడుగు డివిజన్ ఉపాధి హామీ పథకం ఇంజినీరు చంద్రప్రతాప్‌రెడ్డి సోమవారం పరిశీలించారు. ప్రభుత్వం ఆరుగురికి పశుగ్రాసం పెంచేందుకు అనుమతి ఇచ్చినట్లు గీతాప్రియ చెప్పారు. ఒక్కొక్కరికి రూ.77 వేల చొప్పున రెండు సంవత్సరాల కాలవ్యవధిలో విడతలవారీగా ఆర్థికసాయం అందజేస్తామన్నారు. పశుగ్రాస క్షేత్రాలు చాలా ఉపయోగకరమని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని గీతాప్రియ కోరారు. వారి వెంట గోపాలమిత్ర రాజశేఖర్‌రెడ్డి, ఇతర సిబ్బంది ఉన్నారు.

ప్రభుత్వ పథకాల అమలుతీరుపై పల్లెముద్ర

పోరుమామిళ్ల : ప్రభుత్వం సంక్షేమ పథకాలు అర్హులైన పేదప్రజలకు చేరుతున్నాయా లేదా అనే అంశంపై సమీక్ష నిర్వహించేందుకు మండలస్థాయి అధికారులు సూరిసిద్దుపల్లెలో సోమవారం రాత్రి టేకూరుపేట సర్పంచ్ నగరిభైరవప్రసాద్ అధ్యక్షతన పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆ గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల తీరును, అక్కడి ప్రజా సమస్యలను సమీక్షించారు. గ్రామస్థులు కొందరు విద్యుత్తు సమస్యను పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొన్న అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఎంపీడీఓ రామక్రిష్ణయ్య, వెలుగు ఏపీఎం రెడ్డెమ్మ, పంచాయితీరాజ్ ఏఇ ఆంజనేయప్రసాద్, ఎంఈఓ రఘురాములు, మండల అధికారులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌తో వ్యాధులు దూరం

ఖాజీపేట : 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలందరికీ ఎంఆర్ టీకా వేయిస్తే వ్యాధులు దూరమవుతాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎన్. కొండయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని సుగాలి తాండ, పేరారెడ్డి కొట్టాలు,శ్రీచైతన్య హైస్కూల్‌లో జరుగుతున్న టీకాల కార్యక్రమాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఆర్ టీకాపై ప్రజల్లో వున్న అపోహలు వీడి పిల్లలకు వేయించాలన్నారు. టీకా వేయించకపోతే జ్వరం, తలనొప్పి, కళ్ళు ఎర్రబడడం, అంధత్వం, ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్ వంటి జబ్బులు వస్తాయన్నారు. ప్రతి పిల్లవాడికి ఎంఆర్ టీకా అందించి వ్యాధులను దూరం చేయాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఇఓ తిమ్మారెడ్డి ఆరోగ్య విస్తరణాధికారులు ఎమ్.రాఘవయ్య, పి.శివశంకర్ రెడ్డి, సీహెచ్ఓ భారతి తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

మైదుకూరు

విజయ్	: లై
భారత్	: నేనే రాజు నేనే మంత్రి
వెంకటేశ్వర	: జయ జానకి నాయక

ఖాజీపేట

రాజ్	: జయ జానకి నాయక

దువ్వూరు

రాయల్	: శతమానం భవతి

పాడి పరిశ్రమతో దినసరి ఆదాయం

చాపాడు : పాడిపరిశ్రమ ద్వారా రైతులకు దినసరి ఆదాయం వస్తుందని డ్వామా ఏపీడీ నాగరాజు అన్నారు. సోమవారం వెలుగు కార్యాలయంలో వెలుగు అభివృద్ధి పనులపై క్లస్టర్‌స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల జీవన ప్రమాణాలను పెంచేందుకు ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందన్నారు. వీటిని అధికారులు వారి అభివృద్ధికి సద్వినియోగం అయ్యేలా చేయాలన్నారు. పశుగ్రాస క్షేత్రాలు, మొక్కల పెంపుదల, విత్తనాల సరపరా వంటివి చేస్తున్నట్లు చెప్పారు. పశుగ్రాస క్షేత్రాలు పెంచడంలో అన్ని మండలాల ఏపీఎంలు సరిగ్గా శ్రద్ధ తీసుకోలేదన్నారు. అర్ధకిలోమీటరు దూరానికి ఒక వృక్ష సేవకున్ని నియమించాలన్నారు. ఒక్కో రైతు గడ్డి పెంచేందుకు విడతలవారీగా రూ.50 వేలకుపైగా ఆర్థికసాయం అందజేస్తున్నట్లు చెప్పారు. మొక్కలు నాటేందుకు ఇంతవరకు గుంతలు ఎందుకు తీయలేదని అధికారులను ప్రశ్నించారు. అధికారులకు ఇచ్చిన టార్గెట్ పూర్తి చేయకపోవడంతో వారి పనితీరు బాగోలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటి నుంచి అయినా అధికారులు వేగవంతంగా పనులు చేపట్టాలన్నారు. పశుగ్రాసాన్ని పెంచేవారిని, వినియోగించేవారిని కమ్యూనిటీ కోఆర్డినేటర్లు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు ఏరియా కోఆర్డినేటర్ పద్మావతి, రాజుపాళెం, ప్రొద్దుటూరు, దువ్వూరు, చాపాడు, వెలుగు ఏపీఎంలు శ్రీధర్, సుజాత, జయరాజు, శ్రీహరి, కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏపీడీ నాగరాజు

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి.

మైదుకూరు	9985402559
మైదుకూరు రూరల్	9966229965
ఖాజీపేట	9440925739
దువ్వూరు	9908951022
చాపాడు	8143585271
బ్రహ్మంగారిమఠం	8008965652

ఉపాధ్యాయులకు టెలీకాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ

ఎర్రగుంట్ల: నేషనల్ అచీవ్‌మెంటు టెస్ట్ సర్వే కోసం ఉపాధ్యాయులకు సోమవారం అమరావతి నుంచి టెలీకాన్ఫరెన్స్ ద్వారా శిక్షణనిచ్చారు. స్థానిక ఎంఆర్‌సీ భవనంలో ఎంఈవో బాలశౌరమ్మ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. నేషనల్ కౌన్సిల్ రీసర్చ్ అండ్ ట్రైనింగ్ టీం ఆధ్వర్యంలో 3,5,8 తరగతుల వారికి విద్యాప్రమాణాల సామర్థ్యంపై పరీక్ష పెట్టనున్నట్లు ఎంఈవో తెలిపారు. ఈవిషయంపై ఉపాధ్యాయులకు టెలీకాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. అమరావతి నుంచి స్టేట్ రీసోర్స్ పర్సన్స్ రాజ్యలక్ష్మితో కూడిన బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు.

మట్కా మానాలని పరివర్తన ర్యాలీ


నాలుగురోడ్ల కూడలి వద్ద మానవహారంలో పాల్గొన్న సీఐ,ఎస్ఐలు

ఎర్రగుంట్ల: 'మట్కా మానాలి, ఆడేవారిలో, నిర్వహించే వారిలో పరివర్తన రావాలి' అని ఎర్రగుంట్ల పోలీసుల ఆధ్వర్యంలో ఇంటర్ కాలేజి విద్యార్థులతో సోమవారం సాయంత్రం భారీ ర్యాలీ నిర్వహించారు. సీఐ పి.శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలోని ఎస్ఐలు, సిబ్బంది కాలేజి విద్యార్థులతో కలిసి ముద్దరూరు రోడ్డు నుంచి నాలుగు రోడ్ల వరకు ర్యాలీ నిర్వహించి మట్కాకు వ్యతిరేకంగా నిదాలు చేశారు. విద్యార్థులతో పాటు పోలీసులు కూడా నినాదాలు చేయడం గమనార్హం. నాలుగురోడ్ల వద్ద మానవహారంగా ఏర్పడ్డారు. భారీ బ్యానర్లు ప్రదర్శించారు. జిల్లా ఎస్పీ ఆదేశానుసారం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సీఐ శ్రీనివాసరెడ్డి తెలిపారు. మట్కా జోలికి వెళ్లకుండా వారిలో మార్పు కోసం తాము ప్రయత్నం చేస్తున్నట్లు సీఐ తెలిపారు. ఎక్కడైనా మట్కా నిర్వహించినట్లు తెలిస్తే ఇకపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వారిలో మార్పు కోసం ఎస్పీ, కలెక్టర్లు చేస్తున్న కృషిని ప్రజలు అభినందిస్తున్నారన్నారు. ఇంకా అనేక కార్యక్రమాలు వీటిపై చేపడుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్ఐలు వెంకటనాయుడు, రవికుమార్, ఏఎస్ఐలు శ్రీనివాసులు, వెంకటరెడ్డి ఎర్రగుంట్ల సర్కిల్‌పరిదిలోని ,హెడ్‌కానిస్టేబుళ్లు, పోలీసు సిబ్బంది, కాలేజి అధ్యాపకులు, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఓబుళరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి కోసం బిందెలతో నిరసన

ముద్దనూరు: ముద్దనూరు మండల పరిధిలోని ఉప్పలూరుకు చెందిన పెద్దూరు కాలనీ వాసులు తాగునీటి కోసం నిరసన గళం విప్పారు. భారీ సంఖ్యలో తరలివచ్చి తహసీల్దారు కార్యాలయం ఎదుట సోమవారం కాళీ బిందెలలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో నీటి సమస్య ఉండటం వల్ల సర్పంచ్ రామలక్ష్మి ట్యాంకర్లతో నీటి సరఫరా చేస్తున్నారన్నారు. కాలనీకి నీళ్ల ట్యాంకరు నిలిపివేయాలని అ ధికారులు ఆదేశించారని. దీంతో ట్యాంకరు నాలుగు రోజులుగా రావడం లేదని పేర్కొన్నారు. తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. తక్షణం ట్యాంకర్‌తో కాలనీకి నీటి సరఫరా చేయాలని విన్నవించారు. లేకుంటే పరిస్థితి తీవ్రతరమవుతుందన్నారు. అనంతరం తహసీల్దారు రమకు వినతిపత్రం అందించారు.


తహసీల్దారు కార్యాలయం వద్ద బిందెలతో నిరసన వ్యక్తం చేస్తున్నజనం

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

జమ్మలమడుగు రూరల్: ఏపీఎస్ఆర్‌టీసీలో పనిచేస్తున్న అద్దె బస్సు కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు సిరివెళ్ల లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలోని 128 ఆర్టీసీ డిపోల్లో 2,708 అద్దె బస్సుల్లో 6 వేల మంది కార్మికులు పని చేస్తున్నారన్నారు. వారు చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. పీఎఫ్, ఈఎస్ఐలతో పాటు చట్టప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు బస్సుపాస్‌లు, యూనిఫాంలు, వారాంతపు సెలవులను అమలు చేయాలని కోరారు. ప్రైవేటు యాజమాన్యాలు చట్టాన్ని అమలు చేయకపోగా అడిగినవారిపై వేదింపులకు గురిచేస్తున్నారన్నారు. సీఐటీయూ నాయకులు జగదీష్, కల్యాణ్, యేసుదాసు పాల్గొన్నారు.

సబ్‌జూనియర్ సాఫ్ట్‌బాల్ జట్ల ఎంపిక


ఎంపికైన బాలురు

జమ్మలమడుగు రూరల్: జిల్లా సబ్‌జూనియర్ బాలబాలికల జట్ల ఎంపిక స్థానిక పీఆర్ ఉన్నత పాఠశాల మైదానంలో సోమవారం నిర్వహించినట్లు జిల్లా అసోసియేషన్ సంఘం అధ్యక్షుడు రాజసింహ, గౌరవాధ్యక్షుడు కె.వి.రమణారెడ్డి, కార్యదర్శి జి.ప్రసాద్ తెలిపారు. సాఫ్ట్‌బాల్ జట్ల ఎంపికకు జిల్లాలోని నలుమూలల నుంచి పుల్లంపేట, రాజంపేట, కోడూరు, పులివెందుల, ఎర్రగుంట్ల, మైలవరం, పెద్దపసుపుల, గొరిగెనూరు, జమ్మలమడుగు ప్రాంతాల నుంచి 175 మంది బాలురు, 130 మంది బాలికలు హాజరయ్యారు. సాఫ్ట్‌బాల్ ఎంపికలో అద్భుతంగా ప్రదర్శన చూపిన క్రీడాకారులను జిల్లా జట్లకు ఎంపిక చేశారు. ఎంపికైన సాఫ్ట్‌బాల్ జట్లు వచ్చేనెల 1, 2, 3 తేదీల్లో ప్రకాశంజిల్లా ఒంగోలులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఎంపికైన బాలుర జట్టుకు రాజంపేట రీజెన్సీ, నలందా విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఈనెల 27 నుంచి 31 వరకు కల్యాణ్, శివాజీనాయక్ సాఫ్ట్‌బాల్ క్రీడాకారులకు శిక్షణ కోచింగ్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ప్రదీప్‌కుమార్, ఇమామ్‌సాహెబ్, అంకాల్‌రెడ్డి, వెంకటరమణ, ఎర్రన్న, అబూదాబీ, అబ్దుల్, షీబా, సీనియర్ క్రీడాకారులు వీరయ్య, శివాజీనాయక్, పద్మావతి, అన్వేష్, కల్యాణ్, నాగార్జున, మణికంఠ, మాలిక్‌బాష, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన బాలుర జట్టు

కె.అనిల్‌కుమార్, టి.మధుసూదన్‌రెడ్డి, శివకుమార్, గురువంశీ, మురళి, నవీన్, దినేష్‌బాబు, ప్రశాంత్‌కుమార్, కృష్ణతేజ, చిన్నచౌడయ్య, తరుణ్, దీపక్‌తేజ, జయసాయి, ఐ.శివ, బాలకృష్ణ, ఖలీల్‌బాష, భార్గవ్, పెద్దిరాజు, సత్యం, వి.రవి, నాగదస్తగిరి, శరత్.

బాలికల జట్టు

పి.హరిలత, ప్రశాంతి, హేమలత, స్వరూప, ముంతాజ్, నవ్యలత, విమల, అజీజా, శ్రావణి, చంద్రావతి, శ్రీవాణి, వీణా, మానస, మహేశ్వరి, శాలిని, రేవతి, శ్వేత, రాణి, కల్యాణి, అమీమా, మౌనిక, అఖియా ఎంపికయ్యారు.

పేదలకు ఉచితంగా కంటి పరీక్షలు

ఎర్రగుంట్ల: చిలమకూరు ఇండియా సిమెం ట్స్ ఆధ్వర్యంలో చుట్టపక్కల గ్రామాలకు చెందిన 108మంది కంటి చత్వారం నిర్వహించి అవసరమైన వారికి అద్దాలను పంపిణీచేశారు. ప్లాంటు జాయింట్ జనరల్ మేనేజర్ మునిరెడ్డి,డాక్టర్ విజయ, జాయింట్ జనరల్ మేనేజర్ హెచ్‌ఆర్ శ్రీనివాస్, సత్యసాయి, లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొన్నారు.


కళ్లజోళ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

ధర్మాపురంలో అధికారుల పల్లెనిద్ర


ధర్మాపురంలో గ్రామ సమస్యలపై చర్చిస్తున్న అధికారులు

జమ్మలమడుగు రూరల్: జమ్మలమడుగు మండలంలోని ధర్మాపురం గ్రామంలో సోమవారం రాత్రి మండలస్థాయి అధికారులు పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహంచారు. ఈ సందర్భంగా మండలస్థాయి అధికారులు రాత్రి 8 గంటలకు గ్రామంలో తిరిగి గ్రామంలో ఉన్న సమస్యలను గ్రామస్థుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధికోసం ప్రజలతో సమస్యలను అడిగి గ్రామ అభివృద్ధికి రిపోర్టును ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు ఈవోపీఆర్‌డీ రషీద్ తెలిపారు. సీడీపీవో ముంతాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సరస్వతి, తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్ఐ వరదకిశోర్‌రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

పాఠశాలకు ల్యాప్‌ట్యాప్ విరాళం

ఎర్రగుంట్ల: ఎర్రగుంట్ల బాలుర ఉన్నత పాఠశాలలో డిజిటల్ క్లాసులు బోధించేందుకు ఎర్రగుంట్ల ఇండియా సిమెంట్స్ సోమవారం ల్యాప్‌టాప్ అందజేశారు. ప్లాంట్ జాయింట్ జనరల్ మేనేజర్ మునిరెడ్డి, ప్రొడక్షన్ మేనేజర్ ఎంఆర్‌సింగ్ చేతులమీదుగా ఇన్‌చార్జి హెచ్‌ఎం శశికళకు దీన్ని అందజేశారు. ఏజీఎం మున్వర్, సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


ల్యాప్‌ట్యాప్‌ను అందజేస్తున్న దృశ్యం


పెండ్లిమర్రిలో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

మట్కా జూదం మానుకో.. మనిషిగా జీవించు...

కమలాపురం రూరల్: మట్కా, జూదం మానుకొని మంచి మనుషులుగా జీవించాలని ఎస్‌ఐ మహ్మద్‌రఫీ తెలిపారు. సోమవారం పట్టణంలోని కళాశాల విద్యార్థులతో పరివర్తన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమలాపురం పరిధిలో మట్కా, జూదం ఎక్కువగా వుండేదని, అలాంటి వారిపై నిఘా పెట్టి శిక్షించడం వల్ల నివారించగలిగామన్నారు. కార్యక్రమంలోప్రిన్సిపల్ రమణారెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

చెడుఅలవాట్లతో జీవితం నాశనం

చెన్నూరు: అసాంఘిక కార్యకలాపాలలో ఒకటైన మట్కా వల్ల పేద, మధ్య తరగతి కుటుంబాలు నాశనమవుతున్నాయని, యువత మట్కా జోలికి వెళ్ళవద్దని ఎస్‌ఐ వినోద్‌కుమార్ అన్నారు. మట్కా నిర్మూలనపై పరివర్తన ర్యాలీని సోమవారం చెన్నూరులో జడ్పీ ఉన్నత పాఠశాల ఆర్‌ఆర్ పాఠశాల విద్యార్థులతో నిర్వహించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కె.విజయభాస్కర్‌రెడ్డి, టీడీపీ నేత ఆకుల ప్రసాద్‌బాబు, ఉపాధ్యాయులు శివయ్య, వెంకటేశ్ పాల్గొన్నారు.

మట్కాపై ఉక్కుపాదం మోపుతాం

వల్లూరు: మట్కాపై ఉక్కుపాదం మోపి బాధితులను కాపాడేందుకు ఎస్పీ ఆదేశాల మేరకు పరివర్తన అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని హెడ్‌కానిస్టేబుళ్లు రషీద్, సునీల్ అన్నారు. సోమవారం ఈ పరివర్తనపై స్థానిక జిల్లా పరిషత్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని వల్లూరు ప్రధాన రహదారుల గుండా గాంధీబొమ్మ వద్దకు చేరుకున్నారు. అనంతరం మట్కా ఆడితే వచ్చే నష్టాల గురించి వివరించారు. కార్యక్రమంలో స్థానిక పోలీసులతో పాటు పీఈటీ తిరుపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు, ప్రజలు పాల్గొన్నారు.

పెండ్లిమర్రిలో...: మట్కా మహమ్మారిలో పడి జీవితాలను సర్వనాశనం చేసుకోవద్దని తహసీల్దార్ ఆంజనేయులు, ఎస్‌ఐ రోషన్ పేర్కొన్నారు. సోమవారం మట్కా, జూదరుల్లో మార్పుకోసం మండల కేంద్రంలో పోలీసులు, అధికారులు, విద్యార్థులు పరివర్తన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టపడకుండా తెల్లవారే సరికి డబ్బులు సంపాదించాలనే అత్యాశతో మాట్కా ఊబిలో ఇరుక్కుంటున్నారన్నారు. కష్టపడి పైకి వచ్చినవారే చిరస్థాయిగా నిలుస్తారని, అదృష్టంతో ఎవరూ ఉన్నత స్థాయికి చేరుకోలేరన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో మల్‌రెడ్డి, రాజకీయ నేతలు, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కమలాపురం.. చెన్నూరులో పరివర్తన ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

వ్యవసాయ విద్యుత్ సరఫరా వేళల్లో మార్పు

పెండ్లిమర్రి: మిట్టమీదపల్లె సబ్‌స్టేషన్ పరిధిలోని తువ్వఫీడర్‌లో వ్యవసాయ మోటార్లకు ఇచ్చే కరెంటు వేళల్లో మార్పు చేసినట్లు ఏఈ రాజేంద్రప్రసాద్ తెలిపారు. సోమవారం సబ్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 765 కేవీ పనుల్లో టవర్ల నిర్మాణంలో భాగంగా విద్యుత్ సరఫరా మార్పులు చేసినట్లు తెలిపారు. మంగళవారం నుంచి రాత్రి 12.30 గంటల నుంచి తెల్లవారుజామును 3.30ల వరకు, అలాగే ఉదయం 6.30 నుంచి 10.30 గంటల వరకు రైతులకు వ్యవసాయానికి కరెంటు సరఫరా వుంటుందని తెలిపారు. ఈనెలాఖరు వరకు విద్యుత్ సరఫరా వేళలు ఇలాగే వుంటాయన్నారు. ఇందుకు రైతులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

బెల్ట్‌షాపుల నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయం

పెండ్లిమర్రి: గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్ షాపుల నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయమని ఎక్సైజ్ సీఐ వీరారెడ్డి, తహసీల్దార్ ఆంజనేయులు తెలిపారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్‌వోలు, వీఆర్ఏలకు బెల్ట్‌షాపుల నిర్మూలనపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వీఆర్‌ఏలు గ్రామాల్లో స్థానికంగా నివాసం ఉంటారు కాబట్టి ఎక్కడైనా మద్యం అమ్మకాలు జరుగుతుంటే వెంటనే సమాచారం అందించాలన్నారు. ప్రభుత్వం బెల్ట్‌షాపుల నిర్మూలనపై ప్రతిష్ఠాత్మక చర్యలు చేపడుతుందని, అందుకు రెవిన్యూ సిబ్బంది సహకారం తప్పక వుండాలన్నారు.

ఆసుపత్రి అభివృద్ధి కమిటీ నియామకం

వల్లూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి సోమవారం అభివృద్ధి కమిటీ ఏర్పడింది. కమిటీ ఛైర్మన్‌గా పి.రమణారెడ్డి, సభ్యులుగా మహ్మద్‌హుసేన్, వీరయ్య, ఆసుపత్రికి సంబంధించి డాక్టర్ లక్ష్మీ, సూపర్‌వైజర్లు రామలింగారెడ్డి, ప్రమీలను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలో స్థానిక టీడీపీ మండల కన్వీనర్ నాగేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పుత్తా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆసుపత్రిని అభివృద్ధి పరుస్తామన్నారు.

బెల్టుషాపుల నిర్మూలనకు ప్రజలు సహకరించాలి

సీకేదిన్నె: బెల్టుషాపుల నిర్మూలనకు ప్రజలు తమవంతు సహకారం అందించాలని ఎక్సైజ్ సీఐ వీరారెడ్డి తెలిపారు. చింతకొమ్మదిన్నెలో తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీవో రామచంద్రారెడ్డిలతో కలిసి మండలస్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన ప్రజలకు అవగాహన కల్పిస్తూ బెల్టుషాపులు నిర్వహించడం చట్టరీత్యా నేరమని, ఎవరైనా బెల్టుషాపులు నిర్వహిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు తెలిస్తే 9440902592 నెంబరుకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది నారాయణ, మల్లికార్జున, దుగ్గిరెడ్డి పాల్గొన్నారు.


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎక్సైజ్ సీఐ వీరారెడ్డి

బాధితులకు చంద్రన్న బీమా చెక్కుల పంపిణీ

కమలాపురం రూరల్: మండల పరిధిలో మృతి చెందిన వారి కుటుంబాలకు చంద్రన్న బీమా పాలసీ ద్వారా సోమవారం ఎంపీపీ సులేఖ, ఎంపీడీవో నాగరాజు, ఏపీఎం జగదీశ్వరి ఆధ్వర్యంలో చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ సులేఖ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు పేద కుటుంబాలను ఆదుకోవాలని చంద్రన్న బీమా పథకం ప్రారంభించారన్నారు. దీంతో పేద కుటుంబాలు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5లక్షలు, శాశ్వత వికలాంగులైతే రూ.5లక్షలు, సాధారణ మరణం అయితే రూ.30 వేలు ఆర్థిక సాయం చేస్తారని, అందుకోసం చంద్రన్న బీమా పథకంలో సభ్యులుగా చేరి వుండాలన్నారు. ఈ పథకం ద్వారా సంవత్సరానికి రూ.15 బీమా చెల్లించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజాసంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. అందులో భాగంగానే అంగల్‌నాగేశ్వరమ్మ పెద్దచెప్పలి గ్రామానికి చెందిన ఈమెకు రూ.30వేలు, దొడ్డగాళ్ల ప్రభుదాసుకు రూ.30వేలు, కమలాపురంకు చెందిన షేక్ కలందర్‌కు రూ.30వేలు, పొడదుర్తికి చెందిన అక్కయ్యకు రూ.70వేలు ఆర్థికసాయం వచ్చిందన్నారు. కార్యక్రమంలో ఐకేపీ సర్వేయర్ శ్రీనివాసులరెడ్డి, సీసీలు ఓబులేసు, శ్రీనివాసులు పాల్గొన్నారు.


చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, తదితరులు

వ్యాపార సదుపాయాలకు ఇంట్లో గ్యాస్ వాడకూడదు

కమలాపురం రూరల్: వ్యాపార సముదాయాలకు దీపం గ్యాస్ వాడడం నేరమని, అలా వాడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని తహసీల్దార్ రామమోహన్ అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలో దుకాణాలు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో, హోటళ్లలో వాణిజ్యాల గ్యాస్‌సిలిండర్ మాత్రమే వాడాలని, అలా కాకుండా గృహావసరాల గ్యాస్‌ను వాడుతున్నారన్నారు. రెవెన్యూ అధికారులు దాడులు నిర్వహించినప్పుడు సబ్సిడీ గ్యాస్ వినియోగిస్తున్నట్లు గుర్తిస్తే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటారన్నారు. హోటళ్లలో పరిశుభ్రత నాణ్యత పాటించాలన్నారు. చుక్కల భూములు వున్న వారు, గతంలో డీకేటీ లేకుండా రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు సబ్సిడీ గ్యాస్ మంజూరు

కమలాపురం రూరల్: కమలాపురం క్లస్టర్‌పరిధిలో, ఎర్రగుంట్ల మండలంలో, వీఎన్‌పల్లె మండలంలోని మిగిలిన 3 అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సబ్సిడీ గ్యాస్ సరఫరా చేస్తున్నట్లు సీడీపీవో శ్రీమతమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో కమలాపురం, వీఎన్‌పల్లి మండలాలకు గ్యాస్ సరఫరా చేశామని, ఇప్పుడు ఎర్రగుంట్లకు గ్యాస్‌సిలిండర్లు అందజేయాలని ఆదేశాలు వున్నాయన్నారు. ఇందుకోసం గర్భవతులు, బాలింతలు, చిన్నపిల్లలు సెంటర్ వారీగా ఎంతమంది వున్నారనే సమాచారం ఉన్నతాధికారులకు పంపుతున్నామని, త్వరలో ఆ సెంటర్లకు గ్యాస్‌సరఫరా చేస్తామన్నారు.

విద్యతోనే ఉన్నతస్థాయికి ఎదగవచ్చు

సీకేదిన్నె: విద్యతోనే ఉన్నతస్థాయికి ఎదగవచ్చని ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి అన్నారు. ఇప్పెంట పంచాయతీలో ఉన్న జె.కొత్తపల్లె పాఠశాలలో బాలాజీట్రస్టు ఛైర్మన్ ఏటూరు రామచంద్రారెడ్డి విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య తరగని నిధి వంటిదన్నారు. ఎంఈవో నాగమునిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అధికశాతం పేద విద్యార్థులు వున్నారని, అలాంటి పాఠశాలలకు దాతలు సాయం అందించి వారి ఉన్నత విద్యాభ్యాసానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సురేష్, ఉపాధ్యాయులు క్రిష్ణప్రసాద్, తేజ, విద్యార్థులకు ఏటూరు చేతుల మీదుగా 500 నోటుపుస్తకాలు అందించారు.


విద్యార్థులకు పుస్తకాలు అందిస్తున్న ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, ఏటూరు రామచంద్రారెడ్డి, ఎంఈవో తదితరులు

రూ.1.30 లక్షల అంచనాతో పండ్లమొక్కల పెంపకం

వల్లూరు: మండల పరిధిలోని విమానాశ్రయంలో త్వరలో రూ.1.30 లక్షల అంచనాతో త్వరలో మొక్కల పెంపకం చేపడతామని, ఈ విషయమై అధికారులకు నివేదికలు పంపించామని ఏపీడీ విజయకుమారి అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ఎంపీడీవో సాంబశివారెడ్డితో ఈ మొక్కల పెంపకంపై కలెక్టర్‌కు అంచనా విలువలతో కూడిన ఉత్తర్వులు పంపించామని, ఉత్తర్వులు రాగానే మొక్కల పెంపకాన్ని చేపడతామన్నారు. అలాగే ఈ విషయమై విమానాశ్రయ అధికారులతో చర్చించామని ఏపీడీ తెలపారు. అంతకు మునుపు కోట్లూరు గ్రామ పంచాయతీలో ఎన్టీఆర్ జలసిరి ద్వారా సోలార్ పంపుసెట్లను స్థానిక ఎంపీడీవోతో కలిసి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.


ఎన్టీఆర్ జలసిరి బోరును పరిశీలిస్తున్న అధికారులు

సినిమాగైడ్

కమలాపురం	
ప్రదీప్	: జయ జానకి నాయక
చెన్నూరు	
కృష్ణ	: ఫిదా

హౌస్‌ట్యాగ్ సర్వేలో ప్రథమస్థానం

● 5 వేల ఇళ్లు పూర్తి

వేంపల్లె: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించి చేపట్టిన హౌస్ జియోట్యాగింగ్ సర్వేలో వేంపల్లె మేజర్ గ్రామ పంచాయతీ జిల్లాలో ప్రథమస్థానంలో ఉందని ఈఓ నాగభూషణంరెడ్డి పేర్కొన్నారు. 10500 ఇళ్లు ఉండగా, ఇప్పటికే 5 వేల ఇళ్లకు ఆన్‌లైన్ ద్వారా జియోట్యాగింగ్ సర్వే పూర్తి చేశామన్నారు. వేంపల్లెలో ఎన్యుమరేటర్లు, పంచాయతీ సిబ్బంది నిర్వహిస్తున్న హౌస్ ట్యాగింగ్ సర్వేను ఈఓ సోమవారం పరిశీలించారు. ప్రజలంతా సర్వేకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

పరివర్తనపై భారీ ర్యాలీ

● ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్సీ బీటెక్ రవి



ర్యాలీలో బీటెక్ రవి, జడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, సీఐ చిన్నపెద్దయ్య తదితరులు

సింహాద్రిపురం: జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సింహాద్రిపురంలో పరివర్తనపై కొండాపురం సీఐ చిన్నపెద్దయ్య పర్యవేక్షణలో ఎస్ఐ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్సీ బీటెక్ రవి, జడ్పీటీసీ పోరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు పాల్గొన్నారు. మట్కా మహమ్మారిని పారదోలాలి, కుటుంబాలు వీధిన పడకుండా ఉండాలంటే మట్కా, గుట్కా మానుకోవాలి, మట్కా జోలికెళితే క్రిమినల్ కేసులు తదితర ప్లకార్డులతో ఈ ర్యాలీ సింహాద్రిపురం పోలీస్‌స్టేషన్ నుంచి బయలుదేరి మెయిన్ రోడ్డు వెంట వైఎస్సార్ సర్కిల్ మీదుగా బుడ్డయ్యపాళెం సర్కిల్‌కు చేరింది. అక్కడ మానవహారం ఏర్పాటు చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ మట్కా జోలికెళ్లినట్లయితే కుటుంబాలు నాశనమవుతాయన్నారు. ఒకవేళ గతంలో మట్కాకు సంబంధించి క్రిమినల్ కేసుల్లో ఇరుక్కొని ఇంటి యజమాని జైల్లో ఉన్నట్లయితే అలాంటి కుటుంబీకులు ఎస్ఐని కలిసినట్లయితే వారికి పునరావాస ఏర్పాట్లు ఎస్పీ ద్వారా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కృష్ణమూర్తి, ఎంఈఓ రవిశంకర్, టీడీపీ నాయకుడు శ్రీధర్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐక్యంగా పోరాడితేనే బీసీలకు రాజ్యాధికారం

వేంపల్లె : బీసీలందరూ ఏకమై పోరాడితే జనాభా ప్రాతిపదికన చట్టసభలో రిజర్వేషన్లు దక్కుతాయని, తద్వారా రాజ్యాధికారం దక్కించుకోవచ్చని బీసీ మహాసభ జాతీయ కన్వీనర్ అవ్వారు మల్లికార్జున పేర్కొన్నారు. బీసీ రాజకీయ సంకల్ప యాత్రలో భాగంగా వేంపల్లెలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి డీటీ లక్ష్మిరమణకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు సంగటి మనోహర్, రాయలసీమ అధ్యక్షుడు మునెయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు నారాయణ యాదవ్, కడప పార్లమెంట్ కన్వీనర్ గాలి రామపరమాత్మలతో కలిసి అవ్వారు మల్లికార్జున విలేకరులతో మాట్లాడారు. బీసీ జనాభాను రాజ్యాంగ పరంగా గుర్తించాలని, బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలని, బీసీ సబ్‌ప్లాన్‌ను వెంటనే అమలు చేయాలని తదితర డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు నరసింహులు, డాక్టర్ సుబ్రమణ్యం, గూడూరు రామచంద్ర, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ అనంతరం డీటీకి వినతిపత్రం అందిస్తున్న అవ్వారు మల్లికార్జున తదితరులు

వైభవంగా శ్రీకృష్ణుడి గ్రామోత్సవం

పులివెందుల టౌన్: శ్రీకృష్ణాష్టమి పర్వదినం 8 రోజుల అనంతరం సోమవారం వైభవంగా శ్రీకృష్ణుడి గ్రామోత్సవం కన్నుల పండువగా సాగింది. సోమవారం శ్రీకృష్ణుని విగ్రహాన్ని ఘనంగా ప్రత్యేక పల్లకి ఉత్సవం నిర్వహించారు. ఇందులో జ్ఞానవేదిక శ్రీమత్ ప్రబోదానంద స్వామి ఆశీస్సులతో ప్రబోధ సేవా కమిటీ పట్టణ అధ్యక్షుడు వరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణుడి లీలలను, ఉపన్యాసాలను ప్రజలకు తెలియజేస్తూ గ్రామోత్సవం నిర్వహించారు. శ్రీకృష్ణాష్టమి పర్వదినం 8 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా శ్రీకృష్ణుడి గ్రామోత్సవం నిర్వహించి ప్రబోదానంద స్వామి బోధనలు వినిపిస్తూ ఆయన రూపొందించిన పుస్తకాలను అందించామని నిర్వాహకులు తెలిపారు. భక్తులు శ్రీకృష్ణుని నెమలి పింఛాన్ని తలపై ఉంచుకొని స్వామి పల్లకిని మోసుకుంటూ గ్రామోత్సవం కొనసాగింది. పట్టణంలో మెయిన్ బజార్, పూలంగళ్ల సర్కిల్, కచేరి రోడ్డు, ముత్యాలవారి వీధి, అమ్మవారిశాల మీదుగా భక్తి శ్రద్ధలతో పల్లకి ఉత్సవం కన్నులపండువగా సాగింది. జెండాలు చేతబూని కృష్ణ నామస్మరణలతో గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు.

భవాని నీలకంఠేశ్వరుడికి అభిషేక పూజలు



స్వామివారికి అభిషేకం చేస్తున్న దృశ్యం

వేంపల్లె: వేంపల్లె పాతపేట శివాలయంలో వెలసిన భవాని నీలకంఠేశ్వర స్వామికి పంచామృత అభిషేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం చివరి సోమవారం పురస్కరించుకొని ఆలయ పూజారి ప్రసాదశర్మ ఆధ్వర్యంలో ఈ అభిషేక పూజలు నిర్వహించారు. శాస్త్రోక్తంగా మంత్రోచ్ఛరణతో పూజలు నిర్వహించి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు.

పరిసరాల శుభ్రతతో వ్యాధులు దూరం



బిదినంచెర్ల హరిజనవాడలో డిడిటి స్ప్రేను పరిశీలిస్తున్న సిద్దయ్య

సింహాద్రిపురం: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంతోనే వ్యాధులు దూరమవుతాయని పులివెందుల మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య పేర్కొన్నారు. సోమవారం బిదినంచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం హరిజనవాడలో దోమల నివారణకు డిడిటి 50 శాతం స్ప్రే చేసే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సిద్దయ్య గ్రామ ప్రజలతో మాట్లాడుతూ.. ప్రస్తుతం వర్షాకాలం కావడం వలన సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. కాబట్టి గ్రామాల్లో మలేరియా, డెంగీకి సంబంధించిన జ్వరాలు ఉన్నట్లు అనుమానం కలిగితే వెంటనే సంబంధిత ఆరోగ్య సిబ్బందికి తెలియజేయాలన్నారు. ఎవరికైనా జ్వరం వచ్చిందని తెలిసిన వెంటనే ఆసుపత్రికి వచ్చి రక్త పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. అనంతరం సిద్దయ్య పీహెచ్‌సీలోని ల్యాబ్‌ను పరిశీలించి రక్తపూతలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శశికళ, సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

వేంపల్లె: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహిస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.5 వేలు ఇవ్వాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చాంద్‌బాష రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేంపల్లె మెయిన్ బజార్‌లోని మెయిన్ స్కూల్లో కార్మికుల సమావేశం సోమవారం జరిగింది. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 28వ తేదీన కడప కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్న భోజన కార్మికుల ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్నట్లు తెలిపారు.

కార్మికులందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గంగమ్మ, దస్తగిరమ్మ, మంజుల, షాహీద్, అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

తొండూరు: స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. డ్రైవింగ్ లైసెన్సులు, రికార్డులు లేని వారికి అపరాధ రుసుం విధించారు. మొత్తం 2 కేసులు నమోదు చేసి రూ.2500 జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు.

చదువుతో పాటు క్రీడలూ అవసరమే

పులివెందుల టౌన్: విద్యార్థులకు చదువుతో పాటు క్రీడల్లో రాణించడం కూడా ఎంతో అవసరమని హెచ్ఎం మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నల్లపురెడ్డిపల్లె జడ్పీ హైస్కూల్ విద్యార్థులు హాకీ క్రీడలో ప్రతిభ చూపిన వారిని హెచ్ఎం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల సీఎస్ఐ ట్రస్ట్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించిన హాకీ జూనియర్, సీనియర్ విభాగాలలో పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో సీనియర్స్‌లో ప్రథమ, జూనియర్స్‌లో ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు ఆయన ప్రత్యేకంగా అభినందించారు. క్రీడాకారులు భవిష్యత్తులో జరిగే క్రీడల్లో మరింత రాణించాలన్నారు. ఈ కార్యక్రమలో పీఈటీ గోపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



హాకీలో గెలుపొందిన విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల హెచ్ఎం, పీఈటీ

బాధితులకు పరిహారం పంపిణీ

వేంపల్లె: చంద్రన్న బీమా పేద కుటుంబాలకు ఆసరా అని ఎంపీడీఓ వెంకటరమణయ్య, వేంపల్లె ఉపసర్పంచు మునీర్‌లు పేర్కొన్నారు. చంద్రన్న బీమా ద్వారా మృతుల కుటుంబ సభ్యులకు మంజూరైన బీమా మొత్తానికి సంబంధించిన మంజూరు పత్రాలను సోమవారం అందజేశారు. ముగ్గురికి ఒక్కొక్కరికి రూ.25వేల చొప్పున మంజూరైందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ఖాదర్‌వల్లి, ఈఓ నాగభూషణంరెడ్డి, జన్మభూమి కమిటీ సభ్యులు రాజా, సాంబశివారెడ్డి, రామాంజనేయులు, మైనార్టీ నాయకులు జిలాన్, బీమా మిత్ర అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల నిరసన

వేంపల్లె: స్టేట్ బ్యాంక్‌ను ప్రైవేటీకరించాలనుకున్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని మార్చుకోవాలని ఎస్‌బీఐ ఉద్యోగుల సంఘం లోకల్ సెక్రటరీ శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర యూనియన్ ఆదేశాల మేరకు సోమవారం స్థానిక స్టేట్ బ్యాంక్ ఎదుట ఎస్‌బీఐ ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. భోజన విరామ సమయంలో తమ నిరసనను వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. 22వ తేదీన బ్యాంకులు ఒక రోజు సమ్మె చేస్తున్నాయని, అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే నిరవధిక సమ్మెలోకి దిగుతామని హెచ్చరించారు. ఎస్‌బీఐ ఉద్యోగులు మునిరెడ్డి, సుబ్బారెడ్డి, ఆశ, లత, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

వేంపల్లె : జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీల్లో శిక్షణా శిబిరానికి ఎంపికైన విద్యార్థులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. మానవత స్వచ్ఛంద సంస్థ చైర్మన్ చక్రపాణిరెడ్డి, కార్యదర్శి, పీఈటీ రాజశేఖర్‌లు సోమవారం విద్యార్థులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. శిక్షణా శిబిరంలో పొందిన శిక్షణతో భవిష్యత్తులో కబడ్డీ పోటీల్లో మరింతగా రాణించాలని విద్యార్థులకు సూచించారు. క్రీడలకు తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. చైతన్య హైస్కూల్ ఎండీ చేతన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

వేముల: మండలంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేయనున్న వినాయక విగ్రహాలకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ మధుసూధన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విగ్రహాలను ఏర్పాటు చేసుకోదలచిన వారు మంగళవారం సాయంత్రం లోపు అనుమతి పొందాలన్నారు.